తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం : fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-5-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 96 పేజీలు: 16 వెల: 6.50



7-5pg2exHMNWJQE.qxd:7-5pg2exHMNWJQE.qxd 1/1/02 7:03 AM Page 1





బుధవారం రాష్ట్రపతి భవన్ వద్ద వియత్నం అధ్యక్షుడు టో లామ్‌కు స్వాగతం పలుకుతున్న రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

# 9 ఏసి సంస్థలు మన రాష్ట్రం లోనే

>> కాదు.. భారతదేశ డిజిటల్, ఏఐ అభివృద్ధిని ఆవిష్కరిస్తున్నాం. ముందుగా క్యారియర్ గ్లోబల్ సంస్థ నాయకత్వానికి, ఛైర్మన్, సిఇఒ డేవిడ్ ఎల్ గిట్లిన్‌కు హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నా. క్యారియర్ అనేది కేవలం ఒక కంపెనీ మాత్రమే కాదు... ప్రపంచంలో కూలింగ్ రంగంలో విప్లవాత్మక మార్పును తీసుకువచ్చిన సంస్థ. ఆధునిక ఎయిర్ కండిషనింగ్ ను ఆవిష్కరించడం నుంచి.. 50 బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన గ్లోబల్ శక్తిగా ఎదగడం వరకు క్యారియర్ ఎప్పుడూ ఆవిష్కరణలో ముందువరుసలో నిలిచింది. ఈ రోజు ఆ ఆవిష్కరణ ఏపీకి వస్తోంది. గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా శ్రీసిటీక్యారియర్ సంస్థ ఏపీలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 3వేల ఉద్యోగాలను కల్పించనుంది. క్యారియర్ రావడం రాష్ట్రం పట్ల, మన ఎకోసిస్టమ్, మన ముఖ్యమంత్రి విజన్ పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం. శ్రీసిటీ కేవలం ఇండస్ట్రియల్ పార్క్ మాత్రమే కాదు.. ఇదో గ్లోబల్ మానుఫ్యాక్చరింగ్ హబ్. 8,500 ఎకరాల్లో విస్తరించి ఉంది. 31 దేశాల నుంచి 250కి పైగా కంపెనీలు శ్రీసిటీలో ఉన్నాయి. ఇక్కడి నుంచి 6 బిలియన్ డాలర్లకు పైగా ఎగుమతులు జరుగుతున్నాయి. 70వేల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారు. వీరిలో సగంమంది మహిళలు ఉన్నారు. ఈ రోజు మరో గొప్ప ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా ఏపీ గుర్తింపు పొందింది. 9 ప్రముఖ ఏసీ తయారీ సంస్థలు, 30కి పైగా కాంపోనెంట్, సరఫరా భాగస్వాములు, రూ.12వేల కోట్ల పెట్టుబడులు, వేగంగా విస్తరిస్తున్న హెచ్ వీఏసీ ఎకోసిస్టమ్.. 2027 నాటికి భారతదేశంలో ఏసీ ఉత్పత్తిలో 60శాతం ఏపీ నుంచే వస్తుంది. 2028 నాటికి ఇది 80శాతానికి చేరుతుంది. ఇది కేవలం వృద్ధి మాత్రమే కాదు.. గ్లోబల్ పోటీ సామర్థ్యం. మనందరం కలిస్తే ఇది వందశాతానికి చేరుతుంది. మనం కేవలం డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడం మాత్రమే కాకుండా.. వాటిని నడిపించే వ్యవస్థలను కూడా నిర్మించడమే మన లక్ష్యం. డేటా సెంటర్లు కేవలం ప్రారంభం మాత్రమే. పూర్తి ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష్యం. ప్రతి డేటా సెంటర్ కు అడ్వాన్స్ డ్ కూలింగ్ సిస్టమ్స్, హై ఎఫీషియన్సీ చిల్లర్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, కంట్రోల్ సిస్టమ్స్, ప్రిసిషన్ మానుఫ్యాక్చరింగ్ అవసరం. ఎపి, దేశానికి నిజమైన విలువను సృష్టించే అవకాశం ఇక్కడే ఉంది. ఈ రోజు క్యారియర్ ఏసీ పరిశ్రమకు శంకుస్థాపన ఎంతో ముఖ్యమైంది. క్యారియర్ కేవలం ప్లాంట్‌ను ఏర్పాటుచేయడమే కాదు.. మా దీర్ఘకాలిక లక్ష్యానికి కీలకమైన పునాదిగా నిలుస్తుంది. విశాఖలో ఏఐ డేటా సెంటర్ల నుంచి.. రాష్ట్రవ్యాప్తంగా తయారీ కేంద్రాల వరకు భారతదేశ తొలి పూర్తిస్థాయి ఎకోసిస్టమ్ నిర్మించడమే మా లక్ష్యం. ఈ ఎకో సిస్టమ్ లో డేటా సెంటర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, రెన్యూవబుల్ ఎనర్జీ, కూలింగ్, థర్మల్ మేనేజ్ మెంట్, కాంపోనెంట్ మానుఫ్యాక్చరింగ్, స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ఉంటాయి. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం. నేను సీనియర్ మంత్రిని. రెండో పర్యాయం మంత్రిగా పనిచేస్తున్నాను. చంద్రబాబు విజన్ సాధనకు మేమంతా కసితో పనిచేస్తున్నాం. రెండో కారణం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్. అందరం కలిసి చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఒక్క జూమ్ కాల్ తోనే ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏపీకి వచ్చింది. స్పీడ్ అనేది చాలా ముఖ్యం. మూడో కారణం ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఏపీలో నమో అంటే ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నాయుడు కలయిక. ఇద్దరూ 75 ఏళ్ల యువకులు. వారిలో 25 ఏళ్ల యువకులు ముగ్గురు ఉన్నారు. భూకేటాయింపుల నుంచి అనుమతుల వరకు మేం మీతో కలిసి ఉంటాం. ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. ఏం అవసరం వచ్చినా వాట్సాప్ మెసేజ్ దూరంలో అందుబాటులో ఉంటాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నాం. పెట్టుబడులు కేవలం డబ్బు కోసం మాత్రమే కాదు.. మన యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పన కోసం నైపుణ్యం పోర్టల్ ను తీసుకువస్తున్నాం. దీనిద్వారా యువతకు పరిశ్రమలకు అవసరమైన శిక్షణ అందిస్తాం. క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నాం. విశాఖ గ్లోబల్ ఏఐ హబ్ గా రూపుదిద్దుకుంటుంది. చివరగా క్యారియర్ ఏపీని ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని... క్యారియర్ సంస్థ ఇక్కడ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెంటర్ ను కూడా ఏర్పాటుచేయాలని మంత్రి కోరారు.



బుధవారం గువాహతిలోని లోక్‌భవన్‌లో ఎన్నికైన ఎమ్మెల్యే జాబితా గవర్నర్‌కు అందజేస్తున్న ఎన్నికల అధికారులు

# విజయ్‌కి షాక్!

>> పటిష్టమైన సంకేతాలిస్తూ బద్ధ శత్రువులుగా మారిన రెండు ప్రాంతీయ పార్టీలు ఇపుడు ఒకే వేదికపైకి వస్తున్నాయన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి. పైపైకి అదేమీలేదని చెపుతున్నప్పటికీ స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె, పళనిసామి నేతృత్వంలోని అన్నా డిఎంకె పార్టీలు ఒక్కటి అవుతాయని, పొత్తులు కుదిరితే ఇతరులను కలుపుకుని ప్రభుత్వం ఏర్పాటుకు సై అంటున్నాయన్న వార్తలు విస్తృతంగా వెలుగుచూసాయి.అయితే చర్చలు జరిగిన మాట వాస్తవమేనని, ప్రస్తుత పరిస్థితుల్లో అన్నాడిఎంకెనుకానీ, పళనిసామినికాని బతిమాల్సిన అవసరం డిఎంకెకు లేదని పార్టీ అధినేత స్టాలిన్‌కు పార్టీ సీనియర్లు బహుముఖంగా వివరించినట్లు సమాచారం. ఇప్పటికిప్పుడు స్పష్టత రాకపోయినప్పటికీ డిఎంకెకు 59 స్థానాలు, ఎడిఎంకెకు 47 స్థానాలు గెలుచుకున్నాయి. ఈక్రమంలో రెండూ కలిసినా 106 స్థానాలు మాత్రమే వస్తున్నాయి. మ్యాజిక్ ఫిగర్ 118 స్థానాలు అవసరం కావడంతో కనీసం మరో 14స్థానాలు అవసరం అవుతున్నాయి. దీనితో ఇపుడు తమిళనాట ప్రభుత్వం ఏర్పాటులో తీవ్ర సందిగ్ధత నెలకొంది. ఇదిలా ఉంటే విజయ్ తన పార్టీ నేతలతోకలిసి గవర్నర్ వి.ఆర్లేకర్‌ను కలిసి తమను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని పక్షం రోజులు వ్యవధినిస్తే మెజార్టీని నిరూపించుకుంటామని లేఖ ఇచ్చారు. అయితే గవర్నర్ మాత్రం సంఖ్యాబలం తక్కువ ఉన్నందున న్యాయపరంగా సమీక్షించిన తర్వాతనే నిర్ణయం ప్రకటిస్తామని ప్రకటించడంతో లోక్‌భవన్‌నుంచి విజయ్ వెళ్లిపోయారు. మెజార్టీ స్థానాలు సంఖ్యాపరమైన జాబితా ఇవ్వాలని గవర్నర్ సూచించినట్లుసమాచారం. ప్రస్తుతం విజయ్‌వద్ద 112 మంది జాబితామాత్రమే ఉంది. మరో ఆరుగురు తక్కువ ఉండటంతో గవర్నర్ ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించలేమనిచెప్పారని సమాచారం. నిజానికి 108 స్థానాల్లో ఉన్న విజయ్‌కు ఐదు స్థానాల కాంగ్రెస్ మాత్రమేమద్దతు ప్రకటించింది. దీనివల్ల 113 స్థానాలు మాత్రమే బలం సాధించినట్లవుతుంది. విజయ్ గెలిచిన రెండుస్థానాల్లో తిరుచ్చి ఈస్ట్ మినహాయిస్తే 112 స్థానాలే అవుతాయి. దీనితో కనీసం మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు కనీసం మద్దతుఅవసరం అవుతుంది. అదే అనుకుంటే మిగిలిన చిన్న పార్టీలు మద్దతిస్తే మొత్తం 120 స్థానాలు అవుతాయి. అయితే చర్చల్లో సిపిఐ మద్దతు లేదని ప్రకటించినా మారే అవకాశాలుమాత్రం పుష్కలంగా ఉన్నాయి. అలాగే డిఎంకె, అన్నాడిఎంకెలు ఒక్కటిగా కలిసినా ఇతర పార్టీలవైపు చూడక తప్పదు. ఈక్రమంలో విజయ్ ప్రమాణస్వీకారం సందిగ్ధంలో పడటంతో గురువారం జరగాల్సిన ప్రమాణస్వీకారాన్ని రద్దుచేసినట్లు పార్టీ నేతలుప్రకటించారు. పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు తిరుగుబాటు సమావేశం ఏర్పాటుచేసి షణ్ముగం ఆధ్వర్యంలో టివికెను కలిసి మద్దతివ్వాలని నిర్ణయించినట్లు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని పార్టీ డిప్యూటి జనరల్ సెక్రటరీ కెపి మునుస్వామి ఖండించారు.తమనేత పళనిస్వామి ఆదేశాలమేరకే తాము ఈస్పష్టత ఇస్తున్నామని వెల్లడించారు. స్టాలిన్‌నేతృత్వంలోని డిఎంకె ఇప్పటికే ఎవరికీ మద్దతు ఇచ్చేదిలేదని స్టాలిన్ చెప్పకపోయినా సీనియర్లు మాత్రం చెపుతున్నారు.

# 15 నుంచి రైతులకు సాగు నీరు

>> సరఫరా చేసేలా చూడాలన్నారు. ఈ ఏడాది 42.06 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట ఉత్పత్తి వస్తుందని అధికారులు వివరించారు. మొక్క జొన్న సహా ఇతర పంటల ద్వారా ఇథనాల్ తయారీకి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. మామిడిని ప్రాసెసింగ్ యూనిట్లు కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. అరటి, ఆయిల్ పామ్, మిర్చి, కోకో లాంటి పంటలకు సంబంధించి ధరల సమస్య లేదని రైతులకు మంచి ధర లభిస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సీజన్ కంటే ముందే రాష్ట్రంలోని నీటి వనరుల్లో ఫిష్ సీడ్ ను సరఫరా చేయాలని సిఎం స్పష్టం చేశారు. వచ్చే పంట సీజన్ కు 7.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. నాఫెడ్ నుంచి మినుములు ఇతర వాణిజ్య పంటల్ని కొనుగోలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రికి వివరించారు. పీఎండీఎస్ పథకం ద్వారా తక్కువ యూరియా వినియోగానికి ఇచ్చే ప్రోత్సాహకం పై కేంద్రంతో మాట్లాడాలని సీఎం వారికి సూచించారు. మదనపల్లె లో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు కానుందని సిఎం అన్నారు.

# టిటిడి ఉద్యోగుల ఆరోగ్య బీమా రూ. 5 లక్షలకు పెంపు

**తిరుమల, మే 6ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడిలో లక్షలాదిమంది భక్తులకు సేవా నిరతితో,అంకితభావంతో సేవలందిస్తున్న ఉద్యోగుల పట్ల టిటిడి బోర్డు సానుకూలత వ్యక్తం చేసింది. ఇప్పటికే ఉద్యోగులకు విడువల చేస్తున్న ఆరోగ్యబీమా(హెల్త్ స్కీమ్)ను మూడు లక్షల కూపాయల నుండి అదనంగా రెండు లక్షలు పెంచి 5లక్షల రూపాయలవరకు తిరిగి చెల్లించేందుకు ఆమోదించింది. టిటిడి ఉద్యోగుల సమస్యపై పదిరోజుల క్రిందట ఉద్యోగుల ఆరోగ్యభద్రత ఏదీ గోవిందా అనే శీర్షికతో గతంలో ఎదురైన పలు సమస్యలు, అనారోగ్యపరిస్థితులను "వార్త"ప్రత్యేక కథనం ప్రచురించింది. దీంతో ఈ విషయాన్ని ఇప్పటికే టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి దృష్టికి టిటిడి ఉద్యోగ సంఘాల నాయకులు గోల్కొండ వెంకటేశం, మల్లారపు నాగార్జున, రామకృష్ణ, వంకీపురం పవన్, చీర్లకిరణ్,హేమలత తదితరులు కలసి తీసుకెళ్లారు. వార్త కథనాన్ని వివరించారు.టిటిడి అధికారులు, ఉద్యోగసంఘాల నాయకులు ఇటీవల టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును కలసి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. దీంతో ఉద్యోగుల వైపు కథనాన్ని ప్రచురించిన "వార్త"పై టిటిడి బోర్డు స్పందించింది.. బుధవారం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగిన బోర్డు సమావేశంలో కీలక నిర్ణయం వెలువడించింది. టిటిడిలో 7,500మంది వరకు శాశ్వత ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరందరికీ హెల్త్ స్కీమ్ లో భాగంగా ఇప్పటికే విడుదల చేస్తున్న మూడులక్షల రూపాయల రీ ఎంబర్స్‌మెంట్‌ను ఐదు లక్షలకు చేసేందుకు ఆమోదించారు. దీంతో ఉద్యోగులు, ఉద్యోగసంఘాల నాయకులు "వార్త"కు, టిటిడి బోర్డుకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా టిటిడిలో పని చేసే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ శ్రీవారి దర్శనం, లడ్డూ కార్డు జారీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# 51 మంది బోధన వైద్యులకు ఉద్వాసన

>>సత్యకుమార్ హెచ్చరించారు. విధుల్లో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టంచేశారు. బోధనాసుపత్రుల్లో రెగ్యులర్ విధానంలో ప్రభుత్వ నోటిఫికేషన్ల అనుసరించి, విధుల్లో చేరిన వారు అనధికారికంగా డ్యూటీలకు గైర్హాజరవుతున్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి వారు ఎక్కువగా ఉన్నారు. సొంత వ్యాపకాలతో అనధికారికంగా వీరు విధులకు దూరంగా ఉంటున్నందున ఈ ప్రభావం రోగులకు అందే వైద్య సేవలపై తీవ్రంగా కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో మంత్రి సత్యకుమార్ జారీచేసిన ఆదేశాలు అనుసరించి, డీఎంఈ అధికారులు అనధికారికంగా విధులకు దూరంగా ఉన్న వారి వివరాలను సదరు ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి తెప్పించి, జాబితాను సిద్ధం చేశారు. వీరిని అధికారకంగా విధుల నుంచి తప్పించేందుకు అవసరమైన నియమ నిబంధనలను అధికారులు అనుసరించారు.అసోసియేట్ ప్రొఫెసర్లలో 8 మంది ఉండగా ఆంధ్ర వైద్య కళాశాలకు చెందిన ఒకరు 2020 ఫిబ్రవరి 7 నుంచి విధులకు దూరంగా ఉన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్లు 41 మంది ఉండగా ఒకరు 2022 ఆగస్టు 22వ తేదీ నుంచి విధులకు హాజరుకావడం లేదు. కడప, అనంతపురం, ఒంగోలు, తిరుపతి, విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, నెల్లూరు, మార్కాపురం కళాశాలలకు చెందిన వారు వీరిలో ఎక్కువగా ఉన్నారు. ట్యూటర్లలో ఇద్దరు ఉన్నారు. ఒకరైతే ఏడేళ్ల నుంచి విధులకు దూరంగా ఉన్నారు. ప్రొఫెసర్ల కేటగిరిలో ముగ్గురు దీర్ఘకాలం నుంచి విధులకు దూరంగా ఉన్నారు. వీరి విషయంలోనూ కఠిన చర్యలు త్వరలో ఉండబోతున్నాయి. ఐదుగురు ప్రొఫెసర్లు దీర్ఘ క్యాల నుంచి విధులకు దూరంగా ఉండగా అధికారుల నోటీసుల జారీ అనంతరం ఇద్దరు విధుల్లో చేరారు ప్రభుత్వ కఠిన చర్యలతో విధుల్లో చేరిన 11 మంది వైద్యులు ఏడాదికి మించకుండా విధులకు దూరంగా ఉన్న వారు 11 మంది ఉన్నారు. వీరికి డీఎంఈ అధికారులు ఛార్జిమెమోలు జారీచేయగా విధుల్లో చేరారు. మిగిలిన 33 మంది ఇంకా విధుల్లో చేరలేదు. వీరిలో అసోసియేట్ ప్రొఫెసర్లు ఇద్దరు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 31 మంది చొప్పున ఉన్నారు. నిర్ణీత గడువు (ఏడాది) దాటితే ఉద్వాసన వంటి చర్యలు ఉంటాయి.

# సెంట్రల్ జైలుకు తరలింపు

>> న్నట్లు సమాచారం.కస్టడీ సమయం ముగియడంతో వైద్య పరీక్షలు అనంతరం కాకినాడ మొబైల్ కోర్టులో హాజరుపర్చి అనంతరం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు కి ఎమ్మెల్సీ అనంతబాబును తరలించారు. రాత్రి 11 గంటల వరకు కొనసాగిన విచారణలో కేసు దర్యాప్తు అధికారి తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు తో పాటు ఇద్దరు సిఐలు ఇతర పోలీసు సిబ్బంది విచారణలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

07-05-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, కృత్తిక కార్తె
పంచమి ఉ.10.13
పూర్వాషాఢ సా.6.44
వర్జ్యం : రా.3.35-తె.5.21
దు.ఉ.9.55-ఉ.10.46, 2)మ.3.03-మ.3.54
శుభసమయం : ఉ.7.30-8.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:**వృత్తి ఉద్యోగములలో మీరు ఆశించిన మార్పులు, బదిలీలు జరుగుతాయి. ఖర్చులు అధికమవుతాయి.

**వృషభం:**ప్రయాణాలు చేసేటప్పుడు మెలుకువ తోటి ప్రవర్తించండి. వివాహ యత్నాలు ముమ్మరం చేస్తారు.

**మిథునం:** అనాలోచితంగా మీరు పెట్టిన పెట్టుబడులకు కొద్దిపాటి నష్టము కలుగవచ్చును.ఆరోగ్య విషయంలో జాగ్రత్త.

**కర్కాటకం:**గృహ నిర్మాణము, భూమి మొదలైన వాటిలో అభివృద్ధి కనిపిస్తుంది. కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**సింహం:**ఒకరికి అప్పు ఇవ్వడం, అప్పు తీసుకోవడం రెండూ చేయకండి. సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**కన్య :**ఎంత సహాయం చేసిన సంతృప్తి చెందని సోదర వర్గాన్ని చూసి అసహనానికి లోనవుతారు. వాహన సౌఖ్యం కలదు.

**తుల :** మానసిక ధైర్యం అన్నిటి కన్నా గొప్పదని గుర్తించండి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. వస్త్రలాభం.

**వృశ్చికం:** కుటుంబ వృద్ధికి సంతాన పురోగతికి దైవానుగ్రహం వల్ల మంచి అవకాశాలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:**మీ ప్రమేయం, పర్యవేక్షణ నామ మాత్రంగా ఉన్న సందర్భాలలో సైతం మీ వాళ్ళు మంచి పురోగతి సాధిస్తారు.

**మకరం:**ఎంతో ఊరట కలిగించే పరిణామము ఎదురువుతాయి. కృషి, పట్టుదల క్రమశిక్షణ మరింత మేలు చేస్తాయి.

**కుంభం:** మీడియా ప్రచార సాధనాల వల్ల మధ్యస్థమైన ఫలితాలు ఉంటాయి. ఆర్థికంగా చెప్పుకోదగిన అభివృద్ధి ఉండదు.

**మీనం:** ఎంతో శ్రమిస్తే గాని ఫలితం దక్కదన్న సత్యాన్ని తెలుసుకుంటారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 14న కేబినెట్ సమావేశం

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు అధ్యక్షతన ఈ నెల 14న ఉదయం 10.30 గంటలకు సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. సమావేశానికి సంబంధించిన ప్రతిపాదనలను 13వ తేదీ ఉదయం 11 గంటల్లోగా సాధారణ పరిపాలన శాఖకు పంపాలని అన్ని శాఖలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.

# జంతు బలినిషేధంపై పునరాలోచనా?

**తిరుపతి,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మవార్ల జాతరల్లో భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా జంతుబలి (మేకపోతు,పొట్టేలు)ఇవ్వడం అనాదిగా కొనసాగుతోంది. తిరుపతి గంగమ్మజాతరలో భక్తులు వారంరోజులు పొంగళ్ళుపెట్టుకుని పొట్టేళ్ల నరకడం పరిపాటి. ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా తాజాగా గంగమ్మ జాతరలో జంతుబలులు నిషేధించాలని మాజీకేంద్రమంత్రి,జంతుసంరక్షకురాలు మేనకా గాంధీ సీఎం చంద్రబాబుకు లేఖరాయడం సంచలనం కలిగిస్తోంది. ఏకంగా తిరుపతి గంగమ్మ జాతరలో జంతుబలులు నిలిపివేయాలని ఆమె లేఖరాయడం భక్తుల్లో కూడా కొంత విస్మయం కలిగించింది. జాతర పేరుతో జరిగేది దారుణమైన మారణకాండ అని ఆమె వ్యాఖ్యలతో ఏం జరగనుందనేది ఆందోళన. పలు రాష్ట్రాల్లో ఇప్పటికే జంతుబలులపై నిషేధం ఉందని,జంతుబలులకు బదులుగా కొబ్బరికాయలు సమర్పించేలా ప్రోత్సహించాలని సూచన చేయడం కొసమెరుపు. గంగమ్మ జాతర సందర్భంగా భారీ ఎత్తున జరిగే జంతు బలులను నిరోధించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దేశంలో అనేక రాష్ట్రాలు ఇప్పటికే జంతు బలులను పూర్తిగా నిషేధించాయని మేనకా గాంధీ తన లేఖలో గుర్తుచేశారనేది సమాచారం. ఆలయాల అభివృద్ధికి నిధులు ఇవ్వవచ్చని, జంతు బలులకు బదులుగా కొబ్బరికాయలు సమర్పించేలా భక్తులను చైతన్యపరచాలని సూచించారు.

# విశాఖలో భారీ డేటా సెంటర్

>> ప్రాధాన్యం ఇవ్వాలి. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ విషయంలో ఎంఎస్‌ఎంఇలు కీలక పాత్ర పోషిస్తాయి. అన్ని పారిశ్రామిక ప్రాంతాలకు గ్యాస్ పైప్ లైన్ అందుబాటులో ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా చూడాలి. మన రాష్ట్రంలో ఉద్యాన, వాణిజ్య పంట ఉత్పత్తులకు విలువ జోడింపు జరగాలి. ఆయిల్ పాం, మామిడి, కొబ్బరి, కోకో సహా పలు పంటలకు వ్యాల్యూ అడిషన్ ఇస్తే రైతులకు ఎంతో మంచి జరుగుతుంది" సీఎం చంద్రబాబు అన్నారు.

**ఎస్ఐపిబి సమావేశంలో 25 ప్రాజెక్టులకు ఆమోదం**

సమావేశంలో ఆమోదం పొందిన ప్రతిపాదనల వివరాలు గమనిస్తే ఇంధన రంగంలో .రిలయన్స్ ఇండస్ట్రీస్ శ్రీసత్యసాయి జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు రూ.51,300 కోట్ల పెట్టుబడులుతో 20 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది.క్లీన్ రెన్యూబుల్ ఎనర్జీ హైబ్రీడ్ త్రీ లిమిటెడ్, నంద్యాలలో రూ.155 కోట్ల పెట్టుబడులతో 40 మందికి ఉద్యోగాలుకల్పిస్తుంది..క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ ట్వెల్వ్ లిమిటెడ్ అనంతపురం జిల్లా రూ.779 కోట్ల పెట్టుబడులతో 125 మందికి ఉద్యోగాలుకల్పిస్తుంది..క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ థర్టీన్ లిమిటెడ్ అనంతపురం జిల్లా రూ.779 కోట్ల పెట్టుబడులతో 125 మందికి ఉద్యోగాలు, అదాని హైడ్రో ఎనర్జీ ఎలెవెన్ కడప జిల్లాలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ రూ. 12,297 కోట్ల పెట్టుబడులతో 3375 మందికి ఉద్యోగాలు,.యమాన్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి జిల్లాలో గ్రీన్ హైడ్రోజన్ రూ.9398 కోట్ల పెట్టుబడులతో ,5820 మందికి ఉద్యోగాలు కల్పిస్తాయి. ఐటీ రంగంలో .రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విశాఖలో డేటాసెంటర్ ఏర్పాటు రూ.1,08,010 కోట్ల పెట్టుబడితో చేస్తుంది,1000 మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది. క్యారియర్ ఎయిర్ కండిషనింగ్, తిరుపతి జిల్లాలో బల్క్ చిల్లర్స్ తయారీ రూ.863 కోట్ల పెట్టుబడులతో , 721 మందికి ఉద్యోగాలు, ఎన్ఎస్టీఎల్ డీఆర్డీఓ, అమరావతి క్వాంటం వ్యాలీ రూ.22.5 కోట్ల పెట్టుబడులతో 20 మందికి ఉద్యోగాలు కల్పిస్తాయి,ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో స్నేహ ఫార్మ్స్ లిమిటెడ్ అనంతపురం, అన్నమయ్య జిల్లాలు, రూ,277.94 కోట్ల పెట్టుబడులతో 435 మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది..పారిశ్రామిక రంగంలో .గ్రైడోన్ ఎనర్జీ లిమిటెడ్, కర్నూలు జిల్లా, రూ.3149 కోట్ల పెట్టుబడులతో 320 ఉద్యోగాలు, అపోలో టైర్స్ , తిరుపతి జిల్లా, శ్రీసిటీ రూ,6100 కోట్లు పెట్టుబడులతో 1000 మందికి ఉద్యోగాలు, ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్, ఫ్రాగ్రెన్సెస్ ఇఫ్కో సెజ్ నెల్లూరు, రూ.3153 కోట్ల పెట్టుబడులతో 172 మందికి ఉద్యోగాలు కల్పిస్తాయి..రాయల్ ఎన్ ఫీల్డ్ , తిరుపతి జిల్లా, రూ.2508 కోట్ల పెట్టుబడులతో 3 వేల మందికి ఉద్యోగాలు, చెట్టినాడ్ సిమెంట్స్, పలనాడు జిల్లాలో రూ.1340 కోట్లు పెట్టుబడులు, 360 మందికి ఉద్యోగాలు. ఏఏకె సౌత్ ఈస్ట్ ఇండియా కాకినాడ జిల్లా, రూ.171.52 కోట్ల పెట్టుబడులతో 102 మందికి ఉద్యోగాలు కల్పిస్తాయి.

# 'తుంగ' బిల్లులు భద్రమేనా?

>> ఇవ్వాల్సి ఉంది. ఆ మేరకు బిల్లులు మంజూరుకు అధికారులు అన్ని ఫైలు సిద్ధం చేశారు. అయితే మే నెలలో ఏపీ ప్రభుత్వం తుంగభద్ర బోర్డుకు బిల్లులకు సంబంధించి కేటాయించిన మొత్తాల్లో ఎస్ఆర్ సి ఇన్ఫ్రా సంస్థకు 31 శాతం అంటే 25,71,331 రూపాయలు మాత్రమే విడుదల చేసినట్లు తెలియ వచ్చింది. ఈ సమయంలోనే కొందరికి 50 శాతం, కొందరికి 60 శాతం పైన కోట్లాది రూపాయల విడుదల చేసి సంబంధిత పలు నిర్మాణ సంస్థలకు అనుకూలంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తుంగభద్ర బోర్డు అధికారులు చేసిన ఈ వ్యవహారం పై ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసేందుకు ఆ నిర్మాణ సంస్థ సిద్ధమవుతున్నట్లు తెలియ వచ్చింది. తుంగభద్ర బోర్డు అధికారులు బిల్లులు చెల్లింపులో ఇష్టారాజ్యంగా వ్యవహరించడంపై టీబీ డ్యాం ఉన్నతాధికారులు, ఏపీ ప్రభుత్వం ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.. ఆంధ్ర, కర్ణాటక ప్రభుత్వాల ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయం, కాలువల నిర్వహణ తుంగభద్ర బోర్డు పరిధిలో ఉంటుంది. తుంగభద్ర బోర్డు లో కర్ణాటక, ఏపీ అధికారులు ఉంటారు. తుంగభద్ర బోర్డు కింద చేపట్టే వివిధ పనులకు, నిర్వహణకు ఏపీ ప్రభుత్వం 60 శాతం వాటా నిధులు ఇస్తే కర్ణాటక 40 శాతం నిధులు ఇస్తాయి. ఇందులో భాగంగా తుంగభద్ర బోర్డు పరిధిలో వివిధ నిర్మాణం పనులకు సంబంధించి ఏపీ వాటాకింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.. ఆ నిధుల్లో మే నెలలో విడుదల చేసిన నిధుల్లోనే కాంట్రాక్టర్లకు ఇష్టానుసారం ఇచ్చారని, ఒక్కొక్కరికి ఒక రూల్ పాటించాలని, బోర్డు అధికారులు చేతివాటం ప్రదర్శించారని బలంగా ఆరోపణలు వస్తున్నాయి.. ఈ విషయంలో సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచిచూడాలి.

# పిల్లలకు 'అక్షర గోవిందం' కిట్లు

>> కూడలి వరకు మరుగుదొడ్ల నిర్మాణానికి 4.54 కోట్లు నిధులు మంజూరు చేశారు.

తిరుమలలో పవిత్రమైన శ్రీవారి ఆలయ మాడావీధులు, రహదారులు, కూడళ్లకు 51 మంది భక్తాగ్రేసుల పేర్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు.గోగర్భం డ్యామ్ నుండి లేపాక్షి కూడలి వద్ద ఫిల్టర్ హౌస్ వరకు ఆరు కోట్లతో దాదాపు రెండు కిలో మీటర్ల మేర అదనపు పైపులైన్ ఏర్పాటుకు ఆమోదించారు. వేదాశీర్వచనం క్రింద ప్రముఖులకు, వివిఐపిలు స్వాగతం పలికేందుకు అవసరమైన పట్టువస్త్రాలను 44.20 కోట్ల రూపాయలతో రాష్ట్రానికి చెందిన ఆప్కో, తమిళనాడుకు చెందిన కో ఆప్‌టెక్స్ సంస్థల నుండి కొనుగోలుచేయడానికి నిర్ణయించారు. టిటిడి నిబంధనలకు అనుగుణంగా ధూప, దీప, నైవేద్యాలకు విడుదల చేస్తున్న ఐదు వేల రూపాయలు నుండి నిధులను పదివేల రూపాయలకు పెంచారు.టిటిడి బోర్డు విద్యా కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు విద్యా సంస్థల్లో అత్యాధునిక మౌళిక వసతుల ఏర్పాటుకు అదనంగా మరో 43.40 కోట్లు మంజూరుకు ఆమోదం తెలిపారు. ఇప్పటికే గత బోర్డు సమావేశంలో 118 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. మొత్తం కలిపి 161.40 కోట్లు కేటాయించారు. అల్లూరు సీతారామరాజు జిల్లా పాడేరు మండలం వర్ధనపల్లి గ్రామంలో శివాలయం నిర్మాణానికి 55 లక్షలు రూపాయలు ఆర్థిక సాయం అందించేందుకు ఆమోదించారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు జిల్లా పెరూర్ తాలూకా శెట్టిపాళ్యం గ్రామంలో జీస్క్వేర్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు టిటిడికిరిజిస్ట్రర్ చేసి ఇచ్చిన 19.43 ఎకరాల స్థలాన్ని విలీనం చేసుకోవడానికి ఆమోదం తెలిపారు. మహారాష్ట్రలోని నవీ ముంబైలో నూతనంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో త్వరలో మహా సంప్రోక్షణ జరగనున్న నేపథ్యంలో అవసరమైన సిబ్బందిని కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకానికి ప్రభుత్వ అనుమతికోసం నివేదకలు పంపారు. అలాగే ముంబైలో పద్మావతి అమ్మ ఆలయ నిర్మాణానికి అయ్యే ఖర్చును టిటిడి బోర్డు సభ్యుడు సౌరబ్ బోరా వెచ్చించేందుకు సుముఖత తెలిపారు..తిరుపతి అలిపిరి వద్ద 4.75 కోట్లతో శ్రీశ్రీనివాస దివ్యానుగ్రహ హోమంకోసం యాగశాల నిర్మించేందుకు నిర్ణయించారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం అనంతవరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 2.71 కోట్లతో రాజగోపురం నిర్మాణానికి ఆమోదించారు. తిరుమలలో పాలనా సౌలభ్యం కోసం అన్ని కార్యాలయాలను ఒకే చోటు తీసుకొచ్చేందుకు నూతనంగా పరిపాలనా భవనాన్ని నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు.సత్యసాయి జిల్లా లేపాక్షి లో నూతన కల్యాణ మండపం నిర్మించాలని, దాతలకు కల్పిస్తున్న సదుపాయాలు, సౌకర్యాలకు సంబంధించి విధి విధానాల ఏర్పాటు చేయడానికి టిటిడి బోర్డు సభ్యులతో కమిటి ఏర్పాటుకు నిర్ణయించారు. తెలంగాణ ఖమ్మంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన 20 ఎకరాల స్థలాన్ని టిటిడి స్వాధీనం చేసుకుని ఆలయం నిర్మించాలని ఆమోదించారు.

# 'సుప్రీం'కు మమత!

>> అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, తాను సీఎం పదవికి రాజీనామా చేసేది లేదని మమతా స్పష్టం చేశారు. 100 స్థానాల్లో విజయాన్ని దొంగిలించారంటూ బీజేపీపై మండిపడింది. కేంద్ర ఎన్నికల సంఘం, బీజేపీ కలిసి ఎన్నికల్ని అక్రమంగా నిర్వహించాయని ఆరోపించారు. బెంగాల్‌చరిత్రలో ఇదొక బ్లాక్‌డే అని నన్ను డిస్మిస్‌చేయమనండి నేను మాత్రం రాజీనామా చేయనని ఆమె స్పష్టంచేసారు. గతనెల 29వ తేదీనుంచి బెంగాల్‌లో ఎన్నికలనంతరం జరిగిన ఎన్నికల హింసపై తాను న్యాయస్థానానికి వెళతానని ఆమె హెచ్చరించారు.

# స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంపై ఎపి హైకోర్టులో విచారణ

**విజయవాడ,మే 6,ప్రభాతవార్తప్రతినిధి:** స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంపై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని తప్పనిసరి చేశారంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.దీనిపై విచారణ జరపిన ఏపీ హైకోర్టు తెలుగుతో పాటు ఇంగ్లీష్ మీడియం తప్పుకాదని ఇంగ్లీష్‌పై వ్యాఖ్యానించింది. తెలుగుతో పాటు,ఇంగ్లీష్‌లో అవగాహనలేకుంటే భవిష్యత్తులో అవకాశాలు ఉండవని హైకోర్టు వ్యాఖ్యానించింది. కేసు విచారణను వేసవి శెలవులు అనంతరానికి వాయిదా వేసినట్లు సమాచారం.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-5-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 96 పేజీలు: 16 వెల: 6.50

'యాక్ట్ ఈస్ట్'లో వియత్నాం కీలకం
బీహార్ కేబినెట్ విస్తరణ నేడే
4లో

# విశాఖలో భారీ డేటా సెంటర్

- లక్ష కోట్ల పెట్టుబడితో ఏర్పాటు
- కడపలో రూ. 12 వేల కోట్లతో అదాని ప్రాజెక్టు
- తిరుపతిలో రూ. 2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ పరిశ్రమ
- సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 17వ ఎస్ఐపిబి సమావేశంలో ఆమోదం


బుధవారం సచివాలయంలో జరిగిన 17వ ఎస్ఐపిబి సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వచ్చిన ప్రతీ ప్రతిపాదనా ఒప్పందంగా మారాలని ఏపీ చంద్రబాబు అన్నారు.ఆయా పెట్టుబడిదారి సంస్థలతో కుదుర్చుకున్న ప్రతీ ఒప్పందం గ్రౌండ్ కావాలి అన్నారు.అలా ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలన్నారు. ముఖ్యంగా మన రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వస్తోందన్నారు. విశాఖలో రిలయన్స్ సంస్థ రూ.1,08,010 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన బుధవారం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ 17వ ఎస్ఐపిబి సమావేశంలో 25 ప్రాజెక్టులకు చెందిన రూ.2,01,023 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 39,067 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను కూడా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుందన్నారు.ఇక కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును, తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. వీటితో పాటు పలు పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది.ఒక పెట్టుబడి, పరిశ్రమ రాష్ట్రానికి వచ్చే విషయంలో అనుమతుల నుంచి శంకుస్థాపన, ప్రారంభోత్సవం వరకు నిర్దేశిత గడువులోగా జరిగేలా చూడాలని ఈ సందర్భంగా మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఒప్పందం చేసుకున్న కంపెనీల శంకుస్థాపన నుంచి ఉత్పత్తి వరకూ నిర్దుష్టమైన కాలపరిమితిలో జరిగేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వపరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజుకూడా జాప్యం జరగకూడదు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఇతరుల కంటే మనం ఎలా భిన్నమో ఏపీలో అనుమతులు ఎంత సులభతరమన్నది చాటి చెప్పాలని ఆయన స్పష్టం చేశారు. ఎపిలో ప్రాజెక్టులు రావాలన్న తపన ఉన్న అధికారులను అనుమతులు ఇచ్చే స్థానాల్లో నియమించాలని సూచించారు..

**వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్‌లో ఎంఎస్ఎంఇలు కీలకం**

ఎస్ఐపిబి సమావేశంలో ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ "పెట్టుబడుల విషయంలో భారీ పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యం ఇస్తు న్నామో...ఎంఎస్ఎంఈలకు అంతే

>>2


బుధవారం చెన్నైలో తమిళనాడు గవర్నర్‌ను కలిసిన టివికె అధినేత విజయ్

# విజయ్‌కి షాక్!

- ప్రమాణ స్వీకారానికి అనుమతి ఇవ్వని గవర్నర్
- మొత్తం 112 మంది ఎమ్మెల్యేల జాబితా మాత్రమే ఇచ్చిన విజయ్
- 118 మంది పేర్లు ఇవ్వాలన్న గవర్నర్
- చిన్నపార్టీలతో కొనసాగుతున్న మంతనాలు
- పొత్తుకోసం స్టాలిన్, పళనిసామి భేటీ అయినట్లు సోషల్ మీడియాలో హల్‌చల్
- రంగులు మారుతున్న తమిళ రాజకీయం

**చెన్నై,మే 6:** తమిళనాడులో అసెంబ్లీఎన్నికలు ముగిసినప్పటికీ రాజకీయ ప్రకంపనలు మాత్రం తగ్గలేదు. 108 స్థానాలు గెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ నటుడు విజయ్ సారథ్యంలోని టివికెకు మద్దతు సమీకరణ సవాలుగా మారుతోంది. కాంగ్రెస్ తన ఐదుగురు ఎమ్మెల్యేలతో మద్దతు పలికినప్పటికీ మెజార్టీకి మరికొంతమంది ఎమ్మెల్యేలు అవసరం అవుతున్నారు. ఈక్రమంలో పిఎంకె నాలుగు, రెండుస్థానాలు గెలిచిన ఐయుఎంఎల్‌కానీ, రెండుస్థానాలతో ఉన్న సిపిఐకాని మద్దతు తెలపలేదు. సరికదా డిఎంకె కూటమిలోనే ఉంటామని తెగేసి చెప్పాయి. అయితే ఇపుడు తమిళనాడులో మరో సరికొత్త పొత్తుల వ్యూహం తెరపైకివచ్చింది. ద్రవిడేతర పార్టీలకు చోటు కల్పించకూడదన్న

>>2

# 'సుప్రీం'కు మమత!




## బిజెపి గెలుపును సవాల్ చేస్తానని వెల్లడి

## ఎన్నికల హింస, రిగ్గింగ్‌పై మమత పోరాటం

**కోల్‌కత్తా, మే 6:** బిజెపి, కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా మమతా బెనర్జీ ఇప్పుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాలని భావిస్తున్నారు. గెలిచిన టీఎంసీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఆమె బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని ఆరోపిస్తూ సుప్రీంకోర్టులో బీజేపీ గెలుపును సవాల్ చేస్తానని ప్రకటించారు. స్థానికంగా ఓటములు ఎదురైనా, తన ప్రాథమిక లక్ష్యం ఢిల్లీ పీఠమే అని, ఇండియా కూటమి ఐక్యంగా పోరాటం కొనసాగిస్తుందని ఆమె అన్నారు. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం మమతా బెనర్జీ సీఎం పదవికి రాజీనామా చేయకూడదని గట్టిగా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. బలవంతంగా దొంగిలించబడిన గెలుపునకు నిరసనగా తాను పదవిలో కొనసాగాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఇదే విషయాన్ని అభిషేక్ బెనర్జీ కూడా చెప్పాడు. ఎన్నికల ప్రక్రియకు నిరసనగా తాము పదవిలో కొనసాగాలనుకుంటున్నట్లు చెప్పింది. కేంద్రం చర్యలు తీసుకోవాలంటే రాష్ట్రపతి పాలన విధించవచ్చని, అయితే, ఈ విషయం అధికారిక రికార్డుల్లో నమోదు కావాలని మమతా పేర్కొన్నారు. బెంగాల్ రాజకీయాల్లో ట్విస్టులు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ 294 స్థానాలకు గానూ 207 స్థానాలు గెలుచుకుని బంపర్ విక్టరీ సాధించింది. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) 80 స్థానాలకు మాత్రమే పరిమితమై ఘోర పరాజయాన్ని మూట కట్టుకుంది. ఇదిలా ఉంటే, ఎన్నికల్లో

>>2

## 15 నుంచి రైతులకు సాగు నీరు

### వేగంగా విత్తన సరఫరా: సిఎం

**విజయవాడ మే6 ,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు ఈ యేడాది మే 15 నుంచే సాగునీరు అందించనున్న దృష్ట్యా రాష్ట్రంలో వేగంగా విత్తన సరఫరా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖకు దిశానిర్దేశం చేశారు. విత్తనాల సరఫరా కోసం రూ.200 కోట్లు కేటాయించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో బుధవారం ఆయన రాష్ట్రంలో ధాన్యం, అరటి, పొగాకు, ఆయిల్ పామ్ తదితర పంటల కొనుగోళ్లపై సిఎం వ్యవసాయ, ఉద్యాన శాఖలతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షకు మంత్రి కె.అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా రైతులు పండించే పంటలకు ధరలు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా పంటలకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రైతుకు లాభసాటిగా ఉండేలా నాణ్యమైన పంట దిగుబడులు వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. మరిన్ని పంటలను ప్రకృతి సేద్యం విధానంలో వివిధ పంటలను సాగు చేస్తే రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. సేంద్రీయసాగుకు కంపోస్టు ఎరువును

>>2



బుధవారం శ్రీసిటీ పారిశ్రామిక పార్క్‌లో క్యారియర్స్ రిఫ్రిజిరేటర్ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్

# 9 ఎసి సంస్థలు మన రాష్ట్రం లోనే

- దేశానికి 'కూల్ కేపిటల్‌గా ఎపి
- శ్రీసిటీలో క్యారియర్ ఎసి పరిశ్రమ శంకుస్థాపనలో మంత్రి లోకేష్

**సత్యవేడు, మే 6 ప్రభాతవార్త:** డేటా సెంటర్ల ఏర్పాటు కేవలం ప్రారంభం మాత్రమేనని.. డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాల్సిన అవసరం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామిక పార్క్‌లో క్యారియర్స్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ యూనిట్‌కు శంకుస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీసిటీ పారిశ్రామికవాడలో ఈ చరిత్రాత్మక సందర్భంగా మీ ముందుకు రావడం గౌరవంగా ఉంది. ఈ రోజ మనం కేవలం ఒక ప్రాజెక్ట్‌ను ప్రారంభించడమే

>>2

# పిల్లలకు 'అక్షర గోవిందం' కిట్లు

- ఉచితంగా అందించాలని టిటిడి నిర్ణయం
- ఆస్థాన సంగీత విద్వాంసురాలిగా డా. శోభరాజ్
- జూలై 15దాకా సిఫార్సులకే బ్రేక్
- రూ. 36.95 కోట్లతో అమరావతి శ్రీవారి ఆలయంలో అభివృద్ధి పనులు
- టిటిడి పాలక మండలి నిర్ణయాలు


బుధవారం మీడియాకు వివరిస్తున్న చైర్మన్, ఇఒ, అదనపు ఇఒ

**తిరుమల,మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** సనాతన ధర్మాన్ని మరింత వ్యాప్తి చేయాలనే తలంపుతో చేపట్టనున్న 'అక్షర గోవిందం' కార్యక్రమంలో పాల్గొనే చిన్న పిల్లలకు పంపిణీ చేసే కిట్‌ను ఉచితంగా అందించాలని టిటిడి నిర్ణయించింది. అలాగే టిటిడి ఆస్థాన విద్వాంసురాలుగా పద్మశ్రీ డాక్టర్ శోభారాజును నియమించాలని ఆమోదించారు. ఇప్పటికే ఆమె ఏడుకొండల వెంకన్న స్వామి చెంత ప్రతినెలా రెండవశనివారం ఉచితంగా స్వామివారిపై భక్తిసంకీర్తన ఆలపిస్తున్నారు.ఆమె సేవలను మరింతగా టిటిడికి వినియోగించుకు నేందుకు నిర్ణయించారు. ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి వెంకటపాలెంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో 36.95 కోట్ల రూపాయలతో ఏడు అంతస్తుల మహా రాజ గోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి నిర్మాణానికి ఆమోదం తెలిపారు. వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని విఐపి బ్రేక్ దర్శనాలకు విఐపిల సిఫార్సులేఖలను జులై 15వతేదీ వరకు నిలుపుదలచేశారు. బుధవారం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు అధ్యక్షతన పాలకమండలి సమావేశం జరిగింది. టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వి.వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్‌రెడ్డి, సి.దివాకర్‌రెడ్డి, జ్యోతులనెహ్రూ, పనబాకలక్ష్మి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నర్సిరెడ్డి, ఎంఎస్‌రాజు. జాస్తి సాంబశివ రావు, సదాశివరావు, దర్శన్,జానకిదేవి, నరేశ్‌కుమార్ తదితరులతో కలసి సుదీర్ఘంగా సమావేశమయ్యారు. 82 అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. మధ్యాహ్నం ఈ వివరాలను ఛైర్మన్ బిఆర్‌నాయుడు,ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కలసి మీడియాప్రతినిధులకు వెల్లడించారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం తిరుమలలో ఆళ్వార్ ట్యాంక్ కూడలి నుండి బాలగంగమ్మ

>>2

## ఎమ్మెల్సీ అనంత బాబు సెంట్రల్ జైలుకు తరలింపు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి ,మే 6 ప్రభాతవార్త:** దళిత యువకుడు,కారు డ్రైవర్ హత్యకేసులో నిందితుడు, ఎమ్మెల్సీ అనంత బాబు పోలీసు కస్టడీ ముగిసింది. కారు డ్రైవర్ వీధి సుబ్రమణ్యం హత్యకేసు ప్రలోభ పెట్టిన కేసులో ఒక్కరోజు పోలీస్ కస్టడీ నుండి ఎమ్మెల్సీ అనంతబాబును సర్పవరం పోలీసులు వైద్య పరీక్షలకు నిమిత్తం కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకువెళ్లి వైద్యపరీక్షలు నిర్వహించారు.పోలీస్ కస్టడీలో పోలీసులు ఎన్నిసార్లు అడిగినా తనకేమీ తెలియదంటూ సరైన సమాదానాలు చెప్పలేదని తెలిసింది. సుమారు 50 ప్రశ్నలు పోలీసులు అడిగినా నాకు తెలియదు, గుర్తు లేదు అని అనంతబాబు పోలీసు విచారణలో ఇచ్చిన సమాధానం. దీంతో మరోమారు పోలీసు కస్టిడీకి కోరాలని బావిస్తు

>>2

# 'తుంగ' బిల్లులు భద్రమేనా?

- కోట్లాది రూపాయలు చెల్లింపులో అక్రమాలు జరిగాయని ఆరోపణ
- మితిమీరిన అధికారుల చేతివాటం!
- కాంట్రాక్టర్లు లబోదిబో!

**అనంతపురం, మే 6, (ప్రభాతవార్త బ్యూరో):** ఆంధ్ర, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయం పరిధిలో చేసిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి మే నెలలో కోట్లాది రూపాయల మంజూరు చేసిన బిల్లులలో తుంగభద్ర బోర్డు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆరోపణలు వస్తున్నాయి. వివిధ నిర్మాణ సంస్థలకు, కాంట్రాక్టర్లకు ఒక విడతలో మంజూరు చేసిన బిల్లులకు సంబంధించి ఒక్కొక్కరికి ఒక విధంగా డబ్బులు రిలీజ్ చేసినట్లు, కొందరికి ఎక్కువ శాతం , కొందరు తక్కువ శాతం డబ్బులు మంజూరు చేసినట్లు బలంగా ఆరోపణలు ఉన్నాయి. ఇందులో భాగంగా తుంగభద్ర బోర్డులో ఉన్న ఆంధ్రప్రదేశ్ చెందిన కొందరు అధికారులు చేతివాటం ప్రదర్శించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులలో చేతివాటం ప్రదర్శించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో ప్రభుత్వ పెద్దలకు, సంబంధిత ఉన్నత స్థాయి అధికారులకు బాధిత కాంట్రాక్టర్లు ఫిర్యాదులు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ పనులకు సంబంధించి ఒకేసారి మొత్తం బిల్లులను కాంట్రాక్టర్లకు చెల్లించ లేనప్పుడు ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బులో దామాషా ప్రకారం ఇంత శాతం ప్రకారం ఆ యొక్క కాంట్రాక్టర్లకు, నిర్మాణ సంస్థలకు చెల్లించాలి. ఆ విధంగా చెల్లించకుండా తుంగభద్ర బోర్డు అధికారులు ప్రస్తుతం మే నెలలో చెల్లించిన బిల్లులో నిబంధనలు పాటించలేదని, కొందరు అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని , కొందరు కాంట్రాక్టర్లకు కొమ్ము కాసారని బలమైన ఆరోపణలు వస్తున్నాయి.. ఒక ఉదాహరణలు పరిశీలిస్తే ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలో అధికార తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు(కళ్యాణ్ దుర్గం) సంబంధించిన నిర్మాణ సంస్థ ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ కి బిల్లులు చెల్లింపులో కూడా తుంగభద్ర బోర్డు అధికారులు మస్కా కొట్టినట్లు, నిబంధనలు తుంగలో తొక్కినట్లు విశ్వసనీయంగా తెలియ వచ్చింది. కోట్లాది రూపాయల పనులకు సంబంధించి మిగతా నిర్మాణ సంస్థలకు, కాంట్రాక్టర్లకు ఎక్కువ శాతం బిల్లులు మంజూరు చేసి ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్‌కి మాత్రం 31 శాతం మాత్రమే బిల్లులు మంజూరు చేసినట్టు తెలిసింది. మిగతా కాంట్రాక్టర్లకు ఎక్కువ శాతం నిధులు మంజూరు చేయడం విమర్శలకు తావిస్తోంది. తుంగభద్ర బోర్డు పరిధిలో ఆర్.బి.ఎల్. ఎల్ .సి కింద 205.450 కిలోమీటర్ వద్ద నుంచి 210 .00 కిలోమీటర్ వరకు కాలువ లైనింగ్ , ఇతర నిర్మాణం పనులను ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ 2023 జూలైలో చేపట్టి పూర్తి చేసింది. ఈ పనులకు సంబంధించి 7,26,83,109 రూపాయలు బిల్లు ఆ సంస్థకు

>>2

# 51 మంది బోధన వైద్యులకు ఉద్వాసన

### వారిలో 8మంది అసోసియేట్, 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు

### అనధికారిక విధుల గైర్హాజరీలపై ప్రభుత్వం సీరియస్

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** అనధికారికంగా విధులకు దూరంగా ఉన్న డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) పరిధిలోని 51 మంది వైద్యులను విధుల నుంచి శాశ్వతంగా తప్పించినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వీరిలో ఎనిమిది మంది అసోసియేట్ ప్రొఫెసర్లు , 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారని తెలిపారు. ఆరేళ్ల నుంచి విధులకు దూరంగా ఉన్న వారు కూడా వీరిలో ఉన్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్(కాండక్ట్) రూల్స్ (అతిక్రమణ)3 1964 అనుసరించి వైద్యులను విధుల నుంచి తప్పించినట్లు పేర్కొన్నారు. ఏడాదికి మించి విధులకు దూరంగా ఉన్న వారిని రాజీనామా చేసినట్లుగా భావించి చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని తెలిపారు. సంజాయిషీ నోటీసులను జారీ చేసి తగిన సమయం ఇచ్చామని చెప్పారు. అయినప్పటికీ స్పందన లేనందున 51 మంది వైద్యులను విధులు నుంచి తప్పించినట్లు మంత్రి సత్యకుమార్ వివరించారు. విధుల నిర్వహణలో అలక్ష్యంగా వ్యవహరించే వారిని, అనధికారికంగా విధులకు దూరంగా ఉండే వారి విషయంలో కఠిన చర్యలు తప్పవని మంత్రి

>>2

7-5Pg8exTCL.qxd:7-5Pg8exTCL.qxd 1/1/02 7:25 AM Page 1



# బీహార్ కేబినెట్ విస్తరణ నేడే

## నితీశ్ కుమారుడు నిశాంత్‌కు చోటు



**పాట్నా, మే 6:** ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి గురువారం మంత్రివర్గ విస్తరణకు శ్రీకారం చుట్టబోతున్నారు. ఇందుకు సంబంధించిన కసరత్తు అంతా పూర్తయ్యాయి. ఈ మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో బీహార్ ఒక కీలక రాజకీయ పరిణామానికి సాక్ష్యం కానుంది. మాజీ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తనయుడు నిశాంత్ కుమార్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణకు ముందు, పాట్నాలో రాజకీయ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. మాజీ సిఎం, జెడియు అధినేత నితీష్ కుమార్ నేతృత్వంలో బిజెపి – జెడియు నేతలు సుదీర్ఘ మంతనాలు జరిపారు. కేబినెట్‌లో నిశాంత్ కుమార్ చేరడానికి తొలుత నిరాకరించినా, జెడియు అగ్రనేతల అభిప్రాయాలతో ఏకీభవించి అంగీకరించినట్లు తెలుస్తోంది. సీనియర్ జెడియు నాయకులు సంజయ్ ఝా, ఉప ముఖ్యమంత్రి విజయ్ చౌదరి ముఖ్యమంత్రి సమ్రాట్ చౌదరి నివాసంలో సమావేశమయ్యారు. మంత్రుల పేర్లను ఖరారు చేయడంపైనే ప్రధానంగా చర్చలు జరిపినట్లు సమాచారం. మంత్రుల ప్రమాణస్వీకారానికి సంబంధించిన గాంధీ మైదాన్‌లో ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఇంకా అధికారిక ప్రకటన ఏదీ వెలువడనప్పటికీ, గురువారం 27 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉంది. బిజెపి నుంచి 12 మంది, జెడియు నుంచి 11 మంది, ఎల్‌జెపి(రామ్ విలాస్) నుంచి ఇద్దరు, అలాగే హెచ్ఎఎం, ఆర్ఎల్ఎస్‌పి నుండి ఒక్కొక్కరు ఉండే అవకాశం ఉంది. భవిష్యత్తు రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని, ఆరు మంత్రి పదవులను ఖాళీగా ఉంచవచ్చని కూడా వార్తలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ బలాన్ని బట్టి, ముఖ్యమంత్రితో కలిపి బీహార్‌లో గరిష్టంగా 36 మంది మంత్రులు ఉండవచ్చు. బీహార్ రాష్ట్ర మంత్రుల ప్రమాణస్వీకారోత్సవానికి కేంద్రం దూతగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరుకానున్నారు.

# 'యాక్ట్ ఈస్ట్'లో వియత్నాం కీలకం

## వాణిజ్య, రక్షణ, కీలక రంగాల్లో బంధం బలోపేతం

## ద్వైపాక్షిక వాణిజ్యం టార్గెట్ 25 బిలియన్ డాలర్లు

## ఇరు దేశాల మధ్య కుదిరిన 13 ఒప్పందాలు



బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన వియత్నాం అధ్యక్షుడు టో లాం

**న్యూఢిల్లీ, మే 6:** పెరుగుతున్న భౌగోళిక రాజకీయ అస్థిరతల నేపథ్యంలో, వాణిజ్యం, రక్షణ, కీలక ఖనిజాల రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలను విస్తరించడంపై భారత్, వియత్నాం దృష్టి సారించాయి. ద్వైపాక్షిక సంబంధాలను సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేర్చాలని భారత్, వియత్నాం నిర్ణయించాయి. ఆర్థిక, రక్షణ సహకారాన్ని మరింత విస్తరించాలని నిశ్చయించాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం సంయుక్తంగా చర్యలు చేపట్టాలన్న అవగాహనకు వచ్చాయి. ఇరుపక్షాలు 13 ఒప్పందాలపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందాలు డిజిటల్ చెల్లింపులు, అరుదైన ఖనిజాలు, ఫార్మాస్యూటికల్స్, విద్య, బ్యాంకింగ్, సంస్కృతితో సహా పలు రంగాలలో లోతైన ద్వైపాక్షిక సంబంధాలకు అవకాశం కల్పిస్తాయి. భారత పర్యటనకు వచ్చిన వియత్నాం అధ్యక్షుడు టో లాం బుధవారం ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. తమ సంబంధాలను ఒక ఉన్నత సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి తీసుకువెళ్లేలా చర్చలు జరిపారు. ఇందులో భాగంగా 2030 నాటికి 25 బిలియన్ డాలర్ల వార్షిక వాణిజ్య లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, వియత్నాం అధ్య క్షుడు టో లామ్‌ల మధ్య ద్వైపాక్షిక చర్చల అనం తరం, డిజిటల్ చెల్లింపులు, అరుదైన ఖనిజాలు, ఔషధాలు, విద్య, బ్యాంకింగ్, సంస్కృతి వంటి పలు రంగాలలో ఇరుపక్షాల మధ్య మరింత లోతైన సహకారానికి వీలు కల్పించే 13 ఒప్పందాలపై ఇరుపక్షాలు సంతకాలు చేశాయి. ఈ ప్రాంతంలో చైనా ఆధిపత్య పోరు పెరుగుతున్న నేపథ్యంలో ఇండో-పసిఫిక్‌లోని పరిస్థితిపై మోడీ, లామ్ చర్చించారు. చట్టబద్ధమైన పాలన, శాంతి, స్థిరత్వం, శ్రేయస్సుకు తమ వంతు సహకారాన్ని కొనసాగించడానికి వారు అంగీకరించారు. దక్షిణ చైనా సముద్రంలో చైనా తన సైనికబలాన్ని పెంచుకుంటున్న విషయం కూడా ఇరుపక్షాల మధ్య జరిగిన ప్రతినిధి బృందం స్థాయి చర్చల్లో ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. అనంతరం ఏర్పాటు చేసిన సంయుక్త సమావేశంలో మోడీ ప్రసంగించారు. భారత్ అనుసరిస్తున్న 'యాక్ట్ ఈస్ట్' విధానంలో వియత్నాం కీలక దేశమని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. వియత్నాం సహకారంతో ఆసియాన్ దేశాలతో భారత్ సంబంధాలను మరింత విస్తరిస్తామని చెప్పారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, శ్రేయస్సు కోసం వియత్నాంతో కలిసి భారత్ పని చేస్తుందని తెలిపారు. పహల్గాం ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారతదేశం చేస్తున్న పోరాటంలో అండగా నిలిచినందుకు వియత్నాంకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక అనుసంధానతను పెంపొందించేందుకు రెండు దేశాల కేంద్ర బ్యాంకుల మధ్య సహకారాన్ని బలోపేతం చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు మోడీ వెల్లడించారు. ఇందులో భాగంగా యుపిఐ వ్యవస్థను వియత్నాం ఫాస్ట్ పేమెంట్ సిస్టమ్‌తో త్వరలో అనుసంధానం చేయనున్నట్లు ప్రధాని వివరించారు. గత దశాబ్దంలో భారత్-వియత్నాం మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం రెట్టింపు అయి 16 బిలియన్ డాలర్లకు చేరుకుందని, 2030 నాటికి దానిని 25 బిలియన్ డాలర్లకు పెంచడమే ప్రస్తుత లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రాబోయే కాలంలో ఇరు దేశాల మధ్య ఆర్థిక సంబంధాలు గణనీయంగా వృద్ధిచెందుతాయని మోడీ ఆశాభావం వ్యక్తంచేశారు. ఇరు దేశాల మధ్య భద్రత సహకారాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు వియత్నాం అధ్యక్షుడు టో లాం తెలిపారు.

# టివికెకు కాంగ్రెస్ మద్దతు

## రెండు మంత్రి పదవులు డిమాండ్

**చెన్నై, మే 6:** తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్య విజయం సాధించి, డిఎంకె, అన్నాడీఎంకెల ఆధిపత్యానికి గండికొట్టిన నటుడు విజయ్ పార్టీ తమిళగ వెట్రి కళగం(టీవీకే)కు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ నిర్ణయంతో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. టీవీకేకు మద్దతు ఇచ్చే అధికారాన్ని తమిళనాడు కాంగ్రెస్ కమిటీకి (టీఎన్‌సీసీ) అప్పగించినట్లు కాంగ్రెస్ ఎంపీ శశికాంత్ సెంథిల్ తెలిపారు. విజయ్ ప్రభుత్వంలో రెండు మంత్రి పదవులు ఆశిస్తున్నట్లు కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. ఎన్డీయే లేదా దాని మిత్రపక్షాలతో కలవకూడదనే షరతును కాంగ్రెస్ పెట్టింది. 234 స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీలో టీవీకే 108 సీట్లు గెలుచుకుంది. మెజారిటీకి కేవలం 10 సీట్ల దూరంలో నిలిచింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి ఉన్న 5 సీట్లతో వారి బలం 113కు చేరింది. త్వరలోనే గవర్నర్‌ను కలిసి మద్దతు లేఖను సమర్పించనున్నారు. దీంతో విజయ్ రేపటికల్లా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ తాజా నిర్ణయంతో దశాబ్దాలుగా కొనసాగుతున్న డీఎంకేకాంగ్రెస్ కూటమి విచ్ఛిన్నమైంది. ఈ పరిణామంపై డీఎంకే తీవ్రంగా స్పందించింది. ఇది వెన్నుపోటు అని డీఎంకే అధికార ప్రతినిధి ఎ. శరవణన్ ఆరోపించారు. తమ మద్దతు లేకుండా కాంగ్రెస్ ఆ ఐదు సీట్లు కూడా గెలిచేది కాదని ఆయన విమర్శించారు.

# హార్ముజ్‌లో ప్రాజెక్టు ఫ్రీడమ్ తాత్కాలిక నిలిపివేత

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడి

**వాషింగ్టన్, మే 6:** ఇరాన్‌తో చర్చల్లో పురోగతి సాధించామని, పాకిస్థాన్ వంటి దేశాల అభ్యర్థన మేరకు ప్రాజెక్టుఫ్రీడమ్‌ను నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. హార్మూజ్ జలసంధిలో తమ దళాల నేతృత్వంలో చేపట్టిన ప్రాజెక్ట్ ఫ్రీడమ్‌ను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆయన బుధవారం ప్రకటించారు. అయితే, ఇరాన్‌పై విధించిన దిగ్బంధనం మాత్రం పూర్తిస్థాయిలో కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ మేరకు ట్రంప్ సోషల్ మీడియాలో ఒక పోస్టుపెట్టారు. ఇరాన్‌తో తుది ఒప్పందం దిశగా గణనీయమైన పురోగతి సాధించాం. పాకిస్థాన్, ఇతర దేశాల అభ్యర్థన మేరకు ప్రాజెక్ట్ ఫ్రీడమ్ కింద నౌకల కదలికలను కొంతకాలం నిలిపివేయాలని నిర్ణయించాం. ఒప్పందం ఖరారవుతుందో లేదో చూసేందుకే ఈ విరామం అని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు వైట్‌హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడిన ట్రంప్, ఇటీవలి సైనిక చర్యల్లో ఇరాన్ నావికా, వైమానిక దళాలు పూర్తిగా దెబ్బతిన్నాయని వ్యాఖ్యానించారు. వారి సైనిక శక్తిని సర్వనాశనం చేశామని, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతోందని, అందుకే ఇరాన్ ఒప్పందం కోసం ముందుకు వస్తోందని ఆయన అన్నారు. ప్రపంచ వాణిజ్యానికి కీలకమైన హార్మూజ్ జలసంధి తమ నియంత్రణలోనే ఉందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ కూడా స్పష్టం చేశారు. ఇరాన్‌తో చర్చల ఫలితం వెలువడేంత వరకు ఈ తాత్కాలిక విరామం కొనసాగనుంది.

# సర్‌లో ఓటు తొలగించినా ఎమ్మెల్యేగా గెలుపు

## కోర్టుకెళ్లి ఓటుహక్కు తెచ్చుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే

**ఫరక్కా, మే 6:** ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితా నుంచి ఆయన పేరును తొలగించారు. కానీ ఆయన ఎమ్మెల్యేగా పోటీచేసి విజయం సాధించారు. అసలు ఓటు హక్కే లేని వ్యక్తి ఎమ్మెల్యేగా ఎలా పోటీచేశాడని అందరికీ ఆశ్చర్యం కలిగింది. ఎన్నికల ముందు పశ్చిమబెంగాల్ లోనూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరిగింది. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా మొతాబ్ షేక్ అనే వ్యక్తి పేరును తొలగించారు. కానీ చివరికి ఆయన ఎమ్మెల్యేగా పోటీచేసి నెగ్గారు. ఈ ఆసక్తికరమైన ఘటన ఫరక్కా నియోజకవర్గంలో చోటుచేసుకుంది. ఓటర్ల జాబితా నుంచి అధికారులు తన పేరును తొలగించడాన్ని సవాల్ చేస్తూ మొతాబ్ షేక్ సుప్రీంకోర్టు నియమించిన ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఎమ్మెల్యే నామినేషన్ల గడువు ముగియడానికి కొన్ని గంటల ముందు మొతాబ్ ఓటు హక్కును పునరుద్ధరిస్తూ ట్రైబ్యునల్ తీర్పు ఇచ్చింది. దాంతో ఆయన ఫరక్కా నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఎన్నికల సంఘం విడుదలచేసిన ఫలితాల్లో ఆయన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి సునీల్ చౌధరిపై ఆయన 8 వేలకుపైగా ఓట్ల తేడాతో గెలిచారు.

# స్టాలిన్‌ను కలిసిన రజనీకాంత్

## క్లిష్టసమయంలో పూర్తి అండగా ఉంటానని హామీ



**చెన్నై, మే 6:** తమిళనాడు రాజకీయాల్లో వేగంగా మారుతున్న పరిణామాల మధ్య నేడు సూపర్ స్టార్ రజనీకాంత్ మాజీ ముఖ్యమంత్రి ఎంకె. స్టాలిన్‌తో భేటీ అయినట్లు తెలుస్తుంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో తాను స్టాలిన్ వెంటే ఉంటానని, ఆయనకు పూర్తి స్థాయిలో అండగా నిలుస్తానని రజనీకాంత్ హామీ ఇచ్చినట్లు తెలుస్తుంది. కేవలం వ్యక్తిగత పలకరింపు కాకుండా, ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో స్టాలిన్‌కు ధైర్యం చెప్పడమే లక్ష్యంగా ఈ భేటీ జరిగినట్లు సమాచారం. మరోవైపు కాంగ్రెస్, ఇతర లెఫ్ట్ పార్టీలతో కలిసి టీవీకే అధినేత విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలుస్తుంది. గురువారం విజయ్ ప్రమాణస్వీకారం ఉండబోతున్నట్లు సమాచారం.

# యుఎస్ నౌకాదళం కట్టడికోసం రంగంలోకి ఇరాన్ కామికేజ్ డాల్ఫిన్లు

**టెహ్రాన్, మే 6:** హార్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలకు ఇరాన్ మైన్లతో అంతరాయం కలిగించవచ్చన్న ఆందోళనల మధ్య, అమెరికా నౌకాదళాన్ని ఎదుర్కొనేందుకు టెహ్రాన్ కామికేజ్ డాల్ఫిన్లను రంగంలోకి దించనుందంటూ వస్తున్న వార్తలపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ ఊహాగానాలపై అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ స్పందించారు. ఇరాన్ వద్ద అటువంటి డాల్ఫిన్ సైన్యం లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే, అమెరికా వద్ద ఉన్నాయా అనే ప్రశ్నకు మాత్రం సమాధానం దాటవేశారు. మా వద్ద కామికేజ్ డాల్ఫిన్లు ఉన్నాయో లేదో నేను ధ్రువీకరించలేను. అలా అని ఖండించలేను. కానీ, ఇరాన్ వద్ద మాత్రం అవి లేవని కచ్చితంగా చెప్పగలనని మీడియా సమావేశంలో అన్నారు. అమెరికా యుద్ధ నౌకలపై దాడి చేసేందుకు ఇరాన్ మైన్లు మోసుకెళ్లే డాల్ఫిన్లను ఉపయోగించవచ్చని ఒక వార్తాకథనం వచ్చింది. మరోవైపు అమెరికా నౌకాదళం దశాబ్దాలుగా డాల్ఫిన్లను సైనిక అవసరాలకు వినియోగిస్తోంది. యూఎస్ నేవీకి చెందిన "మెరైన్ మమ్మల్ ప్రోగ్రామ్" కింద బాటిల్‌నోస్ డాల్ఫిన్లు, కాలిఫోర్నియా సీ లయన్‌లకు శిక్షణ ఇస్తున్నారు. ఇవి ఇరాన్ వాడొచ్చని ప్రచారంలో ఉన్న "కామికేజ్ డాల్ఫిన్ల" వంటివి కావు. అమెరికా డాల్ఫిన్లు కేవలం సముద్ర గర్భంలో మైన్లను గుర్తించి, వాటి లొకేషన్‌ను మార్క్ చేస్తాయేకానీ ఆత్మాహుతి దాడులు చేసి ప్రాణాలు త్యాగం చేయవు. డాల్ఫిన్ల సోనార్ వ్యవస్థ ముందు సైన్స్‌కు తెలిసిన ఏ టెక్నాలజీ సరిపోదు. నీటి అడుగున పనిచేసే డ్రోన్‌లు కూడా వీటికి సాటిరావని ఈ ప్రోగ్రామ్ వెబ్‌సైట్ పేర్కొంది.

గతంలో రష్యా తమ నౌకాశ్రయాల భద్రతకు డాల్ఫిన్లను వాడింది. 2000 సంవత్సరంలో ఇరాన్ కూడా కొన్ని డాల్ఫిన్లను కొను గోలు చేసింది. అవి ఇప్పుడు వయసు పైబడటం వల్ల ఉపయోగంలో ఉండే అవకాశం లేదని, ప్రస్తుతం టెహ్రాన్ వద్ద క్రియాశీల డాల్ఫిన్ ప్రోగ్రామ్ ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లేవని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతానికి హార్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నాల్లో అమెరికా డాల్ఫిన్లను ఉపయోగించడంలేదని అమెరికా మీడియా పేర్కొంది.

# ఐప్యాక్‌కు కటీఫ్ చెప్పిన సమాజ్‌వాది చీఫ్ అఖిలేష్



**లక్నో, మే 6:** తమిళనాడులో డీఎంకే కూటమి, పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీలకు ఐప్యాక్ పనిచేసినప్పటికీ ఓటమి పాలయ్యాయి. డిఎంకె స్టాలిన్ ఐప్యాక్‌ప్రతినిదులతో చర్చలుజరిపారు. అలాగే ఐప్యాక్ బెంగాల్ ఎన్నికల్లో టిఎంసికి పనిచేయలేదని చెప్పినప్పటికీ తెరవెనుక వ్యూహాలునడిచాయని ప్రచారం. అయితే ఓటమి తర్వాత రెండు రోజులకే ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ కీలక నిర్ణయం ప్రకటించారు. ఐప్యాక్‌తో సంబంధాలు తెంచుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఇందుకు నిధుల కొరత కారణమని ఆయన తెలిపారు. వచ్చే సంవత్సరం ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఐప్యాక్‌తో గత సంవత్సరం ఒప్పందం కుదుర్చుకున్నామని అఖిలేశ్ యాదవ్ తెలిపారు. ఐప్యాక్ టీమ్ తమతో కొన్ని నెలలు పని చేసిందని, కానీ నిధుల కొరత కారణంగా దానిని కొనసాగించలేకపోతున్నామని వెల్లడించారు. బెంగాల్‌లో టీఎంసీ, తమిళనాడులో డీఎంకే ఓటమి నేపథ్యంలో ఈ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఐప్యాక్ ఒప్పందాన్ని ఎందుకు రద్దు చేశారని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించారు. మా వద్ద నిధులు లేవు. మీరు మాకు నిధులు ఇస్తే మరో కంపెనీని ఎన్నికల కోసం నియమించుకుంటాయని అఖిలేష్ సరదాగా అన్నారు. కానీ, ఐప్యాక్ పని చేసిన రెండు పార్టీలు ఓడిపోయిన అనంతరం అఖిలేష్ యాదవ్ నుంచి ఈ ప్రకటన రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. పశ్చిమ బెంగాల్ ఎన్నికల తీరును అఖిలేష్ యాదవ్ ప్రశ్నించారు. దీనిని సుప్రీంకోర్టు వెంటనే సుమోటోగా స్వీకరించాలని కోరారు. ఓట్ల లెక్కింపు వీడియో రికార్డింగును ప్రజలకు అందుబాటులో ఉంచాలని అన్నారు. బెంగాల్‌లో చోటు చేసుకున్న పరిణామాలు వచ్చే సంవత్సరం ఎన్నికలు జరగనున్న ఉత్తరప్రదేశ్‌లో పునరావృతమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

# రాహుల్ గాంధీ పిఏగా పలువురికి టోపీ!

## కోట్లు వసూలుచేసిన పంజాబ్ వ్యక్తి కటకటాల్లోకి

**డెహ్రాడూన్, మే 6:** కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వ్యక్తిగత కార్యదర్శి పేరుతో ఒక వ్యక్తి పలువురు రాజకీయ నేతలను మోసగించాడు. పార్టీ పదవులు, టికెట్ల పేరుతో కోట్లలో డబ్బులు వసూలు చేశాడు. ఒకరి ఫిర్యాదుతో దర్యాప్తు చేసిన పోలీసులు చివరకు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. పంజాబ్‌లోని అమృత్‌సర్‌కు చెందిన గౌరవ్ కుమార్‌ను నిందితుడిగా గుర్తించారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ వ్యక్తిగత కార్యదర్శి కనీష్ సింగ్ పేరుతో ట్రూకాలర్‌లో నకిలీ ప్రొఫైల్‌ను అతడు క్రియేట్ చేశాడు. రాజకీయ వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ ద్వారా రాజకీయ నేతల సమాచారం సేకరించాడు. కాంగ్రెస్ పార్టీలో పదవులు, పార్టీ టికెట్లు ఆశించే వారిని లక్ష్యంగా చేసుకున్నాడు. ఉత్తరాఖండ్‌కు చెందిన కాంగ్రెస్ నాయకురాలు భావనా పాండేను, కనీష్ సింగ్ పేరుతో గౌరవ్ కుమార్ సంప్రదించాడు. పార్టీలో ఉన్నత పదవి ఇప్పిస్తానని నమ్మించాడు. ఖాన్ ప్రాంతంలోని ఆమె నివాసానికి తన అనుచరుడిని పంపాడు. భావనా పాండే నుంచి రూ.25 లక్షలు వసూలు చేశాడు. ఆ తర్వాత మొబైల్ ఫోన్ స్విచ్చాఫ్ చేయడంతో అనుమానించిన ఆమె తాను మోసపోయినట్లు గ్రహించి డెహ్రాడూన్‌లోని రాజ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

మరోవైపు సీసీటీవీ ఫుటేజ్‌లతోపాటు నిందితుడు గౌరవ్ కుమార్ కదలికలు, అతడి మొబైల్ ఫోన్‌పై పోలీసులు నిఘా పెట్టారు. అతడి అరెస్ట్ కోసం 'ఆపరేషన్ ప్రహార్ చేపట్టారు. ఎన్నికల్లో టికెట్ పేరుతో మరో కాంగ్రెస్ నేతను మోసగించి డబ్బు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్న గౌరవ్ కుమార్‌ను డెహ్రాడూన్‌లోని ఒక మాల్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే గౌరవ్ కుమార్‌ను పోలీసులు ప్రశ్నించగా షాకింగ్ విషయాలు తెలిశాయి. కాంగ్రెస్‌లో పార్టీ పదవులు, టికెట్లు ఆశించే వారిని లక్ష్యంగా చేసుకుని పెద్ద అంతర్రాష్ట్ర రాకెట్‌ను అతడు నిర్వహిస్తున్నట్లు బయటపడింది.

# పంజాబ్‌లో రెండుచోట్ల పేలుళ్లు

**అమృత్‌సర్, మే 6:** పంజాబ్‌లో రాత్రివేళల్లో రెండుచోట్ల జరిగిన పేలుళ్ల ఘటనలు భయభ్రాంతులకు గురిచేసాయి. జలంధర్‌లో తొలుత బీఎస్ఎఫ్ ప్రధానకార్యాలయం వద్ద బ్లాస్ట్ జరిగింది. ఆ తర్వాత అర్థరాత్రి అమృత్‌సర్‌లో మరో పేలుడు ఘటన నమోదు అయ్యింది. ఖాసా రోడ్డులో ఉన్న ఆర్మీ కంటోన్మెంట్ ఏరియా సరిహద్దు గోడ వద్ద పేలుడు జరిగింది. గోడపై పెట్టిన ఓ షీట్ కిందపడిపోయింది.దేని వల్ల ఆ బ్లాస్ట్ జరిగిందో ఇంకా తెలియరాలేదు. కంటోన్మెంట్ ప్రాంతంలో స్వల్ప స్థాయి తీవ్రతతో పేలుడు జరిగిందని అమృత్‌సర్ రూరల్ ఎస్పీ సోహెల్ ఖాసిమ్ మీర్ తెలిపారు. రాత్రి 11.15 నిమిషాల సమయంలో భారీ శబ్దం వచ్చినట్లు తమకు సమాచారం వచ్చిందని, దీంతో హుటాహుటిన ఆ ప్రదేశానికి పోలీసు బృందాలు వెళ్లినట్లు ఆయన తెలిపారు. బౌండరీ వాల్ మీద ఉన్న ఓ షీట్ కిందపడిపోయినట్లు గుర్తించామన్నారు. క్విక్ రెస్పాన్స్ టీమ్స్, ఫోరెన్సిక్ నిపుణులు, బాంబు నిర్వీర్య దళాలు ఆ ప్రాంతానికి చేరుకున్నాయి. ఆర్మీ, బీఎస్ఎఫ్ బలగాలు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టాయి. జలంధర్‌లోని బీఎస్ఎఫ్ హెడ్‌క్వార్టర్స్ దగ్గర తొలి పేలుడు ఘటన జరిగింది. రాత్రి 8 గంటల సమయంలో బీఎస్ఎఫ్ కార్యాలయం సమీపంలో పార్క్ చేసిన స్కూటర్ పేలింది. తొలుత ఆ స్కూటర్‌కు మంటలు అంటుకున్నాయి. ఆ తర్వాత అది పేలింది. సుమారు 300 మీటర్ల దూరం వరకు దాని ప్రభావం కనిపించింది.

# సిఎం పదవికి హిమంత బిశ్వశర్మ రాజీనామా

## మే 11 తర్వాత ప్రమాణస్వీకారం

**గువాహతి, మే 6:** అసోం రాజకీయాల్లో కొత్త ప్రభుత్వం కొలువుదీరేందుకు అడుగుపడింది. ముఖ్యమంత్రి హిమాంత బిశ్వశర్మ తన సీఎం పదవికి రాజీనామా చేశారు. అసోం అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ తన కేబినెట్ సహచరులతో కలిసి గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్యను కలిశారు. తన రాజీనామా లేఖను గవర్నర్‌కు అందజేయగా ఆయన దానిని ఆమోదించారు. అయితే నూతన ప్రభుత్వం కొలువుదీరేదాకా తాత్కాలిక ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించాలని గవర్నర్ ఆయనను కోరారు. మొత్తం 126 స్థానాలున్న అసోం అసెంబ్లీలో బిజెపి కూటమి ఏకంగా 102 స్థానాలను కైవసం చేసుకుని రికార్డు సృష్టించింది. రాజీనామా అనంతరం లోక్‌భవన్ వెలుపల మీడియాతో మాట్లాడిన హిమాంత బిశ్వశర్మ, ఈ చారిత్రాత్మక విజయం తర్వాత కొత్త ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమం మే 11 తర్వాత ఉంటుందని వెల్లడించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ప్రధాని మోడీని ఆహ్వానించినట్లు తెలిపారు. కేంద్ర పరిశీలకుల సమక్షంలో త్వరలోనే జరగబోయే బిజెపి శాసనసభపక్ష సమావేశంలో కొత్త ముఖ్యమంత్రిని అధికారికంగా ఎంపిక చేయనున్నారు. అసోంలో వరుసగా మూడోసారి బిజెపి అధికారాన్ని చేపట్టబోతుండటంతో అటు పార్టీ వర్గాల్లో, ఇటు ప్రజల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

# టిఎంసి కార్యాలయాన్ని కూల్చివేసిన బిజెపి కేడర్

**కోల్‌కత్తా, మే 6:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. రాత్రి వేళల్లో సెంట్రల్ కోల్‌కతాలోని చారిత్రక హాగ్ మార్కెట్ (న్యూ మార్కెట్) సమీపంలో కొందరు వ్యక్తులు బుల్డోజర్‌తో ఓ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ ఘటనతో వ్యాపారులు తీవ్ర భయాందోళనకు గురై దుకాణాలు మూసివేసి అక్కడి నుంచి పారిపోయారు. కూల్చివేతకు గురైన భవనం తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) యూనియన్ కార్యాలయంగా ప్రాథమికంగా గుర్తించారు. ఈ ఘటనపై టీఎంసీ తీవ్రంగా స్పందించింది. ఇది బీజేపీ మద్దతుదారుల పనేనని, వారి గూండాయిజమని ఆరోపించింది. టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా, సీనియర్ నేత డెరెక్ ఓబ్రెయిన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ ఇది బీజేపీ విజయ వేడుకల్లో భాగమని, బెంగాల్‌లో వారి పరివర్తన్ ఇదేనంటూ తీవ్రంగా విమర్శించారు. పోలీసుల అనుమతితోనే ఈకూల్చివేత జరిగిందని ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలను స్థానిక నివాసితులు, కొందరు వ్యాపారులు తోసిపుచ్చారు. కూల్చివేసిన నిర్మాణం అక్రమమైనదని వారు తెలిపారు. ఓ దుకాణదారుడి నుంచి బలవంతంగా స్థలాన్ని లాక్కుని, అక్కడ యూనియన్ ఆఫీసు కట్టారని వారు చెబుతున్నారు. ఘటన గురించి తెలియగానే పోలీసులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. న్యూ మార్కెట్ పరిసరాల్లో భద్రతను కట్టుదిట్టం చేసి, పెట్రోలింగ్‌ను ముమ్మరం చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాల నేపథ్యంలో చోటుచేసుకున్న ఈ ఘటనతో, రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

# టివికె ఎమ్మెల్యేగా ఐప్యాక్ టీమ్ సభ్యురాలు కీర్తనా సంపత్

**చెన్నై, మే 6:** రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్థాపించిన ఐపాక్ బృందంలో పనిచేసిన అనుభవంతో తన నియోజకవర్గంలో తెలుగులో ప్రసంగించి మరీ ఓటర్ల మనసులు గెలుచుకుని ఆయువతి గెలిచింది. దవిరుద్‌నగర్ జిల్లా శివకాశి నియోజకవర్గ నూతన ఎమ్మెల్యే కీర్తనా సంపత్ గెలుపు అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. కీర్తనా సంపత్ ప్రస్థానం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. పాండిచ్చేరి యూనివర్సిటీలో ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్ పూర్తి చేసినఆమె, డేటా అనలిస్ట్‌గా తన కెరీర్‌ను ప్రారంభించారు. తన ప్రతిభతో దేశంలోనే ప్రముఖ రాజకీయ వ్యూహకర్తగా పేరుగాంచిన ప్రశాంత్ కిశోర్ (ఐప్యాక్) బృందంలో చేరారు. 2021 తమిళనాడు ఎన్నికల్లో డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ గెలుపు కోసం కూడా పనిచేశారు. ఆ తర్వాత హైదరాబాద్ కేంద్రంగా టీడీపీ సోషల్ మీడియా విభాగానికి ఆమె నాయకత్వం వహించారు. దేశవ్యాప్తంగా ఎందరోనేతల గెలుపుకోసం వ్యూహాలు రచించిన కీర్తనను తన సొంత ప్రాంతంలోని సమస్యలు తీవ్రంగా ఆలో చింపజేశాయి. తాగునీరు, సరైన రోడ్లు, వైద్య సదుపాయాలు వంటి కనీస మౌలిక వసతులు లేకపోవడం, ఉన్నత చదువులు చదివిన యువత ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లడం లేదా స్థానికంగా టాక్సీ డ్రైవర్లుగా మిగిలిపోవడం వంటి అంశాలు ఆమెను రాజకీయాల వైపు నడిపించాయి.

7-5Pg6exHMNWJQETCL.qxd:7-5Pg6exHMNWJQETCL.qxd 1/1/02 7:15 AM Page 1



# పోలేరమ్మ జాతరలో సంగీత దర్శకుడు దేవిశ్రీ సందడి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే 6 ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలం వెదురుపాక గ్రామంలో కొలువై ఉన్న పోలేరమ్మ తల్లి జాతరలో ప్రముఖ సంగీత దర్శకుడు, రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సందడి చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాత్రి జాగరణ ఘనంగా నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే కరుణామయి పోలేరమ్మ తల్లిగా పిలువబడే ఈ జాతరలో గరగ నృత్యాలు, శక్తి వేషాలు, బుట్ట బొమ్మలు, బ్యాండ్ మేళాలు, గారడి నృత్యాలతో ఘనంగా జాతర సాగింది. మంగళవారం తీర్థం జరిపారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి పోలేరమ్మ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు దేవిశ్రీప్రసాద్ సొంత గ్రామమైన వెదురుపాక గ్రామానికి చేరుకుని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వివిధ సాంస్కృతి కార్యక్రమాలతో నృత్యాలను చేస్తూ ప్రజలను ఆనందింప చేశారు. దేవిశ్రీప్రసాద్ చూపరులు ముగ్ధులైయ్యారు. పోలేరమ్మమ్మ వారికి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. స్థానిక అంగర గుడి వద్ద ఏర్పాటుచేసిన పాక్షి క ఆలయమును భక్తులు దర్శించి అమ్మవారికి చలివిడి పానకాలతో నివేదన చేశారు. అనంతరం మేళ తాళాలతో మహాలక్షి ్మ అమ్మవారిని సాగనంపి, పోలేరమ్మ వారికి తీర్థ మహోత్సవాన్ని నిర్వహించారు. పోలీసులు ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పారిశ్రామిక ప్రగతికి చేయూత

## ఎస్‌పిడిసిఎల్ చొరవపై వినియోగదారుల హర్షం



**తిరుపతి, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌పిడిసిఎల్ పరిధిలో పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా ఎస్‌పిడిసిఎల్ తీసుకున్న నిర్ణయాన్ని పలువురు వినియోగదారులు హర్షించారు. పారిశ్రామిక విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి బుధవారం వినియోగదారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంస్థ పరిధిలోని 9 జిల్లాల పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ సమస్యల పరిష్కారానికి వ్యయ ప్రయాసలతో తిరుపతికి రావాల్సిన అవసరం లేకుండానే ప్రతినెలా మొదటి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమస్యలను పరిష్కరించుకునేందుకు ఎపి ఎస్‌పిడిసిఎల్ అవకాశం కల్పిస్తోంది. ఎపి ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి మొట్టమొదటగా బుధవారం ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల నుంచి 16 మంది పారిశ్రామిక వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రైల్వేస్ ప్రతినిధి జానకి రామ్ మాట్లాడుతూ విద్యుత్ బిల్లును సవరించాలని కోరారు. ఈ అంశంపై స్పందించిన అధికారులు విద్యుత్ బిల్లును వెంటనే సవరించి, రివైజ్డ్ బిల్లును జారీ చేశారు. అనంతరం ఆల్ స్టమ్ ప్రతినిధి మాట్లాడుతూ నిర్వహణ పనుల్లో భాగంగా విద్యుత్ అంతరాయాలను ముందుగానే తెలియజేస్తే, అందుకగుణంగా తమ కంపెనీలో నిర్వహణా పనుల్ని పూర్తి చేసుకుంటామని తెలియజేశారు. కోబాల్కో ప్రతినిధి మాట్లాడుతూ తమ సంస్థలో ఉన్న విద్యుత్ సర్వీసులన్నింటినీ ఒకే సర్వీసు కిందకు తీసుకురావాలని కోరారు. రియల్ మీ ప్రతినిధి మాట్లాడుతూ తమ కంపెనీలో విద్యుత్ లోడ్ తగ్గింపునకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ పారిశ్రా మిక విద్యుత్ సమస్యలను పరిష్కరిం చేందుకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని సంస్థ అధికారులు, సిబ్బందికి సూచించా మన్నారు. పరిశ్రమలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయడం ద్వారా పారిశ్రామిక ప్రగతికి తమవంతు చేయూతను అందించేందుకు ఎపి ఎస్‌పిడిసిఎల్ కృషి చేస్తోందని వివరించారు. అనంతరం పలువురు వినియోగ దారులు మాట్లాడుతూ పారిశ్రామిక విద్యుత్ సమస్యల్లో కొన్నింటిని అప్పటికప్పుడు పరిష్కరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (టెక్నికల్ హెచ్‌ఆర్‌డి) కె.గురవయ్య, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు యం.ఉమాపతి, ఎం.మురళి కుమార్, కె.సంపత్ కుమార్, జనరల్ మేనేజర్లు జగదీష్, రాజశేఖర్ రెడ్డి, సురేంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

# కామాంధుడికి అరగుండు. చెప్పుల దండ



**కర్నూలు, మే 6 ప్రభాతవార్త:** వివాహిత పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కామాంధుడికి బంధువులు దేహశుద్ధి చేసి అరగుండు కొట్టించి.. చెప్పుల దండ వేశారు. గ్రామంలో నడిపిస్తూ తీవ్రస్థాయిలో దూషించారు. కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికెర గ్రామానికి చెందిన రాజశేఖర్ జులాయిగా తిరుగుతుంటాడు. ఈ క్రమంలో మంగళవారం ఒక మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆ వివాహిత భర్త ఊర్లో లేకపోవడంతో ఆమెకు ఫోన్ చేసి నీచంగా మాట్లాడాడు. ఆ విషయం వివాహిత బంధువులకు చెప్పడంతో వారు అప్పటికప్పుడు అతని పట్టుకొచ్చి తీవ్రస్థాయిలో దేహశుద్ధి చేశారు. ఇంకోసారి అలా చేయవద్దు అంటూ వార్నింగ్ ఇచ్చారు. మళ్లీ బుధవారం ఉదయం పిలిపించి అర గుండు గీసి, మెడలో చెప్పుల దండ వేసి ఊరంతా తిప్పారు. గ్రామస్తులు అతనిని అసహ్యంగా చూస్తూ బుద్ధి మాటలు చెప్పారు. ఈ అవమానంతో సదరు యువకుడి కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు.

# మామిడి రైతు కన్నీటి పర్యంతం

## రాలిన మామిడికి దక్కని గిట్టుబాటు ధర

**చిత్తూరు, మే 6 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా వ్యాప్తంగా మంగళవారం ప్రకృతి విలయ తాండవం చేయడంతో మామిడి రైతు కన్నీటి పర్యంతం అయ్యాడు. మరో పదిహేను రోజుల్లో మామిడి సీజన్ ప్రారంభం కానుండటంతో మామిడి తోటలో సాగు అయిన మామిడి పంటకు సరైన గిట్టుబాటు ధర లభిస్తుందని ఆశించి గత మూడు నెలలుగా రైతు కంటికి రెప్పలా కాపాడుకుంటున్న మామిడి పంట మంగళవారం ఒక్కసారిగా ప్రకృతి ప్రకోపించడంతో పెద్ద ఎత్తున నేలపాలైంది. ఈ సీజన్‌లో సాగు అయిన మామిడి పంటలో సుమారు 30 శాతం పంట మంగళవారం ఒక్కరోజే వీచిన పెను గాలులకు నేలమట్టం అయ్యింది. మామిడి తోటల్లో చెట్ల కింద బుధవారం తెల్లవారుజాము వెళ్ళి చూసిన రైతులకు భారీగా మామిడి కాయలు నేలపై పడి కన్పించాయి. మరో పదిహేను రోజులు పంటను కాపాడుకుని వుంటే ఎదో ఒక గిట్టుబాటు ధర లభించి వుంటుందని భావించిన రైతులు పెను గాలులకు నేలమట్టం అయిన మామిడి కాయలను ఏరిపించడానికి కూలీలను పెట్టి అక్కడి నుండి ట్రాక్టర్లలో వేసుకుని తమ పరిధిలోని మార్కెట్ యార్డులకు వెళితే అక్కడ వ్యాపారులు మామిడి రైతులకు దిమ్మ తిరిగే షాక్ ఇచ్చారు. ఒక కేజీ మామిడి రూ.2కు కొనుగోలు చేస్తామని, అది సైతం మంచి కాయలను గ్రేడింగ్ చేసి కొనుగోలు చేస్తామని, మిగిలిన మామిడి కాయలు ఒక కేజీ రూ.1కు కొనుగోలు చేస్తామని చెప్పడంతో రైతులకు దిమ్మతిరిగింది. వీచిన పెను గాలులకు నేలమట్టం అయిన మామిడి కాయలను తోటల్లో అలాగే వదలి వేసి వుంటే తమకు ఎలాంటి నష్టం వుండేది కాదని, కూలీలను పెట్టించి తోటల్లో కాయలను ఏరిపించి అక్కడి నుండి ట్రాక్టర్ బాడుగకు తీసుకుని మార్కెట్ కమిటీకి రావడంతో మామిడి కాయలు విక్రయిస్తే వచ్చే డబ్బు కన్నా తమ జేబుల నుండి డబ్బులు పోతుండటంతో రైతుకు తలబొప్పి కట్టింది. జిల్లాలో మంగళవారం తవణంపల్లి, ఐరాల, యాదమరి, బంగారుపాళ్యం, వి.కోట, పలమనేరు, పూతలపట్టు, పెనుమూరు, కార్వేటినగరం, జిడినెల్లూరు మండలాల పరిధిలో భారీగా పెనుగాలులు వీచాయి. ఈ పెనుగాలులతో వందలాది ఎకరాల్లో మామిడి తోటల్లో మామిడి కాయలు నేలమట్టం అయ్యాయి. మామిడి పంటపై భారీ ఆశలు పెట్టుకున్న మామిడి రైతులకు పెట్టిన పెట్టుబడి సైతం తిరిగి రాని పరిస్థితి నెలకొనడంతో ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా వుంది. ప్రభుత్వం సత్వరం ఎన్యుమరేషన్ నిర్వహించి మామిడి రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది. అలాగే గాలి వానకు నేల రాలిన మామిడి కాయలకు ప్రభుత్వమే మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాల్సి వుంది.



# ఘరానా మోసగాడు అరెస్టు

- ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటకలోనూ కేసులు
- సెల్‌టవర్ ద్వారా నిందితుడిని గుర్తింపు
- అదుపులోకి తీసుకున్న విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు

**విజయవాడ, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగాలు, ఉపాధి కల్పన పెళ్లి, ప్రేమ పేరుతో తెలుగు రాష్ట్రాలు, బెంగళూరులో పలువురు యువతుల నుంచి డబ్బులు తీసుకుని మోసం చేస్తున్న పూనాటి శ్రీనివాస్ కిరణ్ బాబు ను విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు ఇంచుమించు గత పదేళ్ళగా నేరాలకు పాల్పడుతున్నారు. విజయవాడ పోలీ సులు అతన్ని విచారించిన అనంతరం సంబం ధిత చట్టాన్ని అనుసరించి నోటీసులు ఇచ్చి పంపించారు. పోలీసుల విచారణలో పూనాటి శ్రీనివాస్ కిరణ్‌బాబు తన నేరాలను అంగీకరించాడు.

ప్రకాశం జిల్లా అద్దంకి మండలం కొటికలపూడికి చెందిన పూనాటి శ్రీనివాస్ కిరణ్ బాబు ఎంసిఏ చదివాడు. అనంతరం హైదరా బాద్ వెళ్లి అక్కడ పలు సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనిచేశాడు. ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలోని మానవ వనరుల విభాగంలో పనిచేసే సమయంలో పరిచయమైన యువతిని మభ్యపెట్టాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. వ్యాపారం నిమిత్తం ఆమె నుంచి రూ.27 లక్షలు తీసుకున్నాడు. ఇలా మోసాల ద్వారా వచ్చిన సొమ్మును క్రికెట్ బెట్టింగ్, తాగుడు కోసం వెచ్చించేవాడు. సొమ్మును నేరుగా తీసుకోకుండా క్రికెట్ బెట్టింగ్ యాప్‌లకే బదిలీ చేయించేవాడు. కోడ్ ల్యాబ్ ఇంటర్నేషనల్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీలో హెచ్‌ఆర్ విభాగంలో పనిచేసిన కాలంలో ఇంటర్వ్యూలకు వచ్చే అభ్యర్థుల నుంచి డబ్బులు తీసుకుని 15 మందికి ఉద్యోగాలు ఇచ్చాడు. అసలు విషయం బయటపడడంతో వీరు హైదరాబాద్‌లోని మాదాపూర్, ఖమ్మం రెండో పట్టణ స్టేషన్‌లో ఫిర్యాదులు చేశారు. హైదరాబాద్‌లో ఉద్యోగం నుంచి తొలగించిన అనంతరం విశాఖపట్నంకు మకాం మార్చాడు. టెక్‌టన్ స్టఫింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో హెచ్‌ఆర్ మేనేజర్‌గా చేరాడు. సంస్థకు తెలియకుండా ఉద్యోగం కోసం వచ్చిన ఓ యువతి నుంచి రూ.లక్ష వసూలు చేశాడు. 2020లో మ్యాట్రి మోనీ, డేటింగ్ సైట్లలో ఎకౌంట్ తెరిచి మోసాలు చేయడం ప్రారంభించాడు. బెంగళూరు లో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని పరిచయం చేసుకుని పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. రూ.44.45 లక్షలు డబ్బులు తీసుకున్నాడు. వారి వద్ద డబ్బులు లేకపోతే రుణాలకు దరఖాస్తు చేయించి మరీ తీసుకునేవాడు. రెండు రాష్ట్రాల్లోని హైదరాబాద్, ఖమ్మం, విజయవాడ, చిత్తూరు, విశాఖపట్నం, బెంగళూరు, తదితర చోట్ల 10కి పైగా కేసులు ఉన్నాయి. రూ.2 కోట్లకు పైగా తీసుకుని మోసాలకు పాల్పడ్డాడు. ఇంకా చాలా మోసాల్లో బాధితులు ఫిర్యాదు చేయకపోవడంతో కేసులు నమోదు కాలేదు. దాంతో నిందితుడు తన నేరాలను కొనసాగించాడు. ఈ క్రమంలోనే విజయవాడకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు ఫోన్ చేసి ఎస్‌ఎపి సర్టిఫికేషన్ పేరుతో మోసం చేసేందుకు ప్రయత్నించాడు. దీనిని ఆ యువతి తిరస్కరించడంతో వివిధ నెంబర్ల నుంచి ఫోన్లు, మెసేజ్‌లు పెడుతూ అసభ్యకరంగా మాట్లాడాడు. దీనిపై సైబర్ క్రైమ్‌లో కేసు నమోదు అయింది. ఆ ఫోన్ నెంబర్ల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. సిమ్‌లను కాకినాడలో యాక్టివేట్ చేసినట్లు తేలింది. అక్కడకు వెళ్లి సిమ్‌ల విక్రేతను విచారించగా, నిందితుడి ఆనవాళ్లు దొరకడంతో ప్రస్తుతం ఉపయోగిస్తున్న సిమ్ తాలూకూ టవర్ లోకేషన్ ద్వారా విజయ వాడలో అరెస్ట్ చేశారు.

నిందితుడి నుంచి ఆరు సిమ్‌లు, నాలుగు మొబైళ్లను స్వాధీనం చేసుకున్నారు. హోల్‌సేల్‌గా సిమ్‌లు విక్రయిస్తుం టానని చెప్పి విజయవాడలోని ఓ దుకాణంలో శ్రీనివాస్ కిరణ్ పెద్ద ఎత్తున సిమ్‌లు కొనుగోలు చేసేవాడు. ఒక్కో విడతలో 10 చొప్పున తీసుకునేవాడు. సిమ్‌ను తన మొబైల్‌లో వేసుకుని యాక్టివేట్ చేయడు. సిమ్‌ను ఫొటో తీసి దానిని కాకినాడలోని వ్యక్తికి పంపించేవాడు. అతను యాక్టివేట్ చేసిన తర్వాత మొబైల్‌లో వేసుకుని ఉపయోగించేవాడు. ప్రతి మోసానికి కొత్త మొబైల్ ఉపయోగించేవాడు. మొబైల్ కూడా తన పేరున కొనుగోలు చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటాడు.



# ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ఐచర్ వ్యాన్

## ఐదుగురికి గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం

**చంద్రగిరి, మే 6 ప్రభాతవార్త:** ముంగిలిపట్టు సమీపంలో బుధవారం వేకువజామున రోడ్డు జరిగింది. పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి ముంగిళిపట్టు బ్రిడ్జి సమీపంలో ముందు వెళ్తున ్న ట్రాక్టర్‌ను వెనుక వస్తున్న ఐచర్ వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న 9 మంది కూలీలలో 5 మందికి గాయాలయ్యాయి. దామలచెరువు నుండి తిరుపతికి మామిడి కాయలు కోసేందుకు 9 మంది కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ బెంగుళూరు నుండి భువనేశ్వర్ వెళుతున్న ఐచర్ వ్యాన్ వెనుక నుండి వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న దామలచెరువు గ్రామస్థులు గిరి, శోభ, గోపి, మంజు, చంద్రశేఖర్ గాయాలపాలయ్యారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా వున్నట్లు తెలిసింది. ఎస్ఐ ప్రవళిక కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పారిశుద్ధ్య కార్మికులను గౌరవించటం అందరి బాధ్యత



**విజయవాడ, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** పారిశుద్ధ్య కార్మికులను గౌరవించటం అందరి బాధ్యత అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) వ్యాఖ్యానించారు. విజయవాడ నగర పారిశుద్ధ్య కార్మికులకు కృతజ్ఞతలు యునైటెడ్ తెలుగు కిచెన్స్ ప్రత్యేక విందునే ఏర్పాటు చేసి గౌరవించింది. వారికి ఉపయుక్త కరమని వస్తువులు అందజేసారు. నగరంలోని యూటీకేలో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎంపీ కేశినేని చిన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందిని గౌరవించిన యునైటెడ్ తెలుగు కిచెన్ హోటల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన తెలుగు వంటకాలను వడ్డించారు. యూటీకే ప్రారంభం నుంచి జనాదరణ పొందిన రుచులతో ఈ విందు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజయవాడ లో కౌశిక్ కోగంటి, తేజి పిన్నమనేని స్థాపించిన యూటీకే మన భాష మన భోజనం అనే భావనతో తెలుగు వంటకాల ప్రత్యేకతను నిలబెట్టే లక్ష్యంతో ప్రారంభమైంది.

నగరంలోని విశాలమైన ప్రధాన కేంద్రం నుంచి ప్రారంభమైన ఈ సంస్థ. ప్రస్తుతం హైదరాబాద్ బెంగుళూరు నగరాలకు విస్తరించి, తెలుగు ఆహార సంస్కృతిని విస్తృత స్థాయిలో పరిచయం చేస్తోంది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ఎంపీ కేసినేని శివనాథ్, నూర్ భాషా సంఘం ఛైర్మన్ నాగుల్ మీరా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ పోతుల బాలకోటయ్య విజయ డైరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, నాగవంశం కార్పొరేషన్ ఛైర్మన్ ఎరబోతు రమణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీపతి, తదితరులు కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు.

# అమ్మాద్ బాబుపై ఆరోపణలు నిజం కాదు

## - సిఎస్‌కు వాణిజ్య పన్నులు శాఖ ఉద్యోగ సంఘాలు నేతల వివరణ



**సచివాలయం, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వాణిజ్య పన్నులు శాఖ ఉన్నతాధికారి అమ్మాద్ బాబుపై కొందరు పనిగట్టుకుని వ్యక్తిగత ప్రయోజనాల కోసం అభియోగాలు చేస్తున్నారని ఆ శాఖ ఉద్యోగులు ఆరోపించారు. బాబు సమర్థవంతమైన అధికారని పేర్కొంటూ ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌ని వాణిజ్య పనులు శాఖలోని అన్ని సంఘాలు నాయకులు బుధవారం ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. తమ శాఖలో నెలకున్న, జరుగుతున్న పరిస్థితుల్ని ఆయనకు వివరించారు. వాణిజ్య పన్నులు శాఖ ఉన్నతాధికారి అమ్మాద్ బాబు వచ్చిన తర్వాత అన్ని కేడర్లలో కూడా ప్రమోషన్స్ ఇవ్వడం జరిగిందని వివరించారు. అలాగే ఆధునిక టెక్నాలజీని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా ఎనాల్టిస్ సెంటర్ ద్వారా, పన్నుల రాబడిని పెంచి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో శాఖను ముందు ఉంచారని తెలిపారు. ఈ మేరకు సిఎస్ సాయి ప్రసాద్‌కు వినతి పత్రం అందజేసారు. తమ శాఖలో అంతా సక్రమంగా సవ్యంగానే కొనసాగుతుందని వివరించారు. ఒక సంఘం తప్ప శాఖలో ఉన్న అన్ని సంఘ నాయకులు అందరూ ఐక్యంగా ఉన్నామని ప్రిన్సిపల్ సెక్రటరీ, చీఫ్ కమిషనర్‌కు సవివరంగా తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉద్యోగుల్ని అధికారుల్ని ఇబ్బంది పెట్టటం తల్లి లాంటి వాణిజ్య పన్నులు శాఖని రోడ్డు మీదకి తీసుకురావటాన్ని అన్ని సంఘాలు ముక్తకంఠంతో ఖండించాయి. చీఫ్ సెక్రటరీని వాణిజ్య పన్నుల శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు తోట రాజశేఖర్, వాణిజ్య పనుల శాఖ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ సంఘ అధ్యక్షులు నిర్మల జ్యోతి, జిఎస్టి ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పురుషోత్తమ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల కళ్యాణ్ కుమార్, ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కన్వీనర్ రాజ్యలక్ష్మి, ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ వేణుగోపాల్ తదితరులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన వారిలో ఉన్నారు.



# స్మార్ట్‌సిటీలో చెత్త కనిపించరాదు

## వినూత్నంగా ఇన్‌ఛార్జి కమిషనర్ తనిఖీలు

**తిరుపతి, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** స్మార్ట్‌సిటీ తిరుపతి నగరంలో చెత్తాచెదారంతో ఉన్న ఖాళీ స్థలాలకు నోటీసులు ఇచ్చి శుభ్రం చేయించాలని, లేకుంటే జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ శారదా దేవి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను అధికారులు, సిబ్బందితో కలసి వెళ్లి పరిశీలించారు. కొన్ని ప్రాంతాలకు ఇంచార్జి కమిషనర్ స్వయంగా స్కూటర్ పై వెళ్లి పారిశుద్ధ్య పనులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో చెత్తచెదారం వేయడం వలన అపరిశుభ్రంగా ఉందని తెలిపారు. దీంతో దోమలు పెరిగి, అపరిశుభ్రతతో చుట్టుపక్కల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వెంటనే శుభ్రం చేయాలని స్థల యజమానులకు నోటీసులు ఇవ్వాలని, లేదా జరిమానాలు విధించి శుభ్రం చేయించాలని అధికారులకు సూచించారు. డ్రైనేజి కాలువల్లో చెత్త నిలబడకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. అక్రమ నిర్మాణాలను ముందే గుర్తించి అడ్డుకోవాలని, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిష్కరించాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. ఇన్‌చార్జి కమిషనర్ వెంట ఆరోగ్య శాఖ అధికారులు, ఎసిపిలు, స్వర్ణ వార్డు కార్యదర్సులున్నారు.



# తాతయ్యగుంట గంగమ్మకు ఏకవీర సేవా ఫౌండేషన్ సారె

**తిరుపతి, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** తాతయ్యగుంట గంగమ్మకు జాతర ఉత్సవాల్లో రెండవరోజు బుధవారం ఏకవీర సేవా ఫౌండేషన్ తరపున గంగమ్మకు సారే సమర్పించారు. ప్రతాప్‌స్వామి ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా 'సారె' సమర్పించారు. ఈ పవిత్ర సారెలో పట్టుచీరలు, పుష్పాలు, పసుపు కుంకుమలు, పవిత్ర దారాలు, పండ్లు తదితర మంగళ ద్రవ్యాలు సమర్పించి గంగమ్మ తల్లి అనుగ్రహం కోరారు. గ్రామదేవతపై అపారమైన భక్తి, సంస్కృతి పరిరక్షణ భావంతో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. గంగమ్మమ్మ తల్లి కటాక్షం ప్రజలపై ఎల్లప్పుడూ నిలిచి ఉండాలని, లోకక్షేమం, వర్షాభివృద్ధి, పంటల సస్య శ్యామలం, ప్రజల ఆయురారోగ్యాలు కలగాలని ప్రతాప్ స్వామి ప్రార్థనలు నిర్వహించారు. రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, సభ్యులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, మిట్టపల్లి బ్రహ్మానందం, పోలే జనార్దన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, టీచర్ తిరుమలయ్య, గోవిందు, ఆది గురు స్వామి, పురోహితుడు సురేష్ స్వామి, కేశవరెడ్డి, రామకృష్ణ తదితరులు వివిధ వేషధారణల్లో పాల్గొన్నారు.

# నమో నారసింహా!

## వైభవంగా లక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మ రథోత్సవం



- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పయ్యావుల కేశవ్
- రథోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు
- వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లాలో ప్రసిద్ధి చెందిన పెన్నహోబిళ క్షేత్రంలో వెలసిన లక్ష్మినరసింహ స్వామివార్ల బ్రహ్మ రథోత్సవం స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం వైశాఖ శుద్ధ బహుళ పంచమి బుధవారం సాయంత్రం అత్యంత వైభవంగా, నేత్రపర్వంగా జరిగింది. గతనెల 28వ తేది శుద్ధ ద్వాదశి శుక్రవారం నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాతం, మహాభిషేకం, అలంకరణ, బలిహారణ, మంగళహారతి కార్యక్రమాల కొనసాగాయి. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుతో కలిసి మేళ తాళాలు మంగళవాయిద్యాల నడుమ రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. లక్ష్మినంసింహస్వామిని దర్శించుకున్న మంత్రి, విప్‌లకు దేవాదాయ శాఖ జిల్లా ఏసీ గంజి మల్లికార్జున ప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు పట్టువస్త్రాలతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేతుడైన నృసింహస్వామి వారి ఉత్సవమూర్తుల పల్లకీను మంత్రి పయ్యావుల కేశవ్ మోస్తూ మేళతాళాల నడుమ ప్రత్యేకంగా ముస్తాబుచేసిన రథంవద్దకు తీసుకురాగా రథంలో ప్రతిష్టించి బ్రాహ్మణులు మడుగుతేరు కార్యక్రమాన్ని శాస్త్రోత్తంగా నిర్వహించగా మంత్రి పయ్యావుల కేశవ్ రథాన్ని లాగారు. సాయంత్రం రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తులు నమో నారసింహ అంటూ బ్రహ్మ రథాన్ని (ధూళోత్సవం) నిర్వహించారు. ఉద్భవలక్ష్మి ఆలయం వద్ద నుండి ప్రధాన ఆలయమున్న కొండచుట్టూ రథాన్ని లాగి 5.30 గంటలకు తిరిగి యథాస్థానానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమం 40 నిమిషాలపాటు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు, మార్కెట్ యార్డు ఛైర్మెన్ నరిశేటి విజయ భాస్కర్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్, కూటమి నాయకులు, తహశీల్దార్ తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్, అర్చకులు ద్వారకనాథాచార్యులు, బాలాజీచార్, గుండురావుస్వామి, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**భక్తులతో కిక్కిరిసిన పెన్నహోబిళ క్షేత్రం:** లక్ష్మినరసింహస్వామి బ్రహ్మ రథోత్సవ కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో పెన్నహోబిళ క్షేత్రం కిక్కిరిసింది. రథోత్సవ సమయానికి మాడవీధులన్నీ ఇసుకేస్తే రాలనంత జనంతో నిండిపోయాయి. భక్తులు తలనీలాలు సమర్పించి కొండపైన లక్ష్మినరసింహస్వామిని కొండ కింద ఉద్భవలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

**భారీ పోలీస్ బందోబస్తు:** బ్రహ్మ రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ఉరవకొండ యుపీఎస్ సీఐ మహానంది ఆధ్వర్యంలో ఉరవకొండ, విడపనకల్లు వజ్రకరూరు, కూడేరు, గుంతకల్లు, బెలుగుప్ప తదితర పోలీస్ స్టేషన్‌లకు చెందిన సీఐలు, ఎస్ఐలు సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ అధికారి భీమలింగయ్య ఆధ్వర్యంలో సిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. రథోత్సవంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా కొనసాగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**జాతీయ రహదారిలో స్తంభించిన ట్రాఫిక్:** రథోత్సవ కార్యక్రమం అనంతరం భక్తులు తిరిగి గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఒక్కసారిగా రోడ్లపైకి రావడంతో అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో ట్రాఫిక్ స్తంభించింది. ద్విచక్రవాహనాలు, చిన్న పెద్ద వాహనాలన్నీ రోడ్డుపై చాలాసేపు ఎక్కడివక్కడ నిలిపోవాల్సి వచ్చింది. పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

# రేపటి నుంచి ఎపిపిజి సెట్ పరీక్షలు

**తిరుపతి విద్య, మే 6 ప్రభాతవార్త:** ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరుకు ఎస్వీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీపీజీసెట్ 2028 ప్రవేశ పరీక్ష రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నట్లు పీజీసెట్ ఛైర్మన్, ఎస్వీయూ వీసీ టాటా నర్సింగరావు తెలిపారు. బుధవారం ఎస్వీయూ వీసీ ఛాంబర్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని 17 యూనివర్సిటీలలో సుమారు 30 సబ్జెక్టులకు సంబంధించి పీజీ కోర్సులల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న పీజీసెట్ ఈనెల 11వ తేదీ వరకు ప్రతి రోజు మూడు సెషన్లలో జరుగుతుందని చెప్పారు. పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 13 ఉమ్మడి జిల్లాలలో 23 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 19,118 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే పరీక్ష తొలి సెషన్ ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 12.30 నుంచి2 గంటల వరకు, మూడవ సెషన్ సాయంత్రం 4గంటల నుంచి 5.30 వరకు జరుగుతాయని వెల్లడించారు.

-7_-7.qxd 5/7/2026 1:07 AM Page 1



# విశాఖలో విద్యార్థులకు పోష్, సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు



**విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త**

విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (వి.సి.ఎస్.సి) ఆధ్వర్యంలో పీఎం పాలెంలోని శ్రీనివాసరావు ఫార్మసీ కళాశాలలో బుధవారం రెండు ముఖ్యమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. మొదటిగా కార్యాలయాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ (పోష్) అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో వి.సి.ఎస్.సి అసోసియేట్ డైరెక్టర్ సీమా సిక్రి పోష్ చట్టం ప్రాముఖ్యత, ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ (ఐసీసీ) బాధ్యతలు, మహిళలకు సురక్షిత వాతావరణం అవసరం వంటి అంశాలను వివరించారు. లక్ష్మీ ముక్కవిల్లి మహిళల భద్రతకు సంబంధించిన కీలక సూచనలు తెలియజేశారు. తదుపరి సైబర్ భద్రత అవగాహనపై జరిగిన కార్యక్రమంలో వి.సి.ఎస్.సి జాయింట్ సెక్రటరీ కిశోర్ దాసరి ఆన్‌లైన్ మోసాలు, నకిలీ రుణ యాప్‌లు, మ్యూల్ ఖాతాలు, అసురక్షిత ఇంటర్నెట్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జాగ్రత్తలు పాటించడం, బాధ్యతాయుత డిజిటల్ ప్రవర్తన అవసరాన్ని ఆయన వివరించారు. ఈ కార్యక్రమాల నిర్వహణకు సహకరించిన కళాశాల డైరెక్టర్ వంగా శివరామ అల్వార్దాస్‌కు వి.సి.ఎస్.సి కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమాల సమన్వయంలో ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ జగ్గుమంత్రి, వాలంటీర్ కళ్యాణ్ సహకరించారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, అధ్యాపకులు చురుకుగా పాల్గొనడం విశేషం.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26

## జిల్లాలో విద్యాసంస్థల బస్సులపై ప్రత్యేక తనిఖీలు

**విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త**




విశాఖపట్నం జిల్లాలో విద్యాసంస్థల బస్సులపై కొనసాగుతున్న ప్రత్యేక తనిఖీలలో భాగంగా ఏప్రిల్ 28 నుంచి ఇప్పటి వరకు మొత్తం 1,250 బస్సులలో 368 బస్సులను తనిఖీ చేసినట్లు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మణికుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ తనిఖీలలో 76 బస్సులు నిర్దేశిత భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా లేనట్లు గుర్తించామన్నారు. సంబంధిత విద్యాసంస్థలకు నోటీసులు జారీ చేసి, లోపాలను వారం రోజుల్లో సరిచేసుకొని, సంబంధిత ఎంవీఐ/ఏఎంవీఐ సమక్షంలో డీటీసీ కార్యాలయంలో వాహనాలను సమర్పించాలని ఆదేశించామని చెప్పారు. భద్రతా ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, నిర్లక్ష్యం కనబరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ప్రకటన ద్వారా హెచ్చరించారు.

## నార్కోటిక్ డాగ్ సహాయంతో 3.5 కేజీల గంజాయి పట్టివేత

**విశాఖపట్నం, మే 6 ప్రభాతవార్త**




నార్కోటిక్ డాగ్ సహాయంతో 3.5 కేజీల గంజాయి పట్టుకున్నారు. డా. శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్., కమిషనర్ ఆఫ్ పోలీస్ , అదనపు జిల్లా మెజిస్ట్రేట్ గారి ఆదేశాల మేరకు, ఆర్.ఐ (సెక్యూరిటీ వింగ్) గారి ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ బృందాలు వివిధ ప్రాంతాల్లో నిత్య తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో మర్రిపాలెం రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో నార్కోటిక్ డాగ్ సహాయంతో 3.5 కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో నిందితుడు దొరకని కారణంగా గంజాయిని తదుపరి చర్యల కోసం ఎయిర్ పోర్ట్ పోలీసులకు అప్పగించారు. గంజాయి గుర్తించడంలో కీలక పాత్ర పోషించిన నార్కోటిక్ డాగ్ విశ్వ, డాగ్ హాండ్లర్ పోలీసు సిబ్బందిని సీపీ అభినందించారు.

## ప్రయాణికులకు ఊరట - విశాఖ-కొల్లం రైలు రెగ్యులర్ సేవలు

**విశాఖపట్నం, మే 8, ప్రభాతవార్త:**

విశాఖపట్నం–కొల్లం మధ్య నడుస్తున్న ప్రత్యేక రైలును వారానికి ఒకసారి నడిచే సాధారణ ఎక్స్‌ప్రెస్ రైలుగా మారుస్తూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 08539/08540 ప్రత్యేక రైలు సంఖ్యలను 18501/18502గా మార్చి మే 12, 2026 నుంచి అమల్లోకి తీసుకు వస్తున్నారు. 18501 నంబర్ రైలు ప్రతి మంగళవారం ఉదయం 8:20 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి, అదే రోజు 8:45 గంటలకు దువ్వాడ చేరుకుని 8:47కు బయలుదేరుతుంది. అనంతరం బుధవారం మధ్యాహ్నం 2:50 గంటలకు కొల్లం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 18502 నంబర్ రైలు ప్రతి బుధవారం సాయంత్రం 5:20 గంటలకు కొల్లం నుంచి బయలుదేరి, గురువారం రాత్రి 9:40 గంటలకు దువ్వాడ చేరుకుని 9:42కు బయలుదేరి, రాత్రి 11 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్పేట, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, పాలక్కాడ్, త్రిశూర్, అలువా, ఎర్నాకుళం టౌన్, కొట్టాయం, తిరువల్ల, చెంగన్నూరు, కాయంకుళం తదితర స్టేషన్లలో ఆగుతుంది. ఈ రైలులో మొత్తం 18 బోగీలు ఉండగా, 2వ ఏసీ - 1, 3వ ఏసీ - 1, 3వ ఏసీ ఎకానమీ - 4, స్లీపర్ - 6, జనరల్ - 4, దివ్యాంగులకు అనుకూల బోగీ - 1, లగేజ్‌జనరేటర్ వాన్ - 1 ఉంటాయి. ప్రయాణికులు ఈ సేవలను వినియోగించుకోవాలని రైల్వే అధికారులు కోరుతున్నారు.

## విశాఖ రైల్వే జోన్ కల సాకారం

### - బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎస్ మాధవ్

**విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త**



విశాఖపట్నం రైల్వే జోన్‌పై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గజిట్‌ను స్వాగతిస్తూ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎస్ మాధవ్ సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం ఇక్కడ బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన చట్టంలో విశాఖ రైల్వే జోన్, కడప స్టీల్ ప్లాంట్ అంశాలు ప్రస్తావించబడినా, వాటి సాధనకు దీర్ఘకాలంగా చేసిన కృషి ఫలించిందని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజల కల నెరవేరిందని పేర్కొంటూ, సోము వీర్రాజు, పురందేశ్వరి తదితర బీజేపీ నాయకులతో కలిసి కేంద్రాన్ని ఒప్పించి ఈ జోన్ సాధించగలిగామని చెప్పారు. రైల్వే జోన్‌ను తప్పనిసరిగా ఇవ్వాలని చట్టంలో లేకపోయినా, పరిశీలనలో భాగంగా దీన్ని అమలు చేయడం సాధ్యమైందని వివరించారు. తాను యువ నాయకుడిగా ఉన్నప్పటి నుంచే విశాఖ రైల్వే జోన్ కోసం పోరాటం చేసినట్లు, అప్పట్లో వివక్షతకు వ్యతిరేకంగా కేసులు కూడా వేశామని తెలిపారు. కేంద్ర మాజీ మంత్రి సురేష్ ప్రభు, వెంకయ్యానాయుడు తదితరులు కూడా జోన్ ఏర్పాటుకు కృషి చేసినట్లు గుర్తుచేశారు. 2019లో జోన్ ప్రకటించబడగా, అనేక సంవత్సరాల కృషి ఫలితంగా ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. రైల్వే జోన్ కార్యాలయం కోసం విశాఖలో 52.25 ఎకరాలు కేటాయించగా, ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. భోగాపురం విమానాశ్రయం రాగానే కొత్త వలస కీలక స్టేషన్‌గా మారుతుందని, రాష్ట్రంలో 87 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో హింస లేకుండా ఎన్నికలు జరగడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. బీజేపీ ఆవిర్భావం, శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలు నెరవేరుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకు మాధవ్ ధన్యవాదాలు తెలిపారు.

## సీఎస్ఆర్ అవార్డుల్లో వరుసగా

# రెండోసారి విశాఖపట్నం పోర్ట్ డబుల్ గోల్డ్

**విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త**



విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సిగలో మరో కలికితురాయి చేరింది. ప్రతిష్టాత్మకమైన గ్రీన్‌టెక్ సీఎస్ఆర్ అవార్డ్స్ 2026లో పోర్ట్ రెండు విభాగాల్లో గోల్డ్ అవార్డులు గెలుచుకుంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో హెల్త్‌కేర్ ప్రమోషన్ మరియు స్కిల్ డెవలప్ మెంట్ విభాగాల్లో వరుసగా రెండో ఏడాది విశాఖపట్నం పోర్ట్ ఈ ఘనతని సాధించడం విశేషం. విజేతల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన న్యాయనిర్ణేతల మండలి ముందు పోర్ట్ నిర్వహించిన వర్చువల్ ప్రెజెంటేషన్ మరియు ప్రశ్నోత్తరాల్లో ప్రదర్శించిన ప్రతిభ ఆధారంగా విజేతను ఎంపిక చేశారు. ప్రతి సంవత్సరం ప్రదానం చేసే గ్రీన్‌టెక్ సీఎస్ఆర్ అవార్డులు, కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా అత్యుత్తమ సేవలు అందిస్తున్న సంస్థలను గుర్తించి సత్కరిస్తాయి. హెల్త్‌కేర్ మరియు స్కిల్ డెవలప్‌మెంట్ రంగాల్లో పోర్ట్ చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు ఈ అవార్డులు లభించాయి. హెల్త్‌కేర్ ప్రమోషన్ కార్యక్రమాలుహెల్త్‌కేర్ విభాగంలో పోర్ట్ పలు సేవా కార్యక్రమాలు చేపట్టింది:.. అనాథ అన్‌ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం నిధులు .. వివిధ ప్రాంతాల్లో మూడు నీటి శుద్ధి యంత్రాల ఏర్పాటు ..“ఆరోగ్యం” ప్రివెంటివ్ హెల్త్ మరియు సేఫ్ డ్రింకింగ్ వాటర్ ఏటీఎం యూనిట్ల స్థాప న.. ట్రాఫిక్ సిబ్బందికి 100 ఎయిర్ కండీషన్డ్ హెల్మెట్ల పంపిణీ .. హార్బర్ ప్రాంతంలో భద్రత పెంపు కోసం రెండు డ్రోన్ సర్వైలెన్స్ వ్యవస్థల వినియోగం .. క్వీన్ మేరీస్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ .. వికలాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీకి మద్దతుస్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలుస్కిల్ డెవలప్‌మెంట్ విభాగంలో పోర్ట్ చేపట్టిన కార్యక్రమాలు ప్రశంసలు పొందాయి:.. మహిళల సాధికారత కోసం కుట్టు యంత్రాల పంపిణీ .. అల్లూరి సీతారామరాజు జిల్లాలో నిరుద్యోగ గిరిజన యువతకు నైపుణ్య శిక్ష ణ.. పేద మరియు అవసరమైన హాస్టల్ విద్యార్థులకు వృత్తిపరమైన శిక్షణకు ఆర్థిక సహాయం .. మత్స్యకార మహిళల సాధికారతకు ప్రత్యేక కార్యక్రమాలుఈ అవార్డులు సీఎస్ఆర్ కార్యక్రమాలపై విశాఖపట్నం పోర్ట్ కు ఉన్న నిబద్ధతను, సమాజ అభివృద్ధికి పోర్ట్ తీసుకుంటున్న వ్యూహాత్మక చర్యలను ప్రతిబింబిస్తున్నాయి. పోర్ట్ సాధించిన ఈ ఘన విజయంపై సిబ్బందిని అభినందిస్తూ, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమా లను మరింత విస్తరించాలని పోర్ట్ చైర్ పర్సన్ డా. ఎం. అంగ ముత్తు, ఐఏఎస్ సూచించారు. ఈ విజయాన్ని కారకులైన సిబ్బందిని డిప్యూటీ చైర్‌పర్సన్ శ్రీమతి రోష్ని అపరాంజి కొరాటి, ఐఏఎస్ అభినందించారు. ఈ అవార్డులు 2026 మే 12–13 తేదీల్లో న్యూఢిల్లీ లో జరగనున్న గ్రీన్‌టెక్ సీఎస్ఆర్ సమ్మిట్‌లో ప్రదానం చేయనున్నారు. ఈ విషయాన్ని పోర్ట్ కార్యదర్శి శ్రీ ఎం. శంకర్ బాబు మీడియాకు వెల్లడించారు.

## జలధారతో రాంపురం జెమ్మివాని చెరువుకు పూర్వవైభవం..

*- 50 ఎకరాల విస్తీర్ణంలోని చెరువుకు రూ.19.73 లక్షల అంచనా వ్యయంతో పునరుద్ధరణ చర్యలు..*

*- 165 ఎకరాల ఆయకట్టులో వరి, అపరాల సాగుకు ఊతం..*

*- 300 రైతు కుటుంబాలకు ప్రయోజనం*

**విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధారజలహారతి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పెందుర్తి మండలం రాంపురం జెమ్మివాని చెరువుకు పూర్వ వైభవం రానుంది. పెందుర్తి, రాంపురం గ్రామాల్లోని 165 పైచిలుకు ఎకరాల ఆయకట్టుకు ప్రధాన ఆధారమైన ఈ చెరువు పునరుద్ధరణకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. సుమారు రూ.19.73 లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు చేప్టటేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇక్కడ నీటి మట్టం 6 మీటర్ల కంటే తక్కువ ఉండటంతో దాన్ని 3 మీటర్లకు తీసుకొచ్చేందుకు చర్యలు మొదలు పెట్టింది. జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశాల మేరకు నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధి కూలీల సాయంతో సంబంధిత విభాగాల అధికారులు పనులు మొదలు పెట్టి కొనసాగిస్తున్నారు. పునరుద్ధరణ పనుల్లో రోజుకు సుమారు 160 నుంచి 200 వరకు ఉపాధి కూలీలు భాగస్వామ్యం అవుతున్నారు.



డ్వామా, ఇరిగేషన్ అధికారులు పనులను పర్యవేక్షిస్తున్నారు.165 ఎకరాల ఆయకట్టు.. 300 రైతు కుటుంబాలకు ప్రయోజనంచురుగ్గా పునరుద్ధరణ పనులు జరుగుతున్న రాంపురం చెరువు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే పెందుర్తి, రాంపురం గ్రామాల్లోని సుమారు 165 ఎకరాలకు ఆయకట్టు లభిస్తుంది. 305 రైతు కుటుంబాలకు మేలు జరుగుతుంది. 3500 మంది ప్రజలు ప్రత్యక్ష, పరోక్షంగా ప్రయోజనం పొందుతారు. ప్రధాన పంట వరి కాగా, అపరాల సాగుకు కూడా ఈ జెమ్మి వాని చెరువు ఊతం కానుంది. దీనిపై స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు సంతోషం వ్యక్తం చేశారు. అప్పట్లో ఈ చెరువు కింద ఆయకట్టు భూములకు నిత్యం నీరు లభించేదని, ఇప్పుడు ఈ పునరుద్ధరణ పనులతో మరళా పూర్వ రోజుల తిరిగొస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం జలధారజలహారతి పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం వల్ల చెరువు పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. పనులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్పెందుర్తి మండలం, రాంపురంలో జలధార జలహారతి కింద చేపట్టిన జెమ్మివానిచెరువు అభివృద్ధి పనులను జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి బుధవారం పరిశీలించారు. అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులతో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అందరూ సమన్వయం వహించి పనులను ప్రణాళికాయుతంగా చేయాలని చెప్పారు. ఆమెతో పాటు డ్వామా పీడీ నిర్మలాదేవి, ఏపీడీ ఆంజనేయులు, ప్రజా ప్రతినిధులు, ఇతర అధికారులు ఉన్నారు.

## వియంఆర్‌డిఏ అడుగులు.. గ్రామీణ ప్రాంతాలు పట్టణీకరణ వైపు

**విశాఖపట్నం, మే 6, ప్రభాతవార్త**

వియంఆర్‌డిఏ సమావేశమందిరంలో బుధవారం చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అధ్యక్షతన జరిగిన అథారిటీ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. వియంఆర్‌డిఏ పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు గురించి సమావేశంలో కూలంకుషంగా చర్చించారు. గ్రామీణ ప్రాంతాలను పట్టణీకరణ దశగా అభివృద్ధి చేసేందుకు పలు అభివృద్ధిపనులను చేపట్టే దిశగా వియంఆర్‌డిఏ చర్యలు



తీసుకుంటుందని పేర్కొన్నారు. బిజులీది పరిధి దాటి వియంఆర్‌డిఏ పరిధిలో ఉన్న ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, నర్సీపట్నం, విజయనగరం, చీపురుపల్లి, నెల్లిమర్ల, పాయకరావు పేట తదితర మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాల కల్పించేందుకు ముఖ్యంగా కాలువలు, రహదార్లు, పార్క్ ల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. గాజువాక లో స్పోర్ట్స్ విలేజ్ నిర్మాణానికి సుమారు రూ.9 కోట్లని కేటాయిస్తున్నారని వివరించారు. అదేవిధంగా ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు విశాఖ ను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు తీసుకున్న నిర్ణయాలను వివరించారు. కైలాసగిరి పై త్రిశూల్ ను ఈ నెల 9 తేదీన ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి దారితీసే ప్రధాన రహదారుల నిర్మాణం అనుకున్న సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామని, అలానే ఆయా రహదారుల్లో డెకరేటివ్ విద్యుత్ స్తంభాల ఏర్పాటు, రహదారి మధ్యలో పచ్చదనం పెంపొందించటం, అవసరమైన ప్రాంతాల్లో కాలువలు నిర్మాణం కోసం నిధులు కేటాయించామని వివరించారు. సెంట్రల్ పార్క్ ఆవరణలో యువగళం యాంటీ డ్రగ్ పార్క్ నిర్మాణం 3 నెలల్లో పూర్తి చేసేలా ప్రణాళికను సిద్ధం చేశామని వివరించారు. జులీళిదీతి చెందిన అన్ని భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ జులీళిదీతి ఇటీవల కొత్తగా రూపొందించిన విస్టా యాప్ వినియోగంతో ఆదాయం గణనీయంగా వృద్ధిచెందిందన్నారు. అనకాపల్లి, విజయనగరం లలో ఉన్న జోనల్ ఆఫీసుల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కార్యకలాపాలను అతిత్వరలో పూర్తి స్థాయిలో చేపడతామన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ళీ సురేష్ కుమార్, ıతిళీ., విశాఖపట్నం కలెక్టర్ శ్రీ అభిషిక్త్ కిషోర్, బిజులీది కమీషనర్ శ్రీ కేతన్ గార్గ్,ıతిళీ., తిశినిశిదీ దిలి దిలీదీ పృథ్వీ తేజ్, ıతిళీ., అనకాపల్లి జాయింట్ కలెక్టర్ వర్చువల్ గా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధాన ఇంజనీర్ శ్రీ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజినీర్ శ్రీ మధుసూదనరావు, కార్యదర్శి శ్రీ మురళీకృష్ణ, ప్రధాన గణాంకాధికారి శ్రీ హరిప్రసాద్ దీసీవీ శ్రీమతి శిరీష పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే పీలా వ్యవహార శైలిపై తమ్ముళ్ల అసంతృప్తి!

**- టీడీపీ జిల్లా అధ్యక్షులు తాతయ్య బాబుకు ఫిర్యాదు - ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తప్పించాలని డిమాండ్**

**ప్రభాతవార్త, అనకాపల్లి**

అధికార తెలుగుదేశం పార్టీకి చెందిన అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ వ్యవహార శైలిపై పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఆయనను ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తూ నాయకులు తిరుగుబాటు స్వరం వినిపిస్తున్నారు. గత కొంతకాలంగా కొనసాగుతున్న అసంతృప్తి ఇటీవల మరింత బహిర్గతమైంది. ఇటీవల కొణతాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన అసమ్మతి సమావేశంలో పీలా గోవిందను ఇన్‌చార్జి పదవి నుంచి తప్పించాలని కోరుతూ పార్టీ అధినేతకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇదే నేపథ్యంలో గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు తాతయ్య బాబును పలువురు సీనియర్ నాయకులు కలిసి పీలా గోవిందపై పలు ఆరోపణలు చేస్తూ వినతి పత్రం సమర్పించారు. దీంతో పార్టీ అంతర్గత విభేదాలు మరోసారి బయటపడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కార్యకర్తలను గౌరవించాలని సూచిస్తున్నప్పటికీ, అనకాపల్లి ఇన్‌చార్జి పీలా గోవింద భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పార్టీకి దీర్ఘకాలంగా సేవలందిస్తున్న సీనియర్ కార్యకర్తలను పక్కనబెట్టి, ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. అలాగే పార్టీ సమావేశాలు, సమాచారాన్ని కొంతమందికే పరిమితం చేస్తున్నారని, టౌన్ మరియు వార్డు కమిటీల కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించడం లేదని విమర్శించారు. ఇటీవల నియమించిన పార్టీ కమిటీల్లో ఒకే కుటుంబాలకు చెందిన వారికి పదవులు ఇవ్వడం జరిగిందని ఉదాహరణలతో వివరించారు. ఈ విషయాలపై ప్రశ్నించిన సీనియర్ కార్యకర్తలను అవహేళన చేస్తున్నారని, కరోనా సమయంలో కూడా కార్యకర్తల పరిస్థితిని పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమాలకు సరైన పరిష్కారం ఉండడం లేదని తెలిపారు. గ్రూపు రాజకీయాలతో పార్టీ బలహీనపడుతోందని, అనకాపల్లి వంటి బలమైన నియోజకవర్గంలో పార్టీ స్థితి దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీని కాపాడాలంటే పీలా గోవిందను ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తప్పించాలని, ఈ విషయాన్ని పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా అధ్యక్షుడు తాతయ్యబాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ ఫిర్యాదులో సీనియర్ నాయకులు బోడి వెంకటరావు, కుప్పిలి జగన్, మల్ల శివన్నారాయణ, డీవీవీ అప్పారావు, విల్లూరి రమణ బాబు, రామోజు శ్యాంసుందర్, కోట్ని రాంబాబు, బుద్ధ భువనేశ్వర రావు, రామారావు, నర్సింగరావు, అప్పలనారాయణ పాల్గొన్నారు.

వార్త

ఒక చేత్తో మీ కర్తవ్యాన్ని పాటిస్తూ, మరో చేత్తో భగవంతుడిని ప్రార్థించండి. మీ కర్తవ్యం ముగిసిన తర్వాత రెండు చేతులు ఎత్తి భగవంతుడిని ప్రార్థించండి.

**- రామకృష్ణ పరమహంస**

# చివరకు మిగిలిందేమిటి?

పశ్చిమాసియా యుద్ధంలో గెలుపోటముల గురించి చర్చించుకోవడమే తప్ప ఎవరు గెలిచిందీ ఎవరు ఓడిందీ ఇప్పుడప్పుడే చెప్పలేం. యుద్ధమంటేనే చివరాఖరికి విజేతలెవరో తేలిపోతుంది. ఇక్కడలా కాదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లో ఎవరు ఎంతకు తెగించారో మాత్రం చెప్పగలం. ఎంత సేపూ ట్రంప్ ధోరణిలో పేల్చేస్తాం, కూల్చేస్తాం. అనే వ్యాఖ్యాలే తప్ప అమీతుమీ తేలడం లేదు. యుద్ధం ఆగిందని యుఎస్ ప్రకటించిందంటే దాని నేపథ్యం ఏమిటో తేల్చి చెప్పలేం.ఈ యుద్ధంలో తేలేదేమిటంటే ఏ దేశం ఎంత నష్టపోయిందో కాస్త అటూ ఇటూగా లెక్కలు బయటికొస్తాయి. ఇరాన్ బాంబు నుంచి ప్రపంచాన్నితానే కాపాడానంటూ ట్రంప్ గప్పాలు కొట్టడం మామూలే. ఆయన మాటతీరు తెలుసు కనుక ఏమాత్రం విచిత్రంగా ఉండదు. పైగా ఇరాన్‌తో ఏర్పడిన వైషమ్యాలకు ఇక చెల్లుచీటి అని ఆయనే అమెరికన్ కాంగ్రెస్‌కు తెలిపారు. యుద్ధం ఇకపై ఏమాత్రం సాగకూడదని అమెరికన్ సెనేట్ తీర్మానించింది. ఇరాన్ ఆర్థిక మూలాలపై దెబ్బ కొట్టామని చెప్పుకోవడం తప్ప ఈయుద్ధ పర్యవసానాలు ఏవీ అమెరికాకు లాభదాయకం కాదు. అమెరికా యుద్ధ విమానాలను విధ్వంసం చేసి అమెరికా ఆస్తులకు ఇరాన్ పాతరేసింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో అమెరికా దిగ్బంధంతో ఇరాన్‌కు తీవ్ర ఆర్థికనష్టం జరిగిందన్న మాట వాస్తవమే. అది కూడా చమురు అమ్మకాల ద్వారా వచ్చే దాదాపు 5 బిలియన్ డాలర్ల ఆదాయం ఇరాన్ కోల్పోయిందని ఒక అంచనా. ప్రపంచవ్యాప్తంగా చమురు అవసరాలున్నప్పుడు ప్రత్యేక పరిస్థితుల రీత్యా ఆ సరుకు అక్కడ్నించి కదలక, అమ్ముకోలేకపోతే ప్రత్యేకంగా ఇరాన్‌కి దెబ్బతగి లిందంటే ఆ మాట ఉత్తిదే. ఎందుకంటే చమురు నిల్వ ఉండే సరుకే.కనుక ఈసారి మరికొంత ధర పెంచి అమ్ముకో వచ్చు. ఆవిధంగా ఇరాన్‌కు వచ్చే నష్టం భర్తీ అయిపోతుంది. ఈ యుద్ధ సమయంలో ఎవరికి వారు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ పాచికలు కదుపుతూ వస్తే ఒకరు హర్మూజ్ జలసంధిని ఇతర దేశ వాణిజ్యానికి అందకుండా చేస్తే, దానివల్ల కలిగే ప్రయోజనాలు ఇరాన్‌కు దక్కకుండా అమెరికా దిగ్బంధనం ప్రకటించింది. పర్షియన్ గల్ఫ్ నుంచి గల్ఫ్ ఆఫ్ ఒమన్ వరకు అమెరికన్ మిలిటరీ ఆధిపత్యమే కొనసాగుతోంది. హర్మూజ్ జలసంధిలో తమ నౌకలపై ఇరాన్ దుందుడుకు చర్యలేమైనా చేపడితే ఇరాన్‌ను భూమ్మీదే లేకుండా చేస్తామన్నవి ట్రంప్ హెచ్చరికలే. అయితే తమ నౌకలవైపు వచ్చిన 6 ఇరాన్ బోట్లను పేల్చివేయడంలో అమెరికా బోణికొట్టింది. కాగా ఇరాన్ సైన్యం ఖండించింది. 'ప్రాజెక్టు ఫ్రీడమ్' పేరిట అమెరికా చర్యను నిరసిస్తూ ఇరాన్ యుఎఇలోని ఫుజైరా చమురు క్షేత్రాలపై క్షిపణులు, డ్రోన్‌లు ప్రయోగించగా, ముగ్గురు భారతీయ సిబ్బంది గాయపడ్డారు. ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలకు విఘాతం కలగడంతో అమెరికా తన ఆఖరు అస్త్రంగా హర్మూజ్‌పై దిగ్బంధనాన్ని తలపెట్టింది. ఈ ఆపరేషన్‌లో రెండునౌకలను అమెరికా దళాలు స్వాధీన పరుచు కున్నాయి. హర్మూజ్ జలసంధిలో ఇరాన్ రాకపోకలను నియంత్రిస్తుంటే, అమెరికా దిగ్బంధం మొదలుపెట్టింది. ఇలాంటి దుశ్చర్యలతో ఇరాన్, అమెరికా దేశాల మధ్య చర్చల ప్రతిష్టంభన కారణంగా భారీ ఆర్థికవిధ్వంసం జరిగినట్లే! అందులో భిన్నాభిప్రాయాలకు తావులేదు. అందుకే ఇరాన్ ఒప్పందం ఖరారైనా కాకపోయినా తామేవిజేతలమని అమెరికా భావిస్తోంది. కొన్నిరోజుల్లో ఇరాన్‌వద్ద నిల్వ సామర్థ్యంపూర్తిగా లేక,చమురు ఉత్పత్తిని నిలిపివేస్తుంది. ఈ లెక్కన ఇరాన్‌కు నష్టం సంభవించినట్లే కదా! ఇప్పటికీ యుద్ధ వ్యూహాలు కొనసాగుతున్నాయి. తాజాగా ప్రతిష్టంభన, దిగ్బంధనల వ్యూహంతో ఇరాన్ విలవిల్లాడి కాళ్లబేరానికి వస్తుందని అమెరికా ఆలోచన. అమెరికా, ఇరాన్ మధ్యకాల్పుల విరమణ కొనసాగడం యుద్ధం ముగిసిందని ట్రంప్ ప్రకటించడం, యుద్ధకాలం విషయంలో గడువు ముగిసినట్లు సెనేట్ భావించి తర్వాత ఏవిధమైన విపత్కర పరిస్థితులను సృష్టించరాదన్న వ్యాఖ్యలతో అమెరికా తోకముడు స్తుందా?, అమీ తుమీ తేల్చుకునేవరకు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటుందా వేచిచూడాలి. ఇరాన్‌పై సైనిక చర్యలు ఆది నుంచీ ఉవ్విళ్లూరిన ట్రంప్ అసలిది యుద్ధమే కాదంటున్నారు. చేసేదంతా చేసేసి ఇరాన్ ప్రతిఘటన చర్యలకు మింగుడుపడక ఆయనలాంటున్నట్లుంది. యుద్ధానికి 60 రోజుల్లోగా కాంగ్రెస్ అనుమతి తీసుకోవాలన్న షరతుపై శ్వేతసౌధం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. అందుకే తామిప్పుడు చేస్తున్నది అసలు యుద్ధమే కాదంటోంది. దీనిపై అమెరికా కాంగ్రెస్‌లోని ప్రతిపక్ష డెమొక్రాట్‌లు గడువు ముగిసినందున ఇరాన్ నుంచి అమెరికా బలగాలను తక్షణమే వెనక్కి పిలవాలని డిమాండ్ చేస్తున్నారు. యుద్ధాన్ని యుద్ధమే కాదని కొట్టిపారేసిన అమెరికన్ ప్రభుత్వం ఇరాన్‌పై భీకరదాడి కొనసాగించడానికి 'డార్క్ ఈగిల్' అనే హైపర్ సోనిక్ క్షిపణులను వాడేందుకు అనుమతి నివ్వాలని కోరింది. దేనికీ ఒక పొంతన ఉండదని వ్యవహారం నడపడంలో శ్వేతసౌధం దిట్టం. ఒకవైపు ఇజ్రాయిల్‌కు యుద్ధసహకారం అందిస్తూనే, మరోవైపు యుద్ధాన్ని ఆపగల శక్తి అమెరికాకు లేదు. ఆ కారణం చేతనే అమెరికా దౌత్యపర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ దేశాల మధ్య సయోధ్యకు ససేమిరా అనడం, అదే ప్రపంచానికి ఏమాత్రం శుభసూచకం కాదు. ఫుజైరా ఆయిల్ ఇండస్ట్రీస్ జోన్‌పై డ్రోన్ దాడులు అంత తేలికగా తీసుకునే సంఘటన కాదు. ఈ సంఘటనపై ఇప్పుడు భారత్ పలుదేశాలు ఖండిస్తున్నాయి. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా హర్మూజ్ జలసంధి మీదుగా స్వేచ్ఛాయుత నౌకాయానం, వాణిజ్యం కొనసాగించాల్సిన అవసరాన్ని అన్ని దేశాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఉభయ వర్గాలు పట్టు విడుపులు విడిస్తే తప్ప మంటలు ఆరవు.

అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.



ఆడమ్ స్మిత్

వివేకవంతులతో గడిపిన సమయం మెరుగైనదైనట్లే,మంచి పుస్తకాలతో గడిపిన వయసు మెరుగైనదవుతుంది.



లాంగ్‌ఫెలో

# యుద్ధాలతో పర్యావరణ విధ్వంసం

**ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం ప్రకారం, ప్రధాన సాయుధ ఘర్షణల్లో 60 కంటే ఎక్కువ జీవవైవిధ్య సమృద్ధిగల ప్రాంతాల్లో జరుగుతుండటంతో పర్యావరణ ప్రమాదాలు పెరుగుతున్నాయి. స్థానిక సమాజాలను సంరక్షణ, పునరుద్ధరణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలి. యుద్ధ సమయంలో సహజవనరుల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు బలమైన పరిపాలన, అవినీతినిరోధక చర్యలు అవసరం. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం వంటి సంస్థల ద్వారా గ్లోబల్ సహకారం పెంపొందించడం ద్వారా దీర్ఘకాలిక పర్యావరణ స్థిరత్వం, శాంతిని సాధించవచ్చు.**



డాక్టర్. పి.ఎస్. చారి

తరచుగా వివిధ దేశాల మధ్య జరిగే ప్రాంతీయ యుద్ధాలు బాంబు దాడులు సైనికచర్యల ద్వారా అడవులు, చెరువులు (వెట్‌ల్యాండ్స్), వ్యవసాయ భూములను నాశనం చేసి తీవ్రమైన పర్యావరణ నష్టాన్ని కలిగిస్తున్నాయి. పేలుళ్ల, రసాయన ఆయుధాల వాడకం గాలి, మట్టి, నీటిలో విషపూరిత పదార్థాలను విడుదల చేసి దీర్ఘకాలిక కాలుష్యానికి దారితీస్తుంది. చమురు లీకులు, ఇంధన నిల్వల దహనం గాలి, సముద్రకాలుష్యాన్ని గణనీయంగా పెంచుతాయి. వన్యప్రాణుల నివాసాలు దెబ్బతిని, జంతువులు వలసవెళ్లాల్సి వస్తుంది లేదా అంతరించిపోవచ్చు. భారీయంత్రాల వినియోగం, భూసొరంగాల వల్ల మట్టి నాణ్యత క్షీణించి వ్యవసాయ ఉత్పాదకత తగ్గుతుంది. నీటి వనరులు కలుషితమై మనుషులు, జంతువులకు అనారోగ్యకరంగా మారుతాయి. యుద్ధాలు పర్యావరణ పరిరక్షణ వ్యవస్థలను బలహీనపరచి సహజవనరుల అక్రమ వినియోగానికి దారితీస్తాయి. యుద్ధానంతర పునర్నిర్మాణం ఇప్పటికే నష్టపోయిన పర్యావరణంపై అధిక ఒత్తిడిని కలిగిస్తుంది. యుద్ధసమయంలో పెరిగే హరిత గృహవాయువుల ఉద్గారాలు వాతావరణ మార్పులను మరింత తీవ్రతరం చేస్తాయి. మొదటి, రెండవ ప్రపంచయుద్ధాలు (1914–1918, 1939–1945) విపరీతమైన దీర్ఘకాలిక పర్యావరణ నష్టాన్ని కలిగించాయి. మొదటి ప్రపంచ యుద్ధసమయంలో, నేలలో గోతుల(ట్రెంచ్)యుద్ధాలు మాత్రమే యూరప్‌లో విస్తారమైన భూభాగాలను నాశనంచేశాయి. ఇవి వృక్షసంపదను నాశనం చేసి, మట్టిని గట్టిపరచి, నేలక్షీణత (ఎరోషన్)ను వేగవంతం చేశాయి. అలాగే క్లోరిన్, వంటి రసాయన ఆయుధాల వినియోగం మట్టి, నీటి వ్యవస్థలను విషపూరితం చేసి, భూమిని అనేక సంవత్సరాలపాటు నిరుపయోగంగా మార్చింది. చారిత్రక విశ్లేషణల ప్రకారం, లక్షల హెక్టార్ల అడవులు సైనిక అవసరాల కోసం నరికివేయబడి,నివాస ప్రదేశాలనష్టం, జీవవైవిధ్యం తగ్గుదలకు దారితీశాయి.రెండవ ప్రపంచ యుద్ధంలో, పరిశ్రమల ఆధారిత యుద్ధ విధానాల వల్ల పర్యావరణ నష్టం మరింత పెరిగింది.బాంబుదాడులు యూరప్,ఆసియా అంతటా పర్యావరణ వ్యవస్థలను ధ్వంసం చేశాయి. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం అంచనాల ప్రకారం, యుద్ధాలు పర్యావరణ వ్యవస్థలను భంగం చేసి,నీటి వనరులను కలుషితం చేసి, సహజవనరులను తగ్గిస్తాయి. వీటి ప్రభావాలు తరతరాల పాటుకొనసాగుతాయి.రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో మునిగిపోయిన నౌకలవల్ల సముద్రాలలో 15 మిలియన్ టన్నులకుపైగా చమురు విడుదలై దీర్ఘకాలిక సముద్రకాలుష్యాన్ని కలిగించింది.హిరోషిమా, నాగాసాకిపై అణుబాంబు దాడులు సుమారు4000సి ఉష్ణోగ్రత, వికిరణాన్ని సృష్టించి,వెంటనే వృక్షజాలం జంతుజాలాన్ని నాశనం చేసి, దీర్ఘకాలిక రేడియో ధార్మిక కాలుష్యాన్ని మిగిల్చాయి. సైన్స్‌డైరెక్ట్ పరిశోధనల ఆధారంగా 193 గ్లోబల్కేస్స్టడీల సమీక్ష ప్రకారం, యుద్ధాలు సాధారణంగా అడవుల నాశనం, మట్టిక్షీణత,పర్యావరణ వ్యవస్థల కుప్పకూలుటకు దారితీస్తాయి.అదనంగా, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమంనివేదికలు ప్రపంచ జీవవైవిధ్య హాట్‌స్పాట్లలో రెండు మూడవవంతు కంటే ఎక్కువప్రాంతాల్లో సాయుధ ఘర్షణలు జరిగినట్లు సూచిస్తూ, సంరక్షణ వ్యవస్థలకు తీవ్రముప్పు ఉందని చెబుతున్నాయి.వివిధ ఖండాల్లో జరిగిన ప్రధాన ప్రాంతీయ యుద్ధాలు విస్తృతస్థాయి పర్యావరణ



నష్టాన్ని కలిగించాయి. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి ప్రకృతి సంరక్షణ కోసం అంతర్జాతీయ సంఘం శాస్త్రీయ జర్నల్స్ నివేదికలు స్పష్టంగా వెల్లడిస్తున్నాయి. ఆసియాలో, వియత్నాం యుద్ధం (1961–1975) అత్యంత అధ్యయనం చేయబడిన ఉదాహరణలలో ఒకటి. ఈయుద్ధంలో సుమారు 11–20 మిలియన్ గ్యాలన్ల వరకు ఏజెంట్ ఆరెంజ్ వంటి హర్బిసైడ్లు పిచికారీ చేయబడి,లక్షలహెక్టార్ల అడవులు, మాంగ్రోవ్ అరణ్యాలు,జీవవైవిధ్యాన్ని నాశనం చేశాయి. సుమారు 366 కిలోల వరకు విషపూరిత డయాక్సిని విడుదలై, దశాబ్దాల తర్వాత కూడా పర్యావరణంలో నిలిచింది. పరిశోధనలు చూపించిన ప్రకారం, పిచికారీ చేసిన అడవుల్లో పక్షుల జాతులు 24వరకు మాత్రమే ఉండగా,ప్రభావంలేని ప్రాంతాల్లో 150కు పైగాఉన్నాయి. మధ్యప్రాచ్యంలో, 1991గల్ఫ్ యుద్ధం అత్యంత భయంకరమైన పర్యావరణ విపత్తులలో ఒకటిగా నిలిచింది. ఇందులో6–8మిలియన్ బ్యారెళ్ల చమురు ఉద్దేశపూర్వకంగా పర్షియన్ గల్ఫ్‌లోకి విడుదల చేయబడింది. సుమారు 700చమురు బావులను కాల్చివేయడం వల్ల భారీసముద్ర, గాలికాలుష్యం ఏర్పడింది. ఈ ఘటనలు తీరప్రాంత పర్యావరణ వ్యవస్థలు, మత్స్యసంపద, గాలి నాణ్యతను తీవ్రంగా దెబ్బతీశాయి. యూరప్‌లో, 1990ల బాల్కను యుద్ధాల సమయంలో పరిశ్రమలపై బాంబు దాడులు జరిగి, డాన్యూబ్ వంటినదుల్లో విషపూరిత రసాయనాలు చేరి, నీటివనరులు, వ్యవసాయ భూములు కలుషితమయ్యాయి. ఆఫ్రికాలో,సూడాన్,కాంగోవంటి ప్రాంతాల్లో జరిగిన అంతర్గతయుద్ధాలు పరిపాలన బలహీనత కారణంగా అడవుల నాశనం, వన్యప్రాణుల నష్టం, సహజవనరుల అక్రమ వినియోగాన్ని పెంచాయి. ఇటీవలికాలంలో, రష్యా–ఉక్రెయిన్ యుద్ధం అడవులు, వ్యవసాయ భూములు, నీటి మౌలిక సదుపాయాలను విస్తృతంగా దెబ్బతీసి కాలుష్యాన్ని, హరిత గృహవాయువుల ఉద్గారాలను పెంచింది. నిపుణులు ఈ ప్రభావాలను 'ఎకోసైడ్' (పర్యావరణనాశనం)గా పేర్కొంటున్నారు. అలాగే, పశ్చిమఆసియాలోని ఘర్షణలు నీటి వనరులు, పట్టణపర్యావరణ వ్యవస్థలను ధ్వంసంచేసి పర్యావరణ ఒత్తిడిని మరింత పెంచాయి.ఆహార వ్యవసాయసంస్థ ప్రకారం, ప్రపంచ ఆహారభద్రత లోపంలో 40 కంటే ఎక్కువకు యుద్ధాలు కారణమవుతున్నాయి.ఎందుకంటేవ్యవసాయ భూములు విడిచి పెట్టబడటం లేదా క్షీణించడం జరుగుతుంది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీ నివేదికల ప్రకారం, సుమారు 60 యుద్ధాల్లో నీటివ్యవస్థలు దెబ్బతిని, శుద్ధమైన నీటి అందుబాటును తగ్గించి, జలజీవ వ్యవస్థలకు హాని కలిగిస్తున్నాయి. నివేదికలు సూచిస్తున్నట్లుగా, పర్యావరణ పునరుద్ధరణ చాలా మందగమనంగా జరుగుతుంది లేదా పూర్తిగా జరగదు. కొన్నిపర్యావరణ వ్యవస్థలు తిరిగి పునరుద్ధరించడానికి దశాబ్దాలు లేదా శతాబ్దాలు పడుతుంది. ప్రాంతీయ యుద్ధాల ప్రభావాల నుండి సహజవనరులను రక్షించడానికి అనేక ప్రపంచ సదస్సులు, కార్యక్రమాలు చేపట్టబడ్డాయి.ఐక్యరాజ్యసమితి నిర్వహించిన మానవ పర్యావరణ సదస్సు సాయుధ ఘర్షణలు తీవ్రమైన పర్యావరణ నష్టాన్ని కలిగిస్తాయని మొదట గుర్తించి, గ్లోబల్ చర్యలకు పునాది వేసింది. ఎర్త్‌సమ్మిట్ ద్వారా రూపొందించిన అజెండా 21 సుస్థిరవనరుల నిర్వహణపై దృష్టిపెట్టి, ఘర్షణలు పర్యావరణ వ్యవస్థలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొంది. వరల్డ్ సమ్మిట్ ఆన్సస్టైనబుల్ డెవలప్మెంట్ ప్రకారం,1960 తర్వాత జరిగిన ఘర్షణల్లో సుమారు 40 సహజవనరులతో సంబంధం ఉన్నాయని, ఘర్షణలకు గురయ్యే ప్రాంతాల్లో పర్యావరణ వ్యవస్థలను రక్షించాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించింది. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం ప్రకారం, ప్రధాన సాయుధ ఘర్షణల్లో 60 కంటే ఎక్కువ జీవవైవిధ్య సమృద్ధిగలప్రాంతాల్లో జరుగుతుండటంతో పర్యావరణ ప్రమాదాలు పెరుగుతున్నాయి. స్థానిక సమాజాలను సంరక్షణ, పునరుద్ధరణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలి.యుద్ధసమయంలో సహజవనరుల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు బలమైన పరిపాలన, అవినీతినిరోధక చర్యలు అవసరం. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం వంటి సంస్థల ద్వారా గ్లోబల్ సహకారం పెంపొందించడం ద్వారా దీర్ఘకాలిక పర్యావరణ స్థిరత్వం, శాంతిని సాధించవచ్చు. ●

# బెంగాల్ ఫలితం దేశ రాజకీయాలకు కొత్త దారి

**తిప్పర్తి శ్రీనివాస్**

భారత రాజకీయాల్లో ప్రతి ఎన్నిక ఒక ప్రాంతీయ కథ మాత్రమే కాదు, అది దేశ రాజకీయ దిశను సూచించే సంకేతాల సమాహారం. తాజాగా వెలువడిన బెంగాల్ ఫలితాలు కూడా అలాంటివే. ఎన్నో సంవత్సరాలుగా అజేయ కోటగా నిలిచిన తృణమూల్ కాంగ్రెస్ ఆధిపత్యాన్ని సవాల్ చేస్తూ, 'నమోషా' వ్యూహం ఆ కోటను బలంగా కదిలించింది. నరేంద్ర మోడీ, అమిత్ షా ద్వయం చేపట్టిన సమగ్ర వ్యూహం, మైక్రో మేనేజ్‌మెంట్, బలమైన నేరేటివ్ నిర్మాణాలు ఈఫలితాల్లో కీలకపాత్ర పోషించాయి. అయితే ఈ ఫలితాలను కేవలం ఒక పార్టీ విజయం, మరొకటి ఓటమిగా మాత్రమే చూడడం సరిపోదు. ఇది ఒక పెద్ద సామాజిక రాజకీయ మార్పు ప్రతిబింబం. ముఖ్యంగా మమతా బెనర్జీ నాయకత్వంపై వచ్చిన ప్రజాభిప్రాయం, ఆమె విధానాలపై ఉన్న అసంతృప్తి, మార్పు కోసం ప్రజల్లో పెరిగిన ఆకాంక్షలు ఈ తీర్పులో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శలు కొత్తవి కావు. పరిపాలనా లోపాలు, అవినీతి ఆరోపణలు, స్థానిక స్థాయిలో హింసాత్మక రాజకీయాలు ఇవన్నీ కలిపి ప్రజల్లో విసుగు కలిగించాయి. ముఖ్యంగా సనాతన ధర్మంపై ఆమె పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలు, ఆ భావజాలాన్ని గౌరవించే పెద్ద వర్గాన్ని దూరం చేశాయనే అభిప్రాయం బలపడింది. భారతదేశం వంటి దేశంలో సాంస్కృతిక ఆధ్యాత్మిక విలువలు రాజకీయాల్లో కూడా ప్రభావం చూపుతాయి. ఆ విలువలను విస్మరించడం లేదా విమర్శించడం ప్రజలలో ప్రతికూల ప్రతిస్పందనను రేకెత్తించడం సహజం.ఇక్కడ ప్రశ్న వస్తుంది మమతను ప్రజలు పూర్తిగా తిరస్కరించారా? లేక ఇది ఒక హెచ్చరికా? నిజానికి, ఈ ఫలితాలు రెండింటి మేళవింపుగా చూడాలి. ప్రజలు పూర్తిగా ఒక నాయకత్వాన్ని తృణీకరించకపోయినా, తమ అసంతృప్తిని స్పష్టంగా వ్యక్తంచేశారు. ఇది ప్రజాస్వామ్యంలో ఆరోగ్యకరమైన పరిణామం.ఓటరు ఎప్పుడూ మౌనంగా ఉండడు. సరైన సమయంలో తన తీర్పును చెబుతాడు. ఇంకా ఒక ముఖ్యఅంశం బిజెపి పెరుగుదల.గతంలో పరిమిత స్థాయిలో ఉన్నపార్టీ, ఈసారి గణనీయమైన స్థాయికి చేరుకుంది.



ఇది కేవలం హిందుత్వనేరేటివ్ వల్లనేకాదు, కేంద్రప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, బలమైన నాయకత్వ ప్రతిభకూడా దీనికితోడయ్యాయి. 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' అనే నినాదం బెంగాల్‌లో ఎంతవరకు పనిచేసిందో ఈ ఫలితాలు చూపిస్తున్నాయి. అయితే,ఈ విజయాన్ని కూడా సమతుల్యంగా విశ్లేషించాలి. బెంగాల్ రాజకీయాలు ప్రత్యేకమైనవి. భాష, సంస్కృతి, ప్రాంతీయ గర్వం ఇవి అన్నీ అక్కడి ఓటింగ్ ప్రవర్తనను ప్రభావితం చేస్తాయి. అందు వల్ల, ఒక ఎన్నిక ఫలితంతోనే పూర్తి రాజకీయ మార్పు జరిగిపోయిందని చెప్పడం అతిశయోక్తి అవుతుంది. కానీ ఇది ఒక కీలకమలుపు మాత్రం అనడంలో సందేహం లేదు. మమతా బెనర్జీకి ఈఫలితాలు ఒక స్పష్టమైన సందేశం ఇస్తున్నాయి.పాలనలో పారదర్శకత, ప్రజలతో నేరుగా అనుసంధానం, విభజనాత్మక వ్యాఖ్యలకు దూరంగా ఉండడం అవసరం. అదే సమయంలో, బిజెపికి కూడా ఇదిఒక బాధ్యతను ఇస్తోంది. ప్రజలు ఇచ్చిన ఈ మద్దతును నిలబెట్టుకోవాలంటే, వారు చూపించిన నమ్మకాన్ని నెరవేర్చాలి. బెంగాల్ ఫలితాన్ని ఒక పెద్ద దృక్కోణంలో చూడాలి. ఇది కేవలం ఒక రాష్ట్ర రాజకీయ పరిణామం కాదు, దేశ రాజకీయాల్లో మారుతున్న ధోరణులకు ప్రతిబింబం.ప్రజలుఇకపై కేవలం భావోద్వేగాలతో కాకుండా, పనితీరు, పారదర్శకత, విలువల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి. ●

# ప్రజావాక్కు



## పెరుగుతున్న అవినీతి

ప్రభుత్వం నెలనెల టంచన్‌గా అందించే వేలాది రూపాయల జీతాలతోఎంతో హుందాగా ఉండాల్సిన,బాధ్యతగా మెలగాల్సిన కొంతమంది ఉద్యోగులు నేల విడిచి సాము చేస్తూ తమ దగ్గరకు ఏదేని పని నిమిత్తమై వచ్చిన సామాన్య ప్రజల నుంచి,చిన్న,సన్న కారు రైతుల నుంచి తమకు కావలసినంత సొమ్మును ముక్కుపిండి మరీ వసూలు చేస్తూ తమవికృత,నికృష్ట నైజాన్ని చాటుకుంటుండటం తీవ్రహేయమైన విషయం.ఆవిధంగా కొంతమంది ఉద్యోగుల డబ్బు పిచ్చి ఏవిధంగా తయారు అయ్యింది అంటే 'అయ్యా గారికి లంచం ఇస్తేనే కంచం కదిలేది'లాగా,కాస్తో,కూస్తో సామాన్య ప్రజల నుంచి కాసులు గుంజనిదే వారికి ఆ రోజు నిద్రపట్టేలా లేదు అన్నట్లుగా. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని రూపుమాపేందుకు ఒక యుద్ధ ప్రాతిపదికన ఉద్యమిద్దాం.

**- బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాల జిల్లా**

## వేసవి కాలం..అమూల్యమైన కాలం

ప్రతి సంవత్సరం వచ్చే వేసవి కాలం కేవలం ఎండలు, సెలవులు మాత్రమే కాదు, జీవితాన్ని మరింత ఉపయోగకరంగామలచుకునే ఒక గొప్పఅవకాశం.ముఖ్యంగా విద్యార్థులు, చిన్నారులు, పెద్దలు అందరికీ వేసవికాలం విశ్రాంతి, వినోదం, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసానికి అనువైన సమయంగా మారుతుంది.ఈసమయాన్ని ఎలా వినియోగించుకుంటామన్నది భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతుంది. చిన్నారుల విషయానికి వస్తే, వేసవి సెలవులు చదువుల ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అయితే ఈసమయాన్ని కేవలం ఆటలకే పరిమితం చేయకుండా, సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలకు ఉపయోగిస్తే ఎంతో మేలు జరుగుతుంది. ప్రతిఒక్కరూ తమసమయాన్ని సద్వినియోగం చేసుకుంటేవేసవి కాలం జీవితాన్ని మరింత సార్థకం చేసే కాలంగా మారుతుంది.

**- డాక్టర్. వై. సంజీవ కుమార్,హైదరాబాద్**

## చలివేంద్రాలు అవసరం

రాష్ట్రంలో ఎండలు ఎక్కువగా ఉన్నాయి. బస్టాండ్, రైల్వే స్టేషన్,దేవాలయం, ఆఫీస్,మార్కెట్, హాస్పిటల్, విద్యాసంస్థలు, పార్కులు ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో చలివెంద్రాలు ఏర్పాటుచేయాలి. యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలి వేంద్రాలను ఏర్పాటు చేసి నీటిని అందుబాటులో ఉంచాలి.

**- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా**

## పర్యావరణానికి ముప్పు

మానవ మనుగడలో సాంకేతిక పరిజ్ఞానం భాగమైన వేళ ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెను సవాలుగా మారాయి. పాత మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, రిఫ్రిజిరేటర్లు, టెలివిజన్ల వంటి పరికరాలు పనికిరాకుండా పోయినప్పుడు అవి ఇవ్యర్థాలుగా మారుతాయి. భారతదేశంలో ఈ సమస్య తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది.గణాంకాలప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఇవ్యర్థాల ఉత్పత్తిలో అమెరికా, చైనా తర్వాత భారతదేశం మూడవ స్థానంలో ఉంది. భారతదేశం ఏటా సుమారు 3.2మిలియన్ టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తోంది. ఇందులో కేవలం పది శాతం మాత్రమే శాస్త్రీయంగా పునర్వినియోగం అవుతోంది. మిగిలిన వ్యర్థాలు అసంఘటిత రంగం చేతుల్లోకి వెళ్లడం వల్ల విషపూరితమైన సీసం, పాదరసం,కాడ్మియం వంటి మూలకాలునేలలోకి, నీటిలోకి చేరుతున్నాయి. దీనివల్ల శ్వాసకోశ వ్యాధులు, నాడీ వ్యవస్థ దెబ్బతినడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.

**- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం**

## పుష్కరాలకు సన్నద్ధం

రెండువేల ఇరవైఏడులో వచ్చేగోదావరి పుష్కరాలకు ప్రభుత్వం రెడీఅవుతుంది. కుంభమేళాకంటే భారీగా జరపాలని మన మంత్రులు ప్రకటిస్తున్నారు. కుంభమేళాలో వందలాది మంది శవాలు గంగలో కొట్టకపోయాయి. కుంభమేళా జరిగిన ప్రదేశంలోచుట్టూ రెండొందల కిలోమీటర్లుకాలుష్యంతో పనికి రాకుండా పోయింది. అంతకంటే ఎక్కువ జరగాలని ప్రభుత్వ ఉద్దేశ్యమా!ప్రభుత్వం పుష్కరాలను ప్రచారం చెయ్యకూడదు. లక్షలాది మంది ఒకేసారి నీళ్లలో మునిగితే , వాళ్ళ మురికి మొత్తం నీళ్లలో చేరిపోతుంది. ఆ నీటిని పక్కనున్న వారు నోటీలో పోసుకుంటారు. పుష్కరాలలో మునిగితే వచ్చేది పుణ్యం కాదు.అంటురోగాలు.

**- నార్నె వెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా**

## బాల్య వివాహాలను అరికడదాం

ప్రస్తుత రోజుల్లో సమాజంలో బాలబాలికలను చిన్నపటి నుండే చదువుకు దూరంగా ఉంచుతూ పారిశుద్ధ్యా రంగాలలో, ఇతర రంగాలలో చేర్పించి వారి బంగారి భవిష్యత్‌ను కాజేస్తున్నారు.వారి భవిష్యత్‌ను కాపాడాల్సిన భాధ్యత ఎంతైనా ఉంది.వాళ్ళు చదువుకుని ఉన్నత రంగాలలో రాణిస్తేనే కుటుంబాలు బాగుపడతాయి. బాల్యవివాహానాలను అరికట్టడానికి అందరూ ముందుకు రావాలి.

**- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా**

# సాంకేతిక చేయూతతో కులవృత్తుల అభివృద్ధి

**దాడిశెట్టి శ్యామ్ కుమార్**

భారతదేశంలో కుల వ్యవస్థ అనేది పూర్వకాలం నుండి వ్యక్తుల సమూహాలు, బ్రతుకుతెరువు కోసం చేసే పనులను బట్టి, వృత్తి ప్రాతిపదికన వ్యవస్థీకృతమైనటువంటి సాంఘిక, సామాజిక శ్రమ జీవన విధానాలకు ప్రతిబింబాలుగా నిలుస్తూ ఉంటాయి. కాలగమనంలో గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో మానవ జీవన శైలికి కావాల్సిన అవసరాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సమాజంలో అనేక పెనుమార్పులు చోటుచేసుకుంటూ మానవ సహజ సామర్థ్యాలతో పాటు వృత్తి నైపుణ్యాలు వస్తువు ఉత్పత్తిల్లో నూతన విధానాలు గోచరిస్తూ కులవృత్తుల్లో ఆధునిక సాంకేతిక యంత్ర పరికరాలు ఉపయోగించడంవల్ల వస్తు ఉత్పత్తికి సంబంధించినటువంటి పని చేసేవారి సంఖ్య సహజంగా కొంత తగ్గి ఉండవచ్చు. కానీ పూర్తిగా కులవృత్తుల్లోకి సాంకేతిక ఉపకరణాలు అందుబాటులోకి రావడం తక్కువ సమయంలో ఎక్కువ వస్తు ఉత్పత్తులను తయారు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. గ్రామీణ మారుమూల ప్రాంతాల్లోని కులవృత్తుల్లోకి సాంకేతిక విధానాలు రావడం వల్ల సాధారణ కులవృత్తులు చేసే పనివారికి పనులు తగ్గిపోయాయి అనే వాదనలు లేకపోలేదు. దీనికి కారణం కులవృత్తుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనులుబాటు ఉన్న వారి దగ్గరే సాంకేతిక ఉపకరణాల వినియోగం నిక్షిప్తమై ఉండడం దాన్ని ఉపయోగించే వ్యవస్థమీద పూర్తి అవగాహన సరిపడా వినియోగం కొంతమంది సాధారణ కులవృత్తుల వారికి లేకపోవడంతో సాంకేతిక ఉపకరణాలు వస్తు ఉత్పత్తులలో కూలీలను గణనీయంగా తగ్గించిఉండవచ్చు.ఈ క్రమంలో సాంకేతిక ఉపకరణాలు అందిపుచ్చుకోలేని వారుకొందరు కులవృత్తి పనులు వదిలేసి వేరేపనుల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిపోతున్నారు అనే భిన్నఅభిప్రాయాలు తరచూ వినిపిస్తుండడం గమనార్హం.అయితే ప్రస్తుత సమాజంలో టెక్నాలజీ మొత్తం ప్రపంచాన్ని శాసిస్తుంది అని అనుకోవడం సరైనదేనా కాదా అనే అంశంలో టెక్నాలజీ అందుబాటులోకి వచ్చినప్పటికీ, కుటీర పరిశ్రమలతో పాటు చేనేత, వడ్రంగి, కుమ్మరి, కమ్మరి, లాంటి అనేకరకాల కులవృత్తులలో ఆధునిక యాంత్రిక టెక్నాలజీ యంత్ర పరికరాలు వినియోగం పెరుగుతున్న జనాభా దృష్ట్యా అవసరమైనదే మానవుడు దాన్ని సరైన రీతిలో వినియోగిస్తే టెక్నాలజీ అవసరం ఉంటుంది. లేకుంటే వినియోగంలోకి రాకుండా పోతుంది కాబట్టి టెక్నాలజీ మానవ నిర్వహణ పద్ధతినిబట్టి ఉంటుంది. కానీ టెక్నాలజీ పూర్తిగామానవుని మీద ఆధిపత్యం చలాయించడం అనేది దాదాపుగా ఉండకపోవచ్చు. ఒకప్పుడు కులవ్యవస్థతో వ్యవస్థీకృతమైన గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో సైతం కులవృత్తులతో నిరంతరం వారికి అనునిత్యం చేతినిండా పని నిండుగా ఉండేది.దీనికి ప్రధాన కారణం అప్పుడు యంత్ర సాంకేతికత విధానం అంతగా



లేకపోవడం ఉత్పత్తి చేసే వస్తువులు చేతులతోనే కాకుండా రకరకాల సాంప్రదాయ పనిముట్లను ఉపయోగించేవారు. కాలక్రమేణా పనిముట్ల వాడకంతోపాటు ఆధునిక సాంకేతికత తోడవడంతో శ్రమ కాస్త తక్కువై వస్తుఉత్పత్తి మరింత సులభతరమైంది. కానీ గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో కొందరిలో సాంకేతిక యంత్ర పరికరాల వినియోగం నైపుణ్యాలపై తగినంత పట్టులేకపోవడమే కొంత గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో పనులు కరువైపోయిన పరిస్థితి ఏర్పడి ఉండి ఉండవచ్చు. కానీ కేవలం టెక్నాలజీ కులవృత్తుల్లోకి చొచ్చుకు వచ్చి కులవృత్తుల వారికి తగినంత ఆదరణ కరువైంది అనేభావన కేవలం అపోహ మాత్రమే కావచ్చు. ఏది ఏమైనప్పటికీ సాంకేతికత కూడిన యంత్రపరికరాలు గ్రామీణ మారుమూల ప్రాంతంలోకి రావడం వాటి వినియోగం నైపుణ్యాలను తగినంతగా కులవృత్తుల వారుమరింత అందిపుచ్చుకోవాల్సిన అవసరముంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని కుటీర పరిశ్రమలలో ఆధునిక సాంకేతిక యంత్ర పరికరాలపై గ్రామీణ ప్రజల్లో ప్రతిఒక్కరు అవగాహన నైపుణ్యాలను కలిగే విధంగా ప్రయత్నిస్తే గ్రామీణ ప్రాంతం కుల వృత్తుల్లో కూడా సాంకేతిక యంత్ర పరికరాలు ఉపయోగించే వ్యవస్థమీద ప్రతి ఒక్కరికి పట్టు దొరుకుతుంది. అయితే మారుతున్న కాలానుగుణంగా సమాజంలో వస్తున్న మార్పులకు కొత్త తరం ఆలోచన విధానాలకు అనుగుణంగా ప్రత్యేకమైన కులం వారే నిర్దిష్టమైన పనులు చేయాలనే నియమాలున్నట్టు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో కొన్ని సందర్భాల్లో కనిపించడం లేదు.దీనికికారణం కుల వృత్తుల్లో ఆధునిక సాంకేతికత అభివృద్ధి చెందినట్లు మానవ ఆలోచన విధానాల్లో కూడా పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి కాబోలు.కానీ ఎక్కువశాతం ఒకేమార్గాన్ని కాకుండా ఆయా విషయాల్లో సాధించిన నైపుణ్యాలతో కులాన్ని ప్రాతిపదికగా తీసుకోకుండా సాధ్యమైనంతగా విభిన్నరంగాల్లోకి ఉపాధి అవకాశాల కోసం వెళ్తుండడం సర్వసాధారణంగా గోచరిస్తుంది. ప్రభుత్వాలు కూడా వృత్తి నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించి వృత్తిపరమైన విషయాల్లో వస్తున్న ఆధునిక పోకడలకు అనుగుణంగా టెక్నాలజీపై అవగాహనతోపాటు సరైన నైపుణ్యంతో యంత్ర ఉపకరణాలను వినియోగించే విధానాన్ని కులవృత్తుల వారితోపాటు అందరికీఅందించాలని ఆలోచిస్తుండడం అభినందనీయం.గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో కులవృత్తుల వారు వస్తువులు ఉత్పత్తి చేసుకునే క్రమంలో సాంకేతికతను వినియోగించేతీరు అందరికీ సులభతరంగా ఉంటే తప్పనిసరిగా గ్రామీణవ్యవస్థలో కూడా ప్రతి ఒకరికి చేతినిండా పని తప్పనిసరిగా ఉంటుందేమో. కాబట్టి టెక్నాలజీ కేవలం మానవుని సహాయకారిగా ఉండి శ్రమను తగ్గిస్తుంది తప్ప కులవృత్తులను శాసించే విధంగా మాత్రం ఉండదేమో. అయితే ఆధునిక టెక్నాలజీ పెరుగుతున్న మానవ అవసరాలకు ఉపయోగకరమైనది కానీ టెక్నాలజీ కుల వృత్తుల పనులలో కొంత మానవ భాగస్వామ్యాన్ని తగ్గించాయి తప్ప మొత్తానికే మానవ ప్రమేయం లేకుండా టెక్నాలజీ వినియోగం అనేది సాధ్యం కాదు అని అనిపిస్తుంది. ఈ క్రమంలో రాబోవు కాలాల్లో పూర్తిస్థాయిలో మారుతున్న కాలానికి అనుగుణంగా కుల వృత్తిలో వస్తున్న ఆధునిక యాంత్రిక సాంకేతిక ఉపకరణాల వినియోగం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనే తిరిగి అనేక ఉపాధి అవకాశాలకు ఆస్కారం ఉంటుంది. తద్వారా విభిన్న రకాల కుల వృత్తుల వారికి ఆర్థిక స్వావలంబన దిశగా సామాజిక స్థితిగతులు మెరుగుపడతాయని ఆశించవచ్చు. ●

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మన ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)




## పీఎం జన్మన్ పనుల తనిఖీ



పాడేరు,మే 6, ప్రభాతవార్త: అల్లూరి జిల్లా చింతపల్లి మండలం లంబసింగి ప్రాంతంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా పీఎం జన్మన్ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల పనులు ను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ భూమి, స్థల సమస్యపై వివరాలు అడిగి తెలుసుకుని, గ్రామస్థులతో చర్చించారు. లంబసింగి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద పీఎం జన్మన్ సైట్ ఏర్పాటుకు సంబంధించి తలెత్తిన సమస్యపై గ్రామస్థులతో ప్రాజెక్ట్ అధికారి ప్రత్యేకంగా సమావేశమ య్యారు. స్థానికుల వినతులను పరిగణనలోకి తీసుకున్న ఆయన, సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు. ప్రతిపాదిత సైట్ పక్కనే ఉన్న భూమికి సంబంధించిన పూర్తి వివరాలను రెండు రోజుల్లోగా నివేదించాలని స్థానిక తహశీల్దార్‌ను ఆదేశించారు. హాస్టల్ భవన నిర్మాణ పరిశీలన: అనంతరం లంబసింగిలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. అక్కడ పీఎం జన్మన్ నిధులతో నిర్మిస్తున్న నూతన హాస్టల్ భవన పనులను పీఓ నిశితంగా పరిశీలించారు. నాణ్యతపై ఆదేశాలు,: హాస్టల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. గిరిజన విద్యార్థినులకు విద్య, వైద్యం, అలాగే మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఐటిడిఏ అధికారితో పాటు ఏపీ ఎస్ ఎస్ఏ అధికారి స్వామి నాయుడు ,రెవెన్యూ సిబ్బంది, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ విభాగ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధారణతో సురక్షిత ప్రయాణం : ఎస్ఐ




డుంబ్రిగూడ, మే 6 ప్రభాతవార్త: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తోనే సురక్షిత ప్రయాణం అని స్థానిక ఎస్సై సురేష్ చెప్పారు. మండలంలోని కించమండ వారపు సంతలో బుధవారం హెల్మెంట్ వినియోగం రోడ్డు భద్రతపై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అమిత్ బర్గర్ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహన్ న కలిగిన ప్రతి ఒక్క వ్యక్తి హెల్మెట్ ధరించి ప్రయాణించడం సురక్షిత ప్రయాణం అని వాటి యొక్క ప్రాముఖ్యతపై అవగాహన పరచడం జరుగుతుందని ఆయన తెలిపారు. బుధవారం సంతలోని సుమారు 100 బైక్లతో ర్యాలీ నిర్వహించి రోడ్డు భద్రతపై నియమాలు పాటించాలని రోడ్డు ప్రమాదాల నివారణ మన అందరి బాధ్యతని ఇటువంటి కార్యక్రమానికి వాహనదారులందరూ సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వాహనదారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ డానియల్ మరణం తీరనిలోటు



పాడేరు,మే6, ప్రభాతవార్త: జి.మాడుగుల మండలం జోహార్లు గ్రామ నివాసి "పాస్టర్" డానియల్ మరణించడం వలన అల్లూరి జిల్లా పాస్టర్స్ ఫిలోసిప్ ఫౌండర్ డాక్టర్. టి. స్టీఫెన్ , యొక్క సూచన మేరకు. పాస్టర్ డానియల్,యొక్క జ్ఞాపకర్ధ ప్రార్ధనకు హాజరై కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా పిలోషిప్ తరపున. ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫెలోషిపు జనరల్ సెక్రెటరీ పాస్టర్ వి. మత్స్య రాజు, ట్రెజరర్. పాస్టర్ పి డేవిడ్ రాజు, జిల్లా నాయకులు పాస్టర్ జి. రాజేష్, పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య గెస్ట్ టీచర్లను రెన్యువల్ చేయాలి

పాడేరు,మే 6, ప్రభాతవార్త: అల్లూరి జిల్లాలోని 17 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్ల లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్ టీచర్లను తొలగించేందుకు జారీ చేసిన నోటిఫికేషన్‌ను తక్షణం రద్దు చేసిన ఐటిడిఎ పిఓ నిర్ణయాన్ని ఆదివాసీ గిరిజన సంఘం హర్షం వ్యక్తం చేస్తుందని జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నరస పేర్కొన్నారు. 2022 విధులు నిర్వహిస్తున్న వారిని అకారణంగా టెర్మినేషన్ చేస్తూ స్కూల్ ప్రిన్సిపల్స్ ఆదేశాలు జారీ చేయడం ఏకలవ్య మోడల్ స్కూల్ నిబంధనలకు విరుద్ధమైనది. ఉత్తర భారతదేశం నుంచి వచ్చిన కొంతమంది ప్రిన్సిపల్స్ తమకు కావలసిన వారిని ఏకలవ్య విద్యా సంస్థలో నియమించుకోవడం కోసం స్థానికంగా గతం నుంచి విధులు నిర్వహిస్తున్న వారిని టెర్మినేషన్ చేయడం అన్యాయమనీ అంతేకాకుండా వారి స్థానాల్లో కొత్తవారిని నియమించడం కోసం నోటిఫికేషన్ జారీ చేయడం మరి దారుణం.. గతంలో ఈ అన్యాయమైన నోటిఫికేషన్‌పై తీవ్రంగా వ్యతిరేకత తెలియజేస్తూ పి. ఓ ఐ. టి. డి. ఏ వారికీ పిర్యాదు చేయడం జరిగింది. గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచి ప్రభుత్వం తీసుకున్న ఈ సానుకూల నిర్ణయాన్ని అమలు చేయడం ద్వారా 115 మంది గెస్ట్ ప్యాకల్టీ కి ఉపాధి లభించడం తోపాటు ఉద్యోగ భద్రత కల్గిందని అన్నారు. 2022నుండి విధులు నిర్వహిస్తున్న గెస్ట్ టీచింగ్ ఫ్యాకల్టీ ను రెన్యూవల్ చేయాలాని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల విద్యార్థుల చదువు మరింత స్థిరంగా కొనసాగుతుందన్నారు. స్థానిక పరిస్థితులు, విద్యార్థులతో ఏర్పడిన బంధం, అనుభవం వంటి అమూల్యమైన అంశాలు కాపాడబడ్డాయి. విద్యార్థుల భవిష్యత్తుపై వచ్చిన అనవసర ఆందోళన తొలగించబడింది. ఇప్పటికీ ప్రాథమిక విద్యా పునాదిలో నాణ్యత లేకపోవడం వల్ల నార్త్ ఇండియన్ టీచర్స్ వచ్చి క్లాసులో బోధించడం వల్ల కమ్యూనికేషన్ గ్యాప్ తీవ్రంగా ఏర్పడింది ఇటువంటి పరిస్థితుల్లో స్థానిక గెస్ట్ ఫ్యాకల్ట్స్ రోల్ చాలా ముఖ్యమైనది. ఈ సందర్భంగా గెస్ట్ టీచర్లందరికీ తక్షణం రెన్యూవల్ చేసి, వారి సేవలను సకాలంలో గుర్తించి స్థిరత్వం కల్పించాలని ప్రభుత్వాన్ని మరోసారి కోరుతున్నాం.

## పెదజడుమూరులో ముగిసిన భూ వివాదం



గూడెం కొత్తవీధి, మే 6 (ప్రభాతవార్త) : మండలంలోని పెదజడు మూరులో గత కొంతకాలంగా సోదరుల మధ్య నెలకొన్న భూవివాదం పరిష్కార దిశగా ముందడుగు పడింది. పిండి లక్ష్మణరావు, పిండి బాలకృష్ణల మధ్య పూర్వీకుల ఆస్తి పంపకాలపై ఉన్న వివాదాన్ని పరిష్కరించేందుకు తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు ఆధ్వర్యంలో మండల స్థాయి సమన్వయ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇరు పక్షాలు తమ అభిప్రాయాలను అధికారుల ముందు వెల్లడించాయి. పరస్పర అంగీకారంతో భూమిని పంచుకోవడానికి ఇద్దరు సోదరులు సిద్ధమైనట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ వివాదాన్ని శాంతియుతంగా ముగించేందుకు అధికారులు ఇరు వర్గాలకు కౌన్సెలింగ్ ఇచ్చి ఒప్పించారు. సయోధ్య కుదిరిన నేపథ్యంలో, భూమిని అధికారికంగా పంపిణీ చేసేందుకు వచ్చే వారం సర్వే నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, మండల అభివృద్ధి అధికారి రమణ బాబు పాల్గొని ఇరు వర్గాలను సమన్వయం చేశారు.

## శ్రమదానంతో మెచ్చగూడ గ్రామస్థుల వంతెన నిర్మాణం



అరకు రూరల్, మే 6, ప్రభాతవార్త : అల్లూరి సీతారామరాజు జిల్లా లో అధికారుల నిర్లక్ష్యం గిరిజనుల పాలిట శాపంగా మారుతుంది. తరాలు మారుతున్నా.. గిరిజన ప్రాంతాల అభివృద్ధి మాత్రం కానరావడం లేదు. గిరిజన అభివృద్ధి కొరకు ప్రభుత్వాలు నిధులను మంజూరు చేస్తున్నప్పటికీ, సమస్యల పరిష్కార విన్నపానికి అధికారులు కనీస స్థాయిలో స్పందించక పోవడంతో ఆదివాసీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గిరిజనులు శ్రమదానం నిర్వహించి, సొంత నిధులతో మౌలిక సదుపాయా లను కల్పించుకుని, నిర్లక్ష్య అధికారులకు కనువిప్పు కల్పించి, ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తు న్నారు. అరకులోయ మండలం మాడగడ పంచాయతీ పరిధిలో ఉన్న మారుమూలకు గ్రామం మెచ్చగూడ గ్రామమే ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. గ్రామంలో 18 కుటుంబాలు ఉండగా, సుమా రు వందమంది గిరిజనులు నివసిస్తున్నారు. అయితే మెచ్చగూడ గ్రామంకు కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, ఒక్కోసారి ప్రాణాలను కూడా కోల్పోతున్నారు. ముఖ్యంగా రోడ్డు, వాగుపై వంతెన లేకపోవడంతో గ్రామానికి చెందిన గిరిజనులు మృత్యువాత పడుతున్నారు. దీంతో తమ సమస్యను పరిష్కరించాలని జిల్లా అధికారులను పలుమార్లు మెచ్చగూడ గ్రామస్తులు కోరినప్పటికీ ఫలితం లేకపోవడంతో, విసుగి చెందిన గ్రామస్తులు చివరికి గ్రామంలో సమావేశమై శ్రమదానం తో రహదారిని ఏర్పాటు చేసుకున్నారు. అలాగే గ్రామస్తులు సొంత నిధులు ఏర్పాటు చేసుకొని సుమారు 12 లక్షల రూపాయల వ్యయంతో గ్రామం ముందు ఉన్న వాగుపై వంతెనను సైతం నిర్మించుకొని ఆదర్శంగా నిలిచారు. ఎవరో వచ్చి తమను ఆదుకుంటారని ఎదురుచూసిన తమకు నిరాశే ఎదురైందని , చివరికి గ్రామంలో వైద్యం అందక గతం లో భార్యా, భర్తలు వేరువేరుగా మృతి చెందారని, అలాగే అప్పుడే పుట్టిన ఓ చిన్నారి ని వైద్య సేవలు కోసం ఆసపత్రికి తీసుకెళ్లే లోపు ప్రాణాలను విడిచిపెట్టిందని దీంతో చేసేది లేక అప్పులు చేసి, ఉన్న కొద్దిపాటి బంగారాన్ని సైతం అమ్ముకొని నిధులను ఏర్పాటు చేసుకొని వాగుపై వంతెనను నిర్మిస్తున్నామని మెచ్చగూడ గ్రామ గిరిజనలు ఆవేదన చెందుతూ పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాము ఏర్పాటు చేసుకున్న మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా, బీటీ రోడ్డు గానైనా మార్చాలని విజ్ఞప్తి చేస్తున్నారు.







**బంగారాలు తాకట్టు పెట్టి మౌలిక సదుపాయాలు:** కల్పించుకుంటున్నాం. మెచ్చగూడ గ్రామానికి రహదారి వంతెన నిర్మాణానికి అధికారులు స్పందించక పోవడంతో గ్రామస్తులు అంతా ఏకమై సొంతంగా విరాళాలు సేకరించుకొని బంగారాలు తాకట్టుపెట్టి నిధులు సమకూర్చుకొని వంతెనలను నిర్మించుకున్నాం.

**కొర్ర గులాబీ, గ్రామ మహిళ**



**అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదు..** గ్రామ సమస్యలపై పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికీ, కనీసం స్పం దించలేదు. అధికార నిర్లక్ష్యం వలన గ్రామస్తుల ప్రాణాలు కూడా కోల్పోయాయి.

**పెట్టలి మార్టిన్, మెచ్చగుడ గ్రామస్తుడు.**

## రెవెన్యూ అంశాలపై ఉద్యోగులకు అవగాహన : జేసీ



పాడేరు,మే 6, ప్రభాతవార్త: అల్లూరి జిల్లాలోని రెవెన్యూ యంత్రాంగం మరింత సమర్ధ వంతంగా పనిచేసేలా, పారదర్శకతతో కూడిన సేవలను ప్రజలకు అందించేలా జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ సంబంధిత అధికారులకు సిబ్బందికి ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన కలెక్టరేట్ కార్యాలయం లోని వివిధ సెక్షన్ల సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీపూజ మాట్లాడుతూ కార్యాలయ పనిదినాల్లో పాటించవలసిన నిబంధనలు, రికార్డుల నిర్వహణపై కీలక ఆదేశాలు జారీ చేశారు.

**శిక్షణలోని ముఖ్యాంశాలు,**

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పి.జి.ఆర్.ఎస్ ఆర్.టి.జి.ఎస్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. బాధితులకు సంతృప్తికరమైన సేవలందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. రికార్డుల నవీకరన: రెవెన్యూ రికార్డుల అప్డేషన్ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని, ప్రతిష్టంగా, ప్రతి ఫైలును క్రమపద్ధతిలో నిర్వహించాలని ఆదేశించారు. సిబ్బంది సెలవుల నిర్వహణ, కార్యాలయంలో సి.ఎల్ , ఈ.ఎల్ వంటి సెలవుల రిజిస్టర్లను, సర్వీస్ రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని, అటెండెన్స్, ఇతర రిజిస్ట్రార్ల మెయింటెనెన్స్ విషయంలో నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. ఫైల్స్ పంపిణీ, పర్యవేక్షణ, వివిధ విభాగాల మధ్య ఫైల్స్ పంపిణీ ప్రక్రియ వేగవంతంగా జరగాలని, కార్యాలయ పనివేళల్లో సిబ్బంది తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. పారదర్శకతతో రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఎక్కడా జాప్యం జరగకుండా, ప్రజలకు జవాబుదారీతనంతో సేవలు అందించాలని ఆమె అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వరరావు మాట్లాడుతూ కార్యాలయపల్లి దినాల్లో ఫైల్స్ పంపిణీ సంబంధిత అధికారుల ద్వారా మాత్రమే పంపిణీ జరగాలని, తప్పనిసరిగా ఈ ఫైలింగ్ విధానం ప్రతి ఒక్కరు నిర్వహించాలని, ఫైల్స్ పై అధికారికి పంపినప్పుడు ముందుగానే ఒకటికి రెండుసార్లు ఫైళ్లను పరిశీలించుకుని ఆ తర్వాత పై అధికారులకు పంపించే మార్గం చూడాలన్నారు. సెలవులు వినియోగించుకోవాలనుకున్నవారు తప్పనిసరిగా ముందుగా సంబంధిత కార్యాలయ అధికారి వారికి తెలియపరచి సెలవులో వెళ్లాలని ఆదేశించారు. తప్పనిసరి అవసరమైతే తప్ప ఫోన్లో మెసేజ్లు పంపించే విధానాన్ని మానుకోవాలని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి (ఎఫ్ఏసి), ఎం వి ఎస్ లోకేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు, కలెక్టరేట్ సూపర్డెంట్ లక్ష్మణరావు, పి జి ఆర్ ఎస్, డిప్యూటీ తాసిల్దార్ పోల్ రాజ్ , వివిధ సెక్షన్ల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ సిబ్బంది నిర్వాకం .. పామాయిల్ రైతుకు నష్టం



కొయ్యూరు, మే 6, ప్రభాతవార్త : ముందుగా ఇటువంటి సమాచారం ఇవ్వ కుండా కొయ్యూరు విద్యుత్ శాఖ సిబ్బంది తీసుకున్న ఏకపక్ష నిర్ణయం తమకు తీవ్ర నష్టం కలిగిస్తుందని పామా యిల్ తోట రైతు బొంతు సుబ్రహ్మణ్యేశ్వరరావు కుటుంబం వాపోతోంది. వివరాలు ఇలా ఉన్నాయి. కాకరపాడు విద్యుత్ సబ్ స్టేషన్కు పొరుగున గల రాజవొమ్మం గి మండలం నుండి విద్యుత్ సరఫరా అవుతుంది. అయితే విద్యుత్తు లైన్లకు అంతరాయం కలగకుండా విద్యుత్‌శాఖ సిబ్బంది నిర్వ హించే జంగిల్ క్లియరెన్స్‌లో భాగంగా రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామానికి చెందిన బొంతు సుబ్రహ్మణ్యేశ్వరరావుకు చెందిన పామాయిల్ తోటలోని సుమారు 22 మొక్కల మట్టలను పరిమితికి మించి మువ్వల వరకు ఎటువంటి సమాచారం లేకుండా కాకరపాడు విద్యుత్‌శాఖ సిబ్బంది నరికేసారని, తాము వారిస్తున్నా.. వినలేదని యజమాని రైతు భార్య లక్ష్మీ వాపోయారు. దీనివలన పంట దిగుబడి పూర్తిగా తగ్గిపోయి, ఏడాదికి సుమారు రూ.రెండు లక్షల వరకు నష్టం వాటిల్లుతుందని వాపోయారు. ముందే హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా తాము 78 పామాయిల్ చెట్లను కోల్పోయామని, ఇప్పుడు విద్యుత్ శాఖ సిబ్బంది నిర్వాకం వలన మరొక 22 చెట్లను కోల్పోవలసి వస్తుందని ఆమె కన్నీరుమున్నీరవుతున్నారు. తమకు నష్టపరిహారం ఇచ్చేవరకు న్యాయ పోరాటాన్ని ఆపేది లేదని, తాము పోలవరం కలెక్టర్‌ను కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని వివరించనున్నట్టు ఆమె తెలిపారు.

## మలేరియా నివారణ చర్యలకు సహకరించాలి



కొయ్యూరు, మే 6, ప్రభాతవార్త : ఏజెన్సీ గ్రామాలలో మలేరియా జ్వరాల నివారణకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపిక చేసిన గ్రామాల్లో స్ప్రేయింగ్ కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందని, ప్రజలు అందుబాటులో ఉండి మలేరియా సిబ్బంది చేపట్టే స్ప్రేయింగ్‌కు సహకరించడం తోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ ఉండకుండా చూసు కోవడం. దోమ తెరలు సక్రమంగా ఉపయోగించడం. దోమల నివారణ మందులు వాడటం మొదలైన రక్షణ తప్పనిసరిగా పాటించాలని డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్ సూచించారు. మండలంలోని డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మలేరియా ఉధృతి అధికంగా వున్న గదబపాలెం పంచాయతీ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. గ్రామములో స్ప్రేయింగ్ ప్రగతి ,డ్రై డే కార్యక్రమం అమలు , రక్తపూతల సేకరణ సమాచారంతో పాటు మలేరియా బాధితుల వివరాలను పంచాయతీ సిబ్బంది, ఆరోగ్యశాఖ సిబ్బందితో సమీక్షించారు. తక్షణమే దోమతెరల పంపిణి చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. వ్యాధి లక్షణాలు కనపడితే వెంటనే వైద్యులను సంప్రందించాలని గ్రామస్థులకు సూచించారు.

## ఆశవర్కర్ వరహాలమ్మను పరామర్శించిన జనసేన నేతలు



డుంబ్రిగూడ, మే 6, ప్రభాతవార్త: ఆశ వర్కర్‌గా విధులు నిర్వహిస్తున్న గుజ్జల వరహాలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ అరకులోయ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. విషయాన్ని తెలుసుకున్న మండల జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోటేశ్వరరావు కొండల రావు నరేష్ బుధవారం ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు పొంది త్వరగా కోలుకోవాలని ఆశ వర్కర్‌గా తన విధులను మరింతగా గిరిజన వ్యాధిగ్రస్తులకు సేవలందించాలని వారు ఆకాంక్షించారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఎస్ఏకు వార్డెన్ బాధ్యతలా?




గూడెంకొత్తవీధి, మే 6, (ప్రభాతవార్త) : స్కూల్ అసిస్టెంట్‌కు విధివిధానాలకు విరుద్ధంగా వార్డెన్ బాధ్యతలు అప్పగించిన ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. పై అధికారుల నుంచి ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు లేకుండానే హెచ్ఎం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవలే గ్రేడ్॥ నుండి స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన ఒక ఉపాధ్యాయునికి, ఆరు నెలలు కూడా పూర్తికాకముందే వార్డెన్ బాధ్యతలు అప్పగించడం పట్ల ఉపాధ్యాయ వర్గాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. పాఠశాలలో ఎస్జీటీలు, పీడీలు , పీఈటీలు ఉన్నప్పటికీ, వారికి అవకాశం ఇవ్వకుండా ఈ నిర్ణయం తీసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికే పాఠశాలలో పదో తరగతి ఫలితాలు 70 శాతానికి పడిపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం సబ్జెక్టు టీచర్లకు అదనంగా వార్డెన్ బాధ్యతలు అప్పగిస్తే, బోధనపై ప్రభావం పడి మిగిలిన ఫలితాలు కూడా దెబ్బతినే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, డిప్యూటీ వార్డెన్ పదవిని కూడా స్కూల్ అసిస్టెంట్‌కు అప్పగించడం వెనుక "అనుచిత లావాదేవీలు" జరిగాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో పాఠశాల నిర్వహణపై తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పాడేరు పండుగకు చుట్టాలను రమ్మనాలా... వద్దా ?



**ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు అమర్**

పాడేరు,మే 6, ప్రభాతవార్త: అల్లూరి జిల్లాలో గ్యాస్ వినియోగదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ప్రజలను ఆకలితో పస్తులుంచొద్దని ప్రభుత్వాన్ని ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు అమర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దేశంలో చమురు నిల్వలు సరిపడా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు గ్యాస్ దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర చమురు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ సుజాత శర్మ మాటల్లో మార్చి నుండి దేశం ఎల్పీజి ఉత్పత్తులు 30 శాతం ఉన్నా యని దేశంలో చమురు కొరత లేదని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నదని,రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఎల్. పి జి గ్యాస్‌కు ఇబ్బంది లేదని కొరత లేదు అని చెప్తూనే ప్రజలను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రోజున్నర లో గ్యాస్ సిలెండర్ డెలివరీ ఇవ్వాలని అంటారు.పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రజలు భయాందోళన చెందవద్దు తప్పుడు ప్రచారాలు వినవొద్దు అని చెప్తారు. రోజుకు 2 లక్షలకు పైబడి డెలివరీలు అవుతున్నాయని అంటారు.ఇలాంటి మాట లు ప్రజలను మభ్య పెట్టడమే తప్ప మరొకటి కాదని అమర్ అన్నారు. బ్లాక్ మార్కెట్‌ను నియం త్రించాలని ఓటీపీ పద్ధతిని తీసుకురావటం జరిగిందని ఈ కే వై సి తప్పని సరి చేయటంతో ప్రజలు ఓటీపీలు రాక సాంకేతిక లోపాలు, ఇబ్బందులతో ప్రజలు,చిన్నారి పిల్లలు ఆకలితో పస్తులుంటున్నారని మండిపడ్డారు.బ్లాక్ మార్కెట్ ను నియంత్రించాలంటే నిఘావర్గాలతో వెంటపెట్టుకొని అటువంటి చర్యలకు పాల్పడేవారిని గుర్తించి చర్యలు తీసుకోవాలేతప్ప ప్రజలను ఇబ్బందులకు గురిచేయకూడదని ఆయన మండిపడ్డారు. పట్టణ ప్రాంతంలో 25 రోజులకు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకు రిఫిల్ కు అవకాశం తప్ప మధ్యలో గ్యాస్ అయిపోతే బుకింగ్ అవ్వదని ఆదేశాలు ఇవ్వటం సరైన పద్ధతి కాదని అన్నారు.ఒక్కొక కుటుంబం లో 6,7 గురుఉంటారు,అలానే తమ ఇళ్లకు చుట్టాలు వస్తారు అందులోని ప్రస్తుతం వేసవి సెలవులు తమ సొంత గ్రామాలకు వెళ్తుంటారు.అలాంటప్పుడు తక్కువ రోజులకే గ్యాస్ అయిపోతుంది. అలాంటి తరుణంలో గ్యాస్ ఇవ్వకపోతే మరి ఆకలితో ఉండటం తప్ప మరొక మార్గం లేదు.కాబట్టి ఇలాంటి నిర్ణయం ప్రజలను ఇబ్బంది పెట్టడం అవుతుందని అన్నారు.కాల్ సెంటర్ కి కాల్ చేస్తే 4 గంటలు తర్వాత చేయండి అని రోజులు తరబడి కాలం వెళ్ళబుచుతున్నారు తప్ప సమస్య పరిష్కారం అవ్వటం లేదు.బుకింగ్ 45 రోజులు అయిన తరువాత డిఎసి మెసేజ్ రావటానికి మరో 20 నుండి 25 రోజులు పడుతుందని ఇలాంటి తరుణంలో ప్రజలు గ్యాస్ లేక తమతో పాటు వారి పిల్లలను ఆకలికి పస్తులుంచుతున్నారని అమర్‌అన్నారు. ప్రధానంగా పాడేరు పట్టణంలో అయితే ఈ నెలలో శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతర మహోత్స వాలు ఉన్నందున సుదీర్ఘ ప్రాంతాల నుంచి ఒక్కొక్క కుటుంబంలో తమ కుటుంబీకులు పదుల సంఖ్యలో పాడేరు చేరుకుంటారు. ఇలాంటి తరుణంలో గ్యాస్ దొరకక పాడేరు పట్టణ ప్రజలు తీవ్ర అవస్థలు గురవుతూ పాడేరు అమ్మవారి జాతరకు చుట్టాలని రావద్దు అని చెప్పలేక రమ్మని చెప్పే ధైర్యం చేయలేక అయోమయంలో ఉన్నటువంటి పరిస్థితి నెలకొన్నది. జిల్లాస్థాయి అధికారులు సాంకేతిక లోపాలని కొంచెం సవరించాలని ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు మాన్యువల్ పద్ధతిలో తక్షణమే గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు ఆలస్యం చేయకుండా అందించాలని డిమాండ్ చేశారు. స్పందించి వెంటనే సమస్య పరిష్కారం చేయకపోతే కచ్చితంగా గ్యాస్ సిలిండర్లతో ప్రజల్ని కలుపుకొని ఐటీడీఏ వద్ద పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాల్సి న అవసరం వస్తుందని అమర్ హెచ్చరించారు.

## లంబసింగి పీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ



పాడేరు,మే 6, ప్రభాతవార్త: చింతపల్లి మండలం లంబసింగి పర్యటనలో భాగంగా ఐటిఐ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ బుధవారం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతోపాటు లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని వివిధ విభాగాలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య, వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద రోగులు వేచి ఉండకుండా త్వరితగతిన సేవలు అందించాలని ఆదేశించారు. మందుల నిల్వ పరిశీలన, ఆసుపత్రిలోని ఫార్మసీని తనిఖీ చేసి, అవస రమైన అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అని పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేస్తూ, మందుల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బంది పనితీరు, వైద్యులు సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బయోమెట్రిక్ హాజరును పరిశీలించారు. పేషెంట్లతో ముఖాముఖి, వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడారు. వారికి అందుతున్న వైద్యం, ఇతర సదుపాయాలు సిబ్బంది ప్రవర్తన గురించి అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణలో ఆసుపత్రికి సంబంధించిన వివిధ రికార్డులు, రిజిస్టర్లను నిశితంగా పరిశీలించి, డేటా నిర్వహణలో పారదర్శకత ఉండాలని ఆదేశించారు.

**మెరుగైన సేవలే లక్ష్యం**

అనంతరం ఆయన మాట్లాడుతూ, గిరిజన ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. పీహెచ్‌సీ పరిధిలో పారిశుధ్యం మెరుగుపరచాలని, అత్యవసర సేవల కోసం 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. డాక్టర్ దినేష్ కుమార్, డాక్టర్ వరప్రసాద్, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎమ్స్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిని సెన్సస్ (జనగణన) పరిధిలోకి తీసుకురావాలి

**అధికారులకు కలెక్టర్ నిశాంతి ఆదేశం**



పాడేరు,మే6 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారుల ఆదేశాలు, డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ వారి ఆదేశాలు మేరకు జిల్లాలో సెన్సస్ (జనగణన) ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టి.నిశాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అమరావతి నుండి జరిగిన టెలికాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా ప్రణాళికా అధికారి మరియు జిల్లా సమాచారం పౌర సంబంధాల అధికారి లతో మాట్లాడి పలు కీలక సూచనలు చేశారు.

**ప్రచారానికి ప్రాధాన్యత:**

సెన్సస్ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకోసం ప్రభుత్వ అధికారులు ఇందుకు కావలసిన తగు చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలో టామ్ టామ్: ప్రతి గ్రామంలోనూ దండోరా (టామ్ టామ్) ద్వారా ప్రజలకు సెన్సస్ వివరాలను తెలియజేయాలి. కళాజాత ప్రదర్శనలు వారపు సంతలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో కళాకారుల ద్వారా ఖికళాజాతఖి ప్రదర్శనలు ఇచ్చి అవగాహన కల్పించాలలి తెలిపారు. పోస్టర్లు,కరపత్రాలు, మైకుల ద్వారా ప్రచారం కోసం ఆటోలు, మిని వాహనాలకు మైకులు అమర్చి మండల మరియు గ్రామ స్థాయిల్లో నిరంతరం ప్రచారం చేయాలని తహసిల్దార్లు,మండల స్థాయి అధికారులు, వీఆర్వోలు, వీఆర్ఏలు, ఇతర అధికారులకు జిల్లా రెవిన్యూ అధికారి వారి ద్వారా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారికి సలహాలు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ సెన్సస్‌లో నమోదయ్యేలా చూడాల్సి న బాధ్యత క్షేత్రస్థాయి అధికారులదే" అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎవరూ కూడా ఈ ప్రక్రియ నుండి మినహాయింపు పొందకుండా, పారదర్శకంగా గణన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి (ఎఫ్ఏసి ) ఎంవీఎస్ లోకేశ్వరరావు, సిపిఓ ప్రసాదరావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాదరావు,డిపిఆర్ఓ (ఎఫ్ఏసి ) వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రాఫిక్ కథనం ట్రాప్‌డు

## లేడీ జర్నలిస్టు: పులిట్జర్ ప్రశస్తి



డిజిటల్ 'ట్రాప్'ను కళ్లకు కట్టినట్లు చూపగలిగే ఓ మహిళా జర్నలిస్టు పులిట్జర్ పురస్కార విజేతగా ఎంపికైంది. భారతదేశంలో ప్రధానంగా వృద్ధులను 'డిజిటల్ అరెస్టు' పేరుతో భయభ్రాంతుల్ని చేసి, వింతైన భయంకర అనుభూతుల్ని వారి సమక్షంలో ఆవహింపచేసి డబ్బులు కొల్లకొట్టే ఒక సైబర్ నేరం. ఇలాంటి వాటిలో లక్షలు, కోట్లు సంపద సైబర్ నేరగాళ్లపరం అవుతోంది. ఈ అంశానికి సంబంధించి డిజిటల్ మోసాల తీరు తెన్నులను సంక్షిప్తీకరించి జర్నలిస్టులు సుపర్ణ శర్మ, ఆర్‌కె ఆనంద్‌లు కళాత్మక భావనను తెరకెక్కించారు. పులిట్జర్ పురస్కారం అమెరికాలో అత్యుత్తమ జర్నలిజానికిచ్చే ప్రైజ్. అమెరికాలోని కొలంబియా యూనివర్సిటీ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ జర్నలిజం ఆధ్వర్యంలో ఎంపిక నిర్వహణ ఉంటుంది. అమెరికా మీడియా సంస్థ. బ్లూమ్‌బెర్గ్ కోసం సుపర్ణశర్మ, ఆర్.కె. ఆనంద్‌లతోపాటు నటాలీ ఒబికో పియర్సన్‌లతో కలిసి, ఇలస్ట్రేటెడ్ రిపోర్టింగ్ అండ్ కామెంటరీ విభాగంలో 'ట్రాప్డ్' అనే గ్రాఫిక్ రిపోర్టింగ్ ప్రాజెక్టుకు పులిట్జర్ బహుమతి పొందారు. ఇదొక విచిత్ర కథనం లక్నోకు చెందిన రుచిరా టాండన్‌ను సైబర్ నేరగాళ్లు అధికారులుగా నటిస్తూ ఆమెను ఆరు రోజుల పాటు గృహనిర్బంధంలో ఉంచి ఆమె బ్యాంకు నుంచి డబ్బు రాబట్టేశారు. ఇదే ఉదంతంపై రూపొందించిన గ్రాఫిక్ స్టోరీకి అభినందనలు అందాయి . ఈ కథనానికి సూత్రధారి సుపర్ణవర్మ. ఈమె ఫ్రీలాన్స్ ఇన్వెస్టిగేటిగ్ జర్నలిస్ట్‌గా భారతీయులకెరుకే. సుపర్ణాశర్మది జర్నలిజంలో రెండు దశాబ్దాల ప్రస్థానం. వివిధ ఆంగ్ల పత్రికల్లో పనిచేసిన అనుభవంతో ఇప్పుడు ఇన్వెస్టిగేటింగ్ జర్నలిజంలో రాణిస్తున్నారు. ఇంతకు ముందు వృద్ధుల సంరక్షణలో జరుగుతున్న లోపాలపై, నిర్లక్ష్యంపై ప్రత్యేక కథనాలు అందించి ప్రశంసలనందుకున్నారు. ◻

**ప్రశ్న:** మా అమ్మాయికి 17 సంవత్సరాలు. ఏడాది నుంచి రహస్యంగా ఒక అబ్బాయిని ప్రేమిస్తోంది. మా ఇంటిలో దొంగతనంగా అప్పడప్పుడు మొత్తం రూ. లక్ష రూపాయలు అతనికి ఇచ్చింది. ఆ అబ్బాయికి 25 ఏళ్ల ఉంటాయి. అతనికి కొన్ని వ్యసనాలు ఉన్నాయి. విషయం తెలిసి నిలదీయగా ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించింది. ఆ అబ్బాయి మా అమ్మాయికి మందు పెట్టి వశం చేసుకున్నాడని అనుమానంతో నాటు వైద్యుని ద్వారా మందు తీయించాము. అయినా మార్పు లేదు. ఈ దశలో ఆమెను ఎలా మార్చాలి?

– ఒక సోదరి, కర్నూలు

## వ్యథ మందు పెట్టి వశీకరణం సాధ్యమా?

**జవాబు:** అమ్మా, మీరు ఎదుర్కొంటున్న పరిస్థితి చాలా సున్నితమైనది. ఇది కేవలం 'ప్రేమ" సమస్య కాదు వయస్సు, భద్రత, భావోద్వేగ స్థితి, ఆర్థిక దోపిడీ వంటి అనేక అంశాలు కలిసి ఉన్న పరిస్థితి."మందు పెట్టి వశం చేసుకోవడం" అనేది చాలా వరకు ఒక అపోహ మాత్రమే. వాస్తవానికి ఇలాంటి సందర్భాల్లో ఉద్వేగాలు, ఆకర్షణ ప్రభావితం చేస్తాయి. నాటు వైద్యులు, మందు తీయించడం" వంటి చర్యలు సమస్యను పరిష్కరించవు. అమ్మాయి వయస్సు 17, అబ్బాయి వయస్సు 25, దొంగతనంగా డబ్బు ఇవ్వడం ఉద్వేగ లోపంగా భావించాలి.. ఆత్మహత్య బెదిరింపును తీవ్రమైన అస్థిరతగా చూడాలి.ఈ దశలో తల్లిదండ్రులు ఆమెను తిట్టడం, కొట్టడం, బలవంతంగా అడ్డుకోవడం చేస్తే పరిస్థితి మరింత విషమించవచ్చు. ప్రేమతో మాట్లాడండి. ఆమె భావాలను తక్కువ చేసి చూడకుండా, నెమ్మదిగా మాట్లాడి మార్చడానికి ప్రయత్నం చేయండి."మేము నీకు శత్రువులు కాదు" అన్న నమ్మకం కలిగించాలి. కఠిన నియంత్రణలు పెట్టకండిఫోన్ తీసేయడం, బయటికి పంపకపోవడం వంటి చర్యలు తిరుగుబాటుకు దారి తీస్తాయి. ఆర్థిక నియంత్రణ పెట్టకండి. ఒంటరిగా వదిలేయకండి అయితే ఆమెపై సున్నితమైన పర్యవేక్షణ అవసరం.ఆ అబ్బాయితో సంబంధం ఒక్కసారిగా కట్ చేయడం కాకుండా, నెమ్మదిగా దూరం చేసే విధంగా ముందుకు వెళ్లాలి.ఒక అనుభవజ్ఞుడైన సైకాలజిస్ట్ వద్దకు తీసుకెళ్లండి. అతను కౌన్సిలింగ్ , ప్రత్యేకంగా కాగ్నిటివ్ బిహేవియరల్ థెరపీ ద్వారా ఆమె ఆలోచనలు, ప్రవర్తనలో మార్పు తీసుకుని వస్తారు.ఇది శిక్షతో పరిష్కారమయ్యే సమస్య కాదు. మీ అమ్మాయి ప్రస్తుతం భావోద్వేగ గందరగోళంలో ఉంది. ఈ సమయం లో ఆమెకు మీరు శత్రువులు కాదు, భరోసా ఇచ్చే వ్యక్తులని నమ్మకం కలిగించాలి.ప్రేమతో, ఓర్పుతో, నెమ్మదిగా సరైన దారిలోకి తీసుకురావ డం మాత్రమే స్థిరమైన పరిష్కా రం. అబ్బాయి వ్యసన పరుడు కాబట్టి ఫోటోలు లాంటివి తీసుకుని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది. అలాంటి స్థితిలో పోలీసుల సహాయం తీసుకోండి.



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

## ధర్మబద్ధ జీవనమే ప్రాధాన్యత !



ఆధునిక జీవనశైలిలో మనం ఒత్తిడులు, సమస్యలు ఎదుర్కొంటున్నప్పుడు రాఘవేంద్ర స్వామి చూపిన మార్గం మనకు శాంతి, స్థిరత్వాన్ని అందిస్తుంది. రాఘవేంద్ర స్వామి చిన్ననాటి నుంచే అసాధారణ మేధస్సు, ఆధ్యాత్మిక ఆసక్తి కలిగి ఉండేవారు. ఆయన అసలు పేరు వెంకటనాథ. వేదాలు, శాస్త్రలు తత్వశాస్త్రంలో ఆయనకు ఉన్న పాండిత్యం అనన్య సామాన్యం. తరువాత ఆయన సన్యాసాన్ని స్వీకరించి, మధ్వాచార్యుల ద్వైత సిద్ధాంతాన్ని ప్రజల్లో విస్తరించారు. ఆయన జీవితం సేవా భావంతో నిండినది. భక్తుల కష్టాలను తొలగించడం, వారికి ధైర్యం ఇవ్వడం ఆయన ధర్మంగా భావించేవారు. ఆయన చేసిన అనేక అద్భుతాలు భక్తులలో విశ్వాసాన్ని మరింత బలపరిచాయి. కానీ ఆయన ఎప్పుడూ అద్భుతాలకంటే భక్తి, నీతి, సత్యం మీదే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. రాఘవేంద్ర స్వామి భారత దేశంలో భక్తి, జ్ఞానం, ధర్మానికి ప్రతీకగా నిలిచిన మహానుభావుల్లో ఒకరు. ఆయన జీవితం భక్తులకు మార్గదర్శకం, కష్టాల్లో ఉన్నవారికి ఆశాకిరణం. ."నమ్మిన వారిని నేను ఎప్పటికీ విడిచిపెట్టను" అనే ఆయన సందేశం భక్తుల హృదయాల్లో నిలిచిపోయింది. కర్ణాటకలోని మంత్రాలయం ఆయన బ్రిందావనం ఉన్న పవిత్ర స్థలం, అక్కడికి ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు దర్శనార్థం చేరుకుంటారు.

**రాఘవేంద్ర స్వామి ఉప దేశాలు :**

భక్తి మాత్రమే కాదు, ధర్మబద్ధమైన జీవనం కూడా అవసరం. కష్టాలు వచ్చిన దేవునిపై విశ్వాసం కోల్పోవద్దు. ఇతరులకు సహాయం చేయడం ద్వారా నిజమైన ఆనందం పొందవచ్చు రాఘవేంద్ర స్వామి జీవితం మనకు ఒక స్పూర్తి. భక్తి, సేవ, సత్యం అనే మూడు సూత్రాలను పాటిస్తే, మన జీవితం కూడా సార్థకం అవుతుంది. ◻

**చిట్కా:** • 40 సంవత్సరములవారికి జుట్టు నెరవడం సహజం. 14 నుంచి 40 మధ్యలో నెరిసే జుట్టుకు విటమిన్‌లు, ప్రొటీన్‌లు లోపం కూడా కావచ్చు. ఇన్‌ఫెక్షన్‌వల్ల కూడా జరుగుతుంది.
• తెల్ల వెంట్రుకతీసి వేయదలచినపుడు 4 నుండి 5మి.మీ. మొదల్లో వదిలి మిగతాభాగం తుంచివేయాలి. ఎక్కువభాగం తెల్లవెంట్రుకలైతే వెజ్‌హెర్బల్‌హెయిర్ డై చేయడం తప్పనసరిసరి. ◻



## సెలవులే నైపుణ్యాలకు నెలవు

వేసవి సెలవుల్లో పిల్లలంతా అల్లరే అల్లరి. ఆట, పాటలతో ఇల్లంతా సందడిగా చేస్తారు. ఆ వినోదానికి విజ్ఞానాన్నీ జోడించాలంటు న్నారు నిపుణులు. ఈ సెలవుల్లో వారికి కొన్ని పాఠాలు నేర్పిడం.. చిత్రలేఖనం వేయిడం, ఈ రోజుల్లో స్వీయ రక్షణ చాలా ముఖ్యం. ఆడపిల్లలకైతే మరీనూ, ఎప్పుడు, ఎక్కడ ఎలాంటి ఘటనలు ఎదురవు తాయో తెలీక స్కూళ్లకు, కాలేజీలకు వెళ్లిన పిల్లలు ఇంటికి వచ్చేదాకా గుమ్మం బయట కాపలా ఉండాల్సి వస్తోంది. తమని తాము రక్షించుకునే విధంగా పిల్లల్ని ఇప్పటి నుంచే తీర్చిదిద్దాలి. మంచి, చెడులకు వ్యత్యాసాన్ని చెబుతూ శారీరకంగా, మానసికంగా వాళ్లని శక్తిమంతంగా చేసే మార్షల్ ఆర్ట్స్ క్లాసుల్లో చేర్చాలి. పోటీ ప్రపంచంలో తమని తాము నిరూపించుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాల్సి వస్తోంది. అందుకే మీ పిల్లలకు మక్కువ ఉన్న రంగాల్లో రాణించే విధంగా అవసరమైన నైపుణ్యాలను అందించేలా ప్రయత్నించండి. సెలవుల్లో కూడా తరగతులు, చదువు అంటే పిల్లలకు బోర్ కొట్టేస్తుంది. ఆటా కాకుండా మీరేం నేర్పించాలను కున్నా ఒక టాస్క్‌లా ఇచ్చి అది పూర్తిచేసిన వారికి బహుమతులు ఇవ్వండి. వారిలో నేర్చుకోవాలనే తపన పెరుగుతుంది. సమ్మర్ క్యాంపులకు పంపే ఏర్పాట్లు చేయండి. దీనివల్ల కొత్తవారిని కలవడం, మాట్లాడటం, మంచిగా మసలుకోవడం వంటివి నేర్చుకుంటారు తెలియని వాళ్లతో పిల్లల్ని ఎలా పంపుతాం. అని భయపడితే అమ్మమ్మ, నాన్నమ్మల దగ్గరకు పంపండి. ◻

## చిలగడదుంప క్యాప్సికం కూర



**కావాలసిన పదార్థాలు:**

కావలసిన పదార్థాలు: చిలగడదుంపలు: పావు కిలోక్యాప్సికం: మూడు (మీడియం సైజువి)
నూనె: టేబుల్ స్పూన్, పోపు దినుసులు: స్పూను
ఎండు మిరపకాయలు: రెండు
పసుపు: చిటికెడు, చింతపండు: ఉసిరికాయంత
పరిమాణంబెల్లం: చిన్న ముక్క (ఇష్టాన్ని బట్టి)
కారం: ఒక స్పూను, ఉప్పు: తగినంత

**తయారీ విధానం:** ముందుగా చిగలడదుంపల్ని శుభ్రంగా కడిగి, గుండ్రంగా అరంగుళం ముక్కల చొప్పున తరిగి పక్కకు పెట్టుకోవాలి. క్యాప్సికంను కూడా మరీ చిన్నా పెద్దా కాకుండా మోస్తరు ముక్కలుగా చేసి ఉంచుకోవాలి. చింతపండును చిన్న గిన్నెలోకి తీసుకుని కాసిన్ని వేన్నీళ్లు పోసి నాననివ్వాలి. ఈ లోపు పొయ్యి మీద బాణలి పెట్టి అందులో నూనె వేసి పోపు పెట్టాలి. చివర్లో ఎండు మిరపకాయల్ని తుంచేసి అవి కూడా చిటపటలాడాక ముందుగా చిలగడదుంప ముక్కల్ని వేసుకోవాలి. వాటి మీద కొద్దిగా నీళ్ల చల్లి మూత పెట్టి కాసేపు మగ్గనివ్వాలి. తర్వాత క్యాప్సికం ముక్కల్ని కూడా జోడించాలి. ఇందులో పసుపు, ఉప్పు, చింత పండు రసం, పులుపూ తీపీ కలగలిసిన కూరలు ఇష్టపడే వాళ్లయితే చిన్న బెల్లం ముక్క కూడా వేసి బాగా కలియబెట్టాలి. చివర్లో రుచికి సరిపడేంత కారం కూడా జోడించి రెండు నిమిషాలుంచి స్టవ్ ఆపేయాలి. రొట్టెలతో కలిపి తినేందుకు తియ్యతియ్యగా పుల్లపుల్లగా ఉండే ఈ కూర భలే రుచిగా ఉంటుంది. ◻

# తెర



## 'సతీ లీలావతి' ఎంటర్టైనింగ్‌గా ఉంది: లావణ్య త్రిపాఠి కొణిదెల

ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ నిర్మాణంలో లావణ్య త్రిపాఠి కొణిదెల, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో రానున్న చిత్రం"సతీ లీలావత్తి. భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి) ఫేమ్ తాతినేని సత్య ఈ మూవీకి దర్శకత్వం హీరోయిన్ లావణ్య త్రిపాఠి మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన సంగతులివే.. 'సతీ లీలావతి 'మూవీని ఆల్రెడీ చూశాను. చాలా బాగుంది. నాకు ఎంతో నమ్మకం ఉంది. ఇక ఆడియెన్స్ ఎలాంటి రిజల్ట్ ఇస్తారో చూడాలి. ఈ మూవీ షూటింగ్ టైంలోనే నేను ప్రెగ్నెంట్ అని తెలిసింది. కానీ టీం ఇచ్చిన సపోర్ట్‌తో షూటింగ్ సాఫీగా చేశాను.ప్రతీ రోజూ షూటింగ్ అయిన తరువాత హాస్పిటల్‌కి వెళ్లి చెకప్ చేసు కుంటూ ఉండేదాన్ని. చిత్రీకరణలో చిన్న చిన్న గాయాలు అవ్వడం అనేది కామన్ కదా. అయితే ఈ కథ విన్నప్పుడు వరుణ్‌కి చెప్పాను. అప్పుడు నాకు ప్రెగ్నెంట్ అని తెలీదు, ఎలాంటి సింప్టమ్స్ కూడా లేవు. షూటింగ్ కూడా అంత ఈజీ కాదని అర్థమైంది. ఈ మూవీ కోసం వెయిట్ కూడా తగ్గాను. కానీ నాకు ఈ శక్తి ఎక్కడి నుంచి వచ్చిందో తెలీదు. ఇకపై ప్రెగ్నెంట్ అని తెలిస్తే మాత్రం షూటింగ్‌లకు బ్రేక్ ఇస్తాను. నేను ఈ చిత్రంలో డైరెక్టర్ పాత్రలో కనిపిస్తాను. ఇందులో ఎంటర్టైన్మెంట్ అద్భుతంగా ఉంటుంది. కామెడీని అందరూ ఎంజాయ్ చేస్తారు. నేను, నా మేనేజర్ సినిమా చూస్తూ ఫుల్లుగా నవ్వుకున్నాం. కొన్ని చోట్ల ఎమోషనల్‌గా ఉంటుంది. మంచి మెసెజ్ ఉన్నా కూడా ఏదో బోధిస్తున్నట్టుగా, క్లాస్ పీకుతున్నట్టుగా అనిపించదు. సతీ లీలావతి'లో చూపించినట్టుగా రిలేషన్స్ బయటి ప్రపంచంలో ఉండవు.

## బ్యూటీ విత్ బ్రెయిన్స్' అనిపించుకోవడమే నా లక్ష్యం: జో శర్మ



ఇండియన్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిన మూవీ 'ఎం4ఎం' (మోటివ్ ఫర్ మర్డర్)". అమెరికన్ నటి జో శర్మ ప్రధాన పాత్రలో, దర్శకుడు మోహన్ వడ్లపట్ల తెరకెక్కించిన సస్పెన్స్ థ్రిల్లర్ ఎం4ఎం చిత్రం మే 8న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

**మీ అప్‌కమింగ్ మూవీ గురించి చెప్పండి**

నా పేరు జోశర్మ. నేనుశాన్ ఫ్రాన్సిస్కో (అమెరికా) నుంచి వచ్చాను. బాలీవుడ్ తరహాలో వస్తున్న నా డెబ్యూ మూవీ 'ఎం4ఎం' (మోటివ్ ఫర్ మర్డర్)". ఈ సినిమా తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం, తమిళ భాషల్లో విడుదల వుతోంది. మోహన్ వడ్లపట్లగ ఈ సినిమాకి దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో నా పాత్ర పేరు 'రాధ', నేను ఒక క్రైమ్ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్‌గా కనిపిస్తాను.

**అమెరికా నుంచి వచ్చి ఇక్కడ సినిమా చేయడానికి మీకు ఉన్న అనుభవం ఏంటి?**

జో శర్మ: నేను అమెరికాలో థియేటర్ ఆర్టిస్ట్‌ని, నాకంటూ ఒక థియేటర్ ప్రొడక్షన్ కంపెనీ కూడా ఉంది. మోహన్ గారి దగ్గర మూడేళ్ల శిక్షణ తీసుకున్నాను. ఈ సినిమాకి మోహన్ గారు, రాహుల్ అడవల గారితో కలిసి నేను కో రైటర్‌గా కూడా పనిచేశాను.

**రిలీజ్‌కు ముందే ఈ సినిమాకి చాలా అవార్డులు వచ్చినట్లున్నాయి, ఆ విశేషాలు?**

జో శర్మ: అవును, సినిమా ఇంకా రిలీజ్ కాకముందే మాకు 15 ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ అవార్డులు వచ్చాయి. లాస్ ఏంజెల్స్ ఫిలిం ఫెస్టివల్ నుంచి బెస్ట్ ఫిలిం, లండన్ ఫిలిం ఫెస్టివల్ నుంచి బెస్ట్ డైరెక్టర్, న్యూయార్క్ ఫిలిం ఫెస్టివల్ నుంచి బెస్ట్ యాక్ట్రెస్, హాలీవుడ్, శాంటా మోనికా తదితర ఫిలిం ఫెస్టివల్స్‌లో ఉత్తమనటిగా నాకు, ఉత్తమ దర్శకుడిగా మోహన్‌కి అవార్డులు వచ్చాయి.

**ఈ సినిమా కథలో ఉన్న ప్రధానమైన సస్పెన్స్ లేదా కొత్తదనం ఏమిటి?**

జో శర్మ: ఇది ఒక మర్డర్ మిస్టరీ థ్రిల్లర్. ఇందులో ఒక సీరియల్ కిల్లర్ ఉంటాడు. అతను హత్యలు చేసిన తర్వాత, ఆ మృతదేహా లను రాజా రవివర్మ, పికాసో లాంటి గొప్ప పెయింటర్ల పెయింటింగ్స్ (కళాఖండాల) తరహాలో డెకరేట్ చేస్తాడు.

**ఈ చిత్ర నిర్మాణం గురించి?**

జో శర్మ: ఈ చిత్రాన్ని మోహన్ మీడియా క్రియేషన్స్‌మెక్ క్వీన్ గ్రూప్ అమెరికా వారు సంయుక్తంగా నిర్మించారు. ఒక లక్ష డాలర్ల బడ్జెట్ స్థాయికి చేరుకుని, ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించాం.

**మీ నేపథ్యం ఏంటి? మీకు తెలుగు ఎలా వస్తుంది?**

జో శర్మ: నేను పుట్టింది హైదరాబాద్‌లోనే. కానీ పెరిగింది నాగ్‌పూర్, ముంబైలో. అందుకే నాకు తెలుగుతో పాటు మరాఠీ, హిందీ బాగా వస్తాయి. మా అమ్మానాన్నలది విజయవాడ, గుంటూరు ప్రాంతాలు.

**ప్రశ్న: మీ టైటిల్ కి అర్థం ఏమిటి? ప్రేక్షకులకి ఏం చెప్పాలనుకుంటున్నారు?**

జో శర్మ: లీ4లీ అంటే "మోటివ్ ఫర్ మర్డర్" ఈ హత్యల వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటి అనేది అసలు పాయింట్. ఈ టైటిల్‌కే అందరూ కనెక్ట్ అవుతున్నారు.



## నితిన్ కొత్త సినిమా పూజా కార్యక్రమం

ప్రముఖ కథానాయకుడు నితిన్ తదుపరి ఆసక్తికరమైన చిత్రం సాంప్రదాయ పూజా నాణ్యమైన, విజయవంతమైన చిత్రాలను అందించడంలో పేరుగాంచిన ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి, ప్రతిభావంతులైన దర్శకులు నారి సిరిసవాడ మరియు సోమశేఖర్ టి దర్శకత్వం వహిస్తున్నారు. బలమైన సృజనాత్మక బృందం ఏకమవ్వడంతో, ప్రకటనతోనే ఈ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.ఈ చిత్రంలో నితిన్ కథానాయకుడిగా నటిస్తుండగా, రితికా నాయక్ కథా నాయికగా నటిస్తు న్నారు. సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి ఛాయా గ్రాహకుడిగా అనిత్ మదాడి, కళా దర్శకుడిగా జానీ షేక్ వ్యవహరిస్తు న్నారు. ప్రతిభావంతులైన సాంకేతిక బృందం తమ నైపుణ్యంతో దృశ్యపరంగా ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని రూపొందించనున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ నిర్మాణ సంస్థల కలయికలో ఇప్పటికే పలు విజయవంతమైన చిత్రాలు రావడంతో, ఈ సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది.ఈ సినిమా చిత్రీకరణ మే రెండో వారం నుండి ప్రారంభం కానుంది. చిత్ర యూనిట్ ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, షూటింగ్ మొదలుపెట్టడానికి సన్నద్ధమవుతోంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

## 'పెద్ది' కథ నేచురల్‌గా ఉంది: అవినాష్ కొల్లా



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ రూరల్ యాక్షన్ డ్రామా 'పెద్ది'. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు.

**డైరెక్టర్ బుచ్చిబాబు గారు ఈ కథ చెప్పినప్పుడు ఎలా అనిపించింది?**

నా పదేళ్ల కెరీర్‌లో ఒక కథకి ఇంతలా ఎక్సైట్ అవ్వడం ఇదే ఫస్ట్ టైం. డైరెక్టర్ గారు కథ చెప్పిన తర్వాత ఒక 20 నిమిషాల పాటు నేను మనిషిని కాలేకపోయాను. అంతలా కదిలించింది. కథలోనే ఇంత బలం ఉంది కాబట్టి ప్రొడక్షన్ డిజైన్ పరంగా అన్ని విషయాల్లో చాలా కేర్ తీసుకోవాలని అప్పుడే డిసైడ్ అయ్యాను.

**ఇది పీరియడ్ డ్రామా కదా.. సెట్స్ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**

ఒక సినిమాకి సెట్ వేసినప్పుడు అది ఆడియన్స్‌కి సెట్ అని తెలియకపోవాలి. అప్పుడే ఒక ఆర్ట్ డైరెక్టర్ సక్సెస్ అయినట్టు. నా వరకు ఈ సినిమాకి వేసిన సెట్స్‌ను ఆడియన్స్ అవి సెట్ అని గ్రహించలేరు.

**డీవోపీ రత్నవేలు గురించి?**

డీవోపీకి, ఆర్ట్ డైరెక్టర్‌కి ఒక సింక్‌లో ఉంటే సినిమా ఖచ్చితంగా పర్ఫెక్ట్‌గా వస్తుంది. ఇందులో అలాంటి మంచి సింక్ కుదిరింది. రత్నవేలు గారితో పని చేయడం చాలా ఆనందంగా అనిపించింది. మంచి కోఆర్డినేషన్‌తో వర్క్ చేశాం.

**ఇందులో క్రికెట్ ఉంది కదా.. లగాన్ లాగా ఉంటుందా?**

లేదండి. లగాన్ బ్రిటిష్ కాలంలో జరిగిన కథ. ఇది 7080 మధ్యలో విజయనగరం బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుంది. మీరు క్రికెట్ చూస్తున్నప్పుడు మన ఊర్లో పొలాల గట్ల మీద కూర్చుని క్రికెట్ చూస్తే ఎలాంటి ఫీలింగ్ ఉంటుందో అంత నేచురల్ ఫీలింగ్ క్యారీ అవుతుంది.

**పెద్ది కోసం ఎన్ని సెట్లు వేశారు?**

స్క్రాచ్ నుంచి వేసిన సెట్స్ 24 ఉంటాయి. అలా కాకుండా సెటప్స్ అయితే దాదాపు 60 70 పైగానే ఉంటాయి. చిన్న సినిమా అయితే మనం ఎక్కడికైనా వెళ్లి షూట్ చేసుకోవచ్చు. ఇంత పెద్ద స్టార్ కాస్ట్‌తో వెళ్లి షూట్ చేయడం మామూలు విషయం కాదు.

**చరణ్ తో మీ బాండింగ్ ?**

నేను వేసిన ప్రతి సెట్‌ని చరణ్ అప్రిషియేట్ చేశారు. ట్రైన్ సెటప్, స్పెషల్ సాంగ్ సెట్, కుస్తీ... ఇలా ప్రతి సెట్ ఆయనకి చాలా నచ్చాయి.

## త్వరలో నారా రోహిత్ 'ఆర్‌ఎన్ 23' చిత్రం



చినిమిల్లి మణికుమార్, భరత్ చౌదరి, కరణ్ సి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పి ప్రొడక్షన్ 5, ఆర్‌ఎన్ 23 అనౌన్స్‌మెంట్‌కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలకు ప్రాధాన్యం ఇచ్చే రోహిత్ నారా, కరణ్ సి ప్రొడక్షన్స్ ఎల్ఎల్‌పితో తన తదుపరి ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ బ్యానర్ లో ప్రతిష్టాత్మకమైన 5వ ప్రొడక్షన్‌గా రూపొందుతున్న ఆర్‌ఎన్ 23 కంప్లీట్ రొమాంటిక్ కామెడీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. ఈ ప్రాజెక్ట్‌ను భరత్ చౌదరి నిర్మిస్తుండగా, చినిమిల్లి మణికుమార్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఆయనే కథ, స్క్రీన్‌ప్లే కూడా అందిస్తున్నారు. యూనివర్సల్ ఎమోషన్స్‌తో కూడిన కొత్త కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే ఆసక్తి నెలకొంది.'షూటింగ్ సూన్' అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్‌తో ఉన్న అనౌన్స్‌మెంట్ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. యూత్‌తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్‌ను ఆకట్టుకునేలా హాస్యం, ప్రేమ, భావోద్వేగాలు, కుటుంబ అనుబంధాలను కలగలిపిన వినోదాత్మక కథతో ఈ సినిమా రాబోతోంది. త్వరలోనే ముహూర్తం వేడుకతో చిత్ర నిర్మాతలు ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు.

## 'వీరభద్రుడు' మే14న గ్రాండ్ రిలీజ్



సూర్య తన మాగ్నమోపస్ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ 'వీరభద్రుడు' కోసం దర్శకుడు ఆర్జే బాలాజీతో చేతులు కలిపారు. ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని అనేక విజయవంతమైన చిత్రాలను నిర్మించడం ద్వారా పేరును తెచ్చుకున్న నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోంది. తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డ్ సినిమాకి యూ/ఏ సర్టిఫికేట్ ఇచ్చింది. తమిళం, తెలుగు, హిందీ పరిశ్రమలలో పాపులర్ కంటెంట్‌ను అందించిన డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని స్కేల్, కంటెంట్ రెండింటినీ దృష్టిలో ఉంచుకుని ప్రతిష్టాత్మకగా తెరకెక్కిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, సాంగ్స్ భారీ అంచనాలని సృష్టించాయి. ఈ చిత్రంలో త్రిష హీరోయిన్‌గా నటిస్తోంది. ఇంద్రన్స్, నట్టి, స్వసిక, అనఘ మాయ రవి కీలక పాత్రలు పోషిస్తున్నారు. సాయి అభ్యంకర్ మ్యూజిక్ అందిస్తున్న ఈ చిత్రానికి జికె విష్ణు సినిమాటోగ్రఫీ. 2026 మే 14న ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గ్రాండ్‌గారిలీజ్ కానుంది.

7vzm15:7vzm15.qxd 06-05-2026 23:48 Page 1



## అందరూ కలిసి పనిచేస్తే అభివృద్ధి మనదే : ఎంపీడీవో



బొబ్బిలి, మే 6, ప్రభాతవార్త : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎస్ లక్ష్మి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి ఎంపీటీసీలు అందరూ హాజరయ్యారు. హాజరై తమ యొక్క విధులను ప్రజాప్రతినిధులకు తెలియజేశారు ఏవో శ్యామ్ సుందర్ మాట్లాడుతూ ప్రతి రైతు దగ్గర రేషన్ కార్డు వల్లే ఎరువులు కార్డు ప్రభుత్వం పెట్టిందని అందరూ ఈ కార్డుని వినియోగించుకోవాలని కార్డు ఉంటే రైతుకు సబ్సిడీ మీద ఎరువులు విత్తనాలు విస్తరణ అన్నారు. పిహెచ్ డాక్టర్ మాట్లాడుతూ ఉపాధి పనికి వెళ్లేవారు. మంచినీరు ఎప్పటికప్పుడు తాగుతూ ఉండాలని గ్లూకోజ్ తదితర ఆనీయాలు సేవించాలని ఎండ తీవ్రత గా ఉంటే కనీసం మైక గుడారాలైన వేసుకోవాలని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ ఎక్కడ బోర్లు నీటి సౌకర్యం తక్కువగా ఉందో వెంటనే తెలియజేయాలని అన్నారు. విద్యుత్ ఏయ్ సమావేశం రానందున ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కొన్ని సమావేశాల్లో విద్యుత్ సమస్యపై ప్రతి గ్రామంలో సమస్యలను సభ్యులు చెప్పి విన్న కూడా వాటి పరిష్కారం లేనందున ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏవో, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలపై ఫ్లెక్సీలు

పార్వతీపురం, మే6, ప్రభాతవార్త: టూవీలర్ ప్రయాణం అప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ని ధరించాలని, హెల్మెట్ ను బరువుగా భావించకుండా బాధ్యతగా వాడాలని పట్టణ సీఐ వెంకట్రావు అన్నారు. పట్టణం లోని వాణిజ్య సముదాయాల వద్ద ప్రజలకు అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత నియమాల ఫ్లెక్సీలను పట్టణ పోలీసులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్రావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు, సబ్ డివిజన్ అధికారి ఏఎస్పీ మనీషా రెడ్డి ఉత్తర్వులతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని, ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, వాణిజ్య సముదాయాలు వద్ద రోడ్డు భద్రత నియమాలను తెలియజేస్తూ ఫ్లెక్సీలును ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ముఖ్యంగా వాణిజ్య సముదాయాల యజమానులతో సిఐ మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు నడిపే వ్యక్తులు తప్పక హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించే ఫ్లెక్షీలు తమ షాప్ ల వద్ద ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలని కోరారు. హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అతివేగం నివారించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని వంటి ముఖ్య సూచనలు ఈ ఫ్లెక్సీలలో స్పష్టంగా పెట్టడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు.

## స్వచ్ఛ పథంతో రహదారులు సర్వాంగ సుందరం



గరివిడి, మే6, ప్రభాతవార్త: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ పథం కార్యక్రమంతో గ్రామ ప్రవేశ రహదారులు సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటున్నాయని గరివిడి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంవిబి సుబ్రహ్మణ్యం అన్నారు. ప్రతీ బుధవారం నిర్వహించే స్వచ్ఛ పథం కార్యక్రమం కొండపాలెం (గరివిడి) మేజర్ పంచాయతీలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా రహదారి కిరువైపులా పేరుకుపోయిన మట్టి,ఇతర వ్యర్థాలను తొలగించి రహదారి రూపు రేఖలను మార్చారు. కార్యక్రమంలో ఎంపిడిఓ, కొండ పాలెం మేజర్ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంవిబి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎంపిడిఓ (పంచాయతీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి) ఎల్. పుష్పాంజలి, కొండ పాలెం కార్యనిర్వాహణాధికారి వేణు గోపాల్ ,టిడిపి నాయకులు సూరప్పడు,పంచాయతీ గ్రీన్ అంబాసిడర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛపథం.. స్వర్ణగ్రామాలకు ఒక వరం : డీడీవో



చీపురుపల్లి మే 6, ప్రభాతవార్త. స్వచ్ఛ పదం కార్యక్రమం స్వర్ణ గ్రామాలకు ఒక వరం లాంటిదని చీపురుపల్లి డిడిఓ కే హేమ సుందర్ అన్నారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో స్వచ్ఛ పదం కార్యక్రమం నిర్వహించారు.పరిశుభ్రమైన గ్రామాలే మన లక్ష్యంగా ప్రతి ఒక్కరం పనిచేయాలి అని పిలుపునిచ్చారు. వీధుల్లో పేరుకుపోయిన వ్యర్థాల తొలగింపు చేయాలి అని సూచించారు. ఈ సందర్భంగా రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్త కుప్పలను గుర్తించి, వాటిని తొలగించడంతోపాటు బ్లీచింగ్ జల్లి పారిశుద్ధ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధానంగా సేకరించిన వ్యర్థాలను వెంటనే ఎస్ డబ్ల్యు పి సి కేంద్రాలకు లేదా నిర్దేశించిన ప్రాంతాలకు తరలించడం జరుగుతుంది అన్నారు పారిశుద్ధ్య పని ప్రారంభించకముందు, పూర్తి చేసిన తర్వాత తీసిన ఫోటోలను అన్ని గ్రామ పంచాయతీలు పి ఆర్ ఆన్ యాప్ లోనికి స్వచ్ఛ పదం పేరుతో కార్యక్రమం వివరాలను ఫోటోలను విధిగా అప్లోడ్ చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. చీపురుపల్లి డివిజన్ పరిధిలో గల అన్ని గ్రామ పంచాయతీలలో ఈ కార్యక్రమం ప్రతీ బుధవారం నిర్వహించాలని సూచించారు . అదేవిధంగాఈ కార్యక్రమంలో అన్ని మండలాల ఎంపిడిఓ లు, డిప్యూటీ ఎంపీడీవోలు , పంచాయతీ కార్యదర్శిలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో చీపురుపల్లి మేజర్ పంచాయతీ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎన్ రామ్మోహన్రావు, సూపర్ ఈశ్వరరావు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కిశోర బాలికల్లో ఆత్మవిశ్వాసం పెరగాలి : సీడీపీవో



చీపురుపల్లి, మే 6, ప్రభాతవార్త : అంగన్వాడీ కేంద్రా ల ప్రతి కిషోర్ బాలికలు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిం చుట కొరకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కిశోర వికాసం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని చీపురుపల్లి సిడిపిఓ పి. నాగమణి కోరారు. బుధవారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని జి అగ్రహారంలో గల మూడు అంగన్వాడీ కేంద్రాలలో కిషోర్ బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటిసారిగా ఒకరిని ఒకరు తెలుసుకోవడం బాలబాలికల సంఘాలు లక్ష్యంగా పనిచేయాలన్నారు. అదేవిధంగా జీవన నైపుణ్యాలు క్రియ అవగాహన ఆరోగ్యమేల తదితర అంశాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. చట్టాలపై అవగాహన హెచ్ఐవి గురించి అవగాహన సమాజంలో పిల్లలు ఎదుర్కొనే వ్యక్తిగత సామూహిక అవసరాలు సవాళ్లు ఎదుర్కొనే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అదే విధముగా శారీరక వ్యాయామం విద్య మరియు భవిష్యత్తు మార్గదర్శకాల కొరకు కిషోర్ బాలికలకు వివరించాలన్నారు. ప్రధానంగా బాల్యవివాహాలు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు పి శశికళ జి .హగ్రహారం పరిధిలో గల అంగనవాడి టీచర్లు డి అప్పలకొండ, కే రాము, ఏ లక్ష్మి.. పలువురు కిశోర బాలికలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ నిత్యవసర ధరలు తగ్గించాలి

పాచిపెంట, మే 6 ప్రభాతవార్త : పెంచిన ఎల్పిజి గ్యాస్ ధరలు వెంటనే తక్షణమే ఉపసంహరించుకోవాలనిసిపిఎం జిల్లా కమిటీ నాయకులు కోరాడ ఈశ్వర్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువుల్లో ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం వలన సామాన్యులకు ఇది మరింత భారం అని సిపిఎం జిల్లా నాయకులుకోరాడ ఈశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలంలో బట్నాయకునివలస సెంటర్ వద్ద పత్రిక విలేకరులతో మాట్లాడుతూ నిత్యాల్స రాల ధరలు పెరిగిన నేపథ్యంలో ఈ పెంపు, గ్యాస్ సిలిండర్ల ధరలు కారణంగా వేలాదిమంది కార్మికులు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిరు వ్యాపారులు గ్యాస్ కొరత వలన కష్టాలు ఎదుర్కొంటున్నారని ఎటువంటి ఇబ్బందులు లేకుండా గ్యాస్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కమర్షియల్ సిలిండర్లు ధరలు దాదాపు 1000 రూపాయలు పెంచడం అనేది గతంలో ఎన్నడూ లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా పేదలకు అండగా పాలకులు ఉండాలని అన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు రామారావు సుర్రు జగదీష్ పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలు వడదెబ్బలకు గురి కాకూడదు : జడ్పీ చైర్మన్

చీపురుపల్లి, మే 6, ప్రభాతవార్త : వేసవికాలం ఎండల దృశ్య ఉపాధి హామీ కూలీలు ఎటువంటి వడదెబ్బలకు గురికాకుండా ఉపాధి హామీ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారుల నుండి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజాప్రతినిధుల సమక్షంలో పరిష్కార మార్గాలు చూపారు.. ప్రత్యేకించి ఉపాధి హామీ కూలీలకు హాజరు వేస్తున్న నేపథ్యంలో సర్వర్లు పనిచేయక కాలయాపన జరుగుతుందని ప్రత్యామ్యాయంగా చర్యలు చేపట్టాలని ఉపాధి హామీ పీఓకు ఆయన సూచించారు. అదేవిధంగా తాగునీటి సంబంధించి ఆర్డబ్ల్యూఎస్, సంకిలి ప్రాజెక్ట్ అధికారులు గ్రామాల వారీగా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఇటీవల కాలంలో మేజర్ పంచాయతీ పరిధిలోనే నీటి సరఫరా హస్తవ్యస్తంగా జరుగుతున్న పట్ల జడ్పీ చైర్మన్ ఆరా తీశారు. రెండేసి రోజులు నీటి సరఫరా నిలిచిపోతే ప్రజలు త్రాగునీటి ఇబ్బందులు పడతారని భవిష్యత్తులో ఇటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు ఆయన సూచించారు. అదేవిధంగా ఆర్ అండ్ బి అధికారులు కూడా ప్రధాన రహదారుల్లో అవసరం లేని చోట ఏర్పాటు చేస్తున్న స్పీడు బ్రేకర్లను గుర్తించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, స్పీడ్ బ్రేకర్లు ఉన్నచోట రాత్రి వేళల్లో రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అంతకుముందు మండల పరిషత్ అధ్యక్షురాలు ఇప్పిలి వెంకట నరసమ్మ అధ్యక్షతన జరిగిన సభలో కర్లాం పిహెచ్సి అధికారిని నివేదిక సమర్పించిన అనంతరం ఎంపీపీ ఇప్పిలి వెంకట నరసమ్మ ముందస్తు క్యాన్సర్ నివారణ కొరకు ఇంటింటికి పర్యటించి మందులు అందజేస్తున్నామంటూ పీహెచ్సీ అధికారిని నివేదికను ఆమె ప్రశ్నించారు. గ్రామాల్లో గాని చీపురుపల్లి పట్టణ పరిధిలో గాని వైద్య సిబ్బంది సక్రమంగా సర్వే జరపడం లేదంటూ తమ దృష్టికి వచ్చిందన్నారు. మూకుమ్మడిగా 104 వాహనం వద్దకు ప్రజలను రప్పించి అక్కడే మందులు ఇచ్చి వైద్య సిబ్బంది చేతులు దులుపుకుం టున్నారంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యాధికారులు సిబ్బంది పనితీరుని పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా నిమ్మలవలస ఎంపీటీసీ అధికారుల శ్రీనివాసరావు పలువు అధికారుల పనితీరును ప్రశ్నించారు. వ్యవసాయ శాఖకు సంబంధించి మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం ప్రకటించిన 2400 రూపాయలు ఏ ఒక్క రైతుకు ప్రభుత్వం అందజేయలేదని దిక్కుతోచని పరిస్థితుల్లో 1500 కు 1700లకు దళారులకు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొందని పాలకవర్గం దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా త్రాగునీటికి సంబంధించి గ్రామాలలో 20 ఏళ్ల క్రితం నిర్మించిన వాటర్ ట్యాంకుల నుండి నీటి సరఫరా జరుగుతుండడంతో ప్రస్తుతం జనాభా పెరగడంతో జనాలకు త్రాగునీరు సరిపోవడం లేదంటూ అధికారులు నిలదీశారు. ఉపాధి హామీ కూలీలకు త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, నీడనిచ్చే టెంట్లు ఏర్పాటు చేయాలని, విద్యా శాఖకు సంబంధించి నాగం పేట పాఠశాల ప్రహరీ గోడ పడిపోయి ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు నిర్మించలేదని ఎంపీటీ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.

## ఐవోబీ మేనేజర్‌గా సౌజన్య లహరిక

బొబ్బిలి , మే 6 ప్రభాతవా ర్త : ఐ.ఓ.బి బొబ్బిలి బ్రాంచ్ మేనేజరుగా బుధవారం సౌజన్య లహరిక భాద్యతలు స్వీకరించారు. భ్యాంకు కాతాదారుల సౌలబ్యమే మాకు ప్రధాన కర్తవ్యమని, అన్ని రకాల గోల్డులోన్లు సంబందించి అర్ద గంటలోపే కాతాదారులకు లోను జమ చేయడం జరుగుతుందని ఆమి తెలియజేసారు. బ్రాంచి సిబ్బంది పాండ్రంకి నారాయణ రావు, చేప సూర్యకుమారి, జ్యాతి, శ్రీనివాస రావులు మేనేజర్‌కి అబినందనలు తెలియజేసారు.

## ప్రతి గ్రామంలో విద్యుత్ వెలుగులతో కళకళలాడాలి : ఎమ్మెల్యే



శృంగవరపుకోట,మే6, ప్రభాతవార్త ప్రతీ గ్రామం విద్యుత్ వెలుగులుతో కళకళలాడాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. బుధవారం మండలంలోని ఆలుగుబిల్లి గ్రామం నుండి జాగరపు వారి కల్లాల వరకు నెలకొన్న చీకటి సమస్యను పరిష్కరిస్తూ నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ప్రారంభించారు. సుమారు రూ. 3లక్షల పంచాయతీ నిధులతో ఈ అభివృద్ధి పనులను చేపట్టారు. ఈమార్గంలో మొత్తం 20 ఎలక్ట్రికల్ స్తంభాలను ఏర్పాటు చేసి లైట్లను అమర్చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల కనీస అవసరాలను తీర్చడమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించే వరకు విశ్రమించనని పేర్కొన్నారు. తమ సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి రాయవరపు చంద్ర శేఖర్, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు దోకుల చిన్న అచ్చెన్నాయుడు, స్థానిక నాయకులు, విద్యుత్ అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్ఐ



పాచి పెంట మే 6 ప్రభాత వార్త : వాహనదారులు ప్రతి ఒక్కరు విధిగా నిబంధనలు పాటించాలని, లేనియెడల వారిపై కఠిన చర్యలు తప్పవని పాచిపెంట ఎస్సై ఎల్. అర్జున్ హెచ్చరించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాహనాలు నడిపిన ప్రతి ఒక్కరు నిబంధనలు విరుద్ధంగా వాహనాలు నడిపి ప్రమాదాలు గురు కావద్దని ఎస్సై వాహన దారులకు హితవు పలికారు. పాచిపెంట పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఒకరికి రెండు రోజులు జైలు శిక్ష విధిస్తూ సాలురు కోర్టు తీర్పు వెల్లడించినట్లు ఆయన తెలిపారు. వాహనదారులందరూ ఈ తీర్పును గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. ఎంతటి వారైనా మద్యం సేవించి వాహనాలు నడిపి తనిఖీల్లో దొరికినట్లయితే వారిపై చట్టరీత్యా కేసులు పెట్టి జైలు శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## గిరిజనుల హక్కు కాపాడటం మా బాధ్యత : మంత్రి

సాలూరు, మే6, ప్రభాతవార్త : ఈ మధ్య జనగణన లెక్కలకు సహకరించలేదని ఆరోపిస్తూ కోటియా గ్రూప్ ఆఫ్ విలేజ్‌లోని ఎగువసింబి గ్రామానికి చెందిన ఇద్దరు గిరిజనులను అన్యాయంగా ఒడిశా పోలీసులు అరెస్టు చేయడంతో మంత్రి గుమ్మిడి. సంధ్యారాణి స్పందించారు. అలాగే ఈ ఘటనను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని ఈ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని బరోసా కల్పించారు. దీంతో కొటియా గ్రామాల గిరిజనులు బుధవారం మంత్రి సంధ్యారాణి క్యాంప్ కార్యాలయానికి వచ్చి ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. అంతేకాకుండా బొకే అందజేసి కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం సంధ్యారాణి మాట్లాడుతు కొటియా గ్రామాల గిరిజనుల హక్కులను కాపాడటంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని అది మా భాద్యత అని స్పష్టం చేసారు. టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ చిట్టి,సత్యం,కొటియా గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

## గృహాల్లో దోమల నివారణకు స్ప్రేయింగ్



మెరకముడిదాం,,మే6 ప్రభాతవార్త : మెరకముడిదాం పి.హెచ్. సి పరిధిలో నారపుదొర వలస, సీతారామ పురం గ్రామాల్లో మొదటి విడత గా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వ్యాధులు వ్యాపింప చేసే దోమల నివారణ కొరకు ఐ ఆర్ ఎస్ ( ఇండోర్ రెసిడ్యూయల్ స్ప్రేయింగ్ ) ఎ సీఎం 5 ద్రావణం ను తేది.06.05.2026 న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది స్ప్రేయింగ్ చేశారు . ఆయా గ్రామాల్లో మొత్తం 34 గృహాలలో స్ప్రేయింగ్ నిర్వహించడ మైనది. రెండవ విడత స్ప్రేయింగ్ జూలై నెలలో నిర్వహించ బడునని తెలియ జేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా.అజిత్ బాబు,జిల్లా మలేరియా అధికారి డి. సింహాచలం, సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్, సి .హెచ్. ఓ. రామారావు, సూపర్ వైజర్ వెంకటాద్రి, జయ వర్మ ,ఆశ కార్య కర్తలు పాల్గొన్నారు.

## శుభకార్యానికి హాజరైన మంత్రి సంధ్యారాణి



పాచిపెంట, మే 6, ప్రభాతవార్త : మండల కేంద్రమైన పాచిపెంట ఎంపీటీసీ సభ్యులు పల్లెడ ఉమామహేశ్వరరావు సోదరుడు వివాహం ముహూర్తపు రాటకు బుధవారం ఉదయం మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మరియు మండల పార్టీ అధ్యక్షులు ఎవరు పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. సందర్భంగా పెండ్లికొడుకు మంత్రి ఆశీర్వాదాలు అందించారు. ఈమె వెంట ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ పార్టీ అధ్యక్షులు యుగంధర్ పట్టణ టిడిపి అధ్యక్షులు చిట్టి సాలూరు రూరల్ అధ్యకరూరల్ ఆముదాల పరమేశ్వరరావు, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బలరాం ఏఎంసి డైరెక్టర్ పి నర్సింగరావు, మెహర్ బాబా మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## పేదల సంక్షేమమే కూటమి ధ్యేయం : ఎమ్మెల్యే నాగమాధవి



భోగాపురం, మే 6(ప్రభాత వార్త) : పేద ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. ఉపాధి శ్రామికులతో మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా పూసపాటిరేగ మండలంలోని గోవిందపురం, ఎల్.పి.పురం గ్రామాల్లో బుధవారం ఎమ్మెల్యే నాగ మాధవి క్షేత్రస్థాయిలో పర్యటించి, ఉపాధి శ్రామికులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా వారి వేతనాలు, పని దినాలు మరియు పని పదేశంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మహిళ శ్రామికుల సమస్యలను సావధానంగా విని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉపాధి హామీ పథకానికి నూతన జనజీవాలు వచ్చాయన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపోతం చేయడంలో ఆయన చొరవ అమోఘమన్నారు. శ్రామికులకు గౌరవప్రదమైన బ్రతుకును అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ శ్రామికులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పని ప్రదేశాల్లో టెంట్లు, తాగునీరు మరియు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే నియోజకవర్గంలో చేపడుతున్న సీసీ రోడ్లు, తాగునీరు పైప్ లైన్ మరమ్మత్తులు వంటి అభివృద్ధి పనులను ఆమె శ్రామికులకు వివరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోట్ల రఘు, బాలరాజు (సర్పంచులు), ఉపాధి హామీ శ్రామికులు, తదితరులు పాల్గొన్నారు.

## రూ.27 కోట్లతో ఎయిర్‌పోర్టు అవుట్‌లెట్ డ్రైయిన్ల పునరుద్ధరణ

## - ఎమ్మెల్యే లోకం నాగమాధవి



భోగాపురం, మే 6, (ప్రభాతవార్త): నెల్లిమర్ల నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా కూటమి ప్రభుత్వం ముఖ్యంగా సాగునీటి రంగానికి పెద్దపీట వేస్తోందని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పేర్కొన్నారు. భోగాపురం మండలంలోని రాళ్లపాలెం మరియు దల్లిపేట గ్రామాల్లో జల వనరుల శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న ఎయిర్పోర్ట్ అవుట్ లేట్ డ్రైయిన్ల పునరుద్ధరణ పనులకు ఎమ్మెల్యే బుధవారం భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వర్షాకాలంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నుంచి వచ్చే భారీ నీటి ప్రవాహం వలన స్థానిక గ్రామాలకు, పంట పొలాలకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు గాను సుమారు రూ.27 కోట్లతో ఈ అవుట్లెట్ డ్రైయిన్ల పునరుద్ధరణ పనులను డిజైన్ చేసి చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ డ్రైయిన్ల పునరుద్ధరణ పనుల ద్వారా నీటి మళ్లింపు సజావుగా సాగి రాళ్లపాలెం, దల్లి పేట పరిసర ప్రాంతాల్లో సాగునీటి వ్యవస్థ మరింత ప్రతిష్ట కానుందన్నారు. ఈ ప్రాంతంలో విమానాశ్రయ నిర్మాణంతో పాటు గ్రామాల మౌలిక సదుపాయాల విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఈ డ్రైయిన్ల పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి త్వరలోనే పూర్తి చేస్తామని ఆమె తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు వందనాల రమణ, మట్ట అయ్యప్ప రామకృష్ణారెడ్డి, పల్లంట్ల జగదీష్, బొల్లు త్రినాథ్, కొండపు వెంకటరమణ, ఎమ్మార్వో హరి, ఇరిగేషన్ ఏఈ బాలు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అండ కోకి మతిభ్రమించింది : మంత్రి

సాలూరు ,మే6, ప్రభాతవార్త : ఈమద్య జరిగిన విలేకరి దాడి పై మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర ఇంకా వైసీపీ అండ్ కో ఇది టీడీపీ కుట్ర అని అలాగే మంత్రి చేసిందని అనే తప్పుడు వ్యాఖ్యలు పై సంధ్యారాణి మండిపడ్డారు. ఆమె బుధవారం ఏర్పాటు చేసిన ప్రెస్మీట్లో మాట్లాడుతు పాత్రికేయలందరు నాకు సహకారం అందిస్తారని కానీ ఒక్క పత్రిక,చానల్ మాత్రం నాపై ఉన్నది లేనట్లు లేనిది ఉన్నట్లు వక్రీకరించి పత్రికలో రాయడం,చానల్ చూపెట్టడంతో నా ప్రోగ్రామ్స్ కు రావద్దని చెప్పడం జరిగిందని కొత్తవలసలో జరిగిన సంఘటన గుర్తుచేశారు. అలాగే విలేకరి దాడి జరిగిన తర్వాత హస్పెటల్ కు వెళ్లి పరామర్శించిన డిప్యూటీ సీఎం, జడ్పీ చైర్మన్ ఇది కూటమి ప్రభుత్వంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అలాగే విలేకరులపై దాడులు చేస్తున్నారని మతిభ్రమించి మాట్లాడరని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా గతంలో మీ వైసీపీ గవర్నమెంట్ లోనే విలేకరులపై దాడులు ఇంకా కేసులు పెడతామని వార్నింగ్ లు ఇవ్వడం మర్చిపోయారా అని ప్రశ్నించారు. అలాగే డిప్యూటీ సీఎం ఇంకా వైసీపీ అండ్ కో నాయకుల సంప్రదాయని సుద్దపూసని మాటలు ఎవరు నమ్మరని అందుకే ప్రజలు మీకు 11 సీట్లుఇచ్చి బాగా బుద్ధి చెప్పారని మంత్రి సంధ్యారాణి క్లారిటీ ఇచ్చారు. టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ చిట్టి, పరమేష్,గుల్లా వేణు,ముఖి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పైడిమారమ్మ అనుపోత్సవం



కురుపాం, మే 6ప్రభాతవార్త : కురుపాం మేజర్ పంచాయతీ గ్రామదేవత శ్రీ పైడిమారమ్మ నూతన ఆలయ ప్రతిష్టానంతర మొదటి సంబరాలు (పండుగ) మంగళవారం ,బుధవారం వైభవంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన శక్తి వేషాలు , ఎన్.కె.ఆర్ నృత్యాలయ విశాఖ , చిన్నారులతో కూచిపూడి ,రేలారే రఘు జానపద పాటలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించా యి. బుధవారం ఉదయం చేపట్టిన శ్రీ పైడిమారమ్మ అనుపోత్సవంలో వేలాదిగా ప్రజలు పాల్గొని ,సాంప్రదాయ నృత్యాలుతో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. పలు రంగాల్లో సేవలు అందించిన వారికి యువరాజ వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎస్ ఐ పి.నారాయణ రావు ఆధ్వర్యంలో ఏ విధమైన అవాంతరాలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రోడ్డు భద్రతా నియమాలపై ఫ్లెక్సీలు



పార్వతీపురం, మే6, ప్రభాతవార్త: టూవీలర్ ప్రయాణం అప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ని ధరించాలని, హెల్మెట్ ను బరువుగా భావించకుండా బాధ్యతగా వాడాలని పట్టణ సీఐ వెంకట్రావు అన్నారు. పట్టణంలోని వాణిజ్య సముదాయాల వద్ద ప్రజలకు అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత నియమాల ఫ్లెక్సీలను పట్టణ పోలీసులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకట్రావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ఆదేశాల మేరకు, సబ్ డివిజన్ అధికారి ఏఎస్పీ మనీషా రెడ్డి ఉత్తర్వులతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని, ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, వాణిజ్య సముదాయాలు వద్ద రోడ్డు భద్రత నియమాలను తెలియజేస్తూ ఫ్లెక్సీలును ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ముఖ్యంగా వాణిజ్య సముదాయాల యజమానులతో సిఐ మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు నడిపే వ్యక్తులు తప్పక హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించే ఫ్లెక్షీలు తమ షాప్ ల వద్ద ప్రజలకు కనిపించేలా ప్రదర్శించాలని కోరారు. హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అతివేగం నివారించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని వంటి ముఖ్య సూచనలు ఈ ఫ్లెక్సీలలో స్పష్టంగా పెట్టడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు.

## రోడ్డుభద్రతపై వాహనదారులకు అవగాహన



కురుపాం, మే4 ప్రభాతవార్త : కురుపాం మండలంలో గల కురుపాం పంచాయతీ పుతిక వలసలో వాహనదారులకు రోడ్డు భద్రతపై ఎల్విన్‌పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ హరి, కురుపాం ఎస్ఐ పి .నారాయణరావు, ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవ్నార పుతికవలస లో వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని లేని యెడల ప్రాణానికే ముప్పె అని సి ఐ హరి ప్రజలకు అవగాహన కల్పించారు . అలాగే మహిళా భద్రతపై, ఇటీవల సైబర్ నేరాలు పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్టేషన్స్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

07-05pg10.qxd:07-05pg10.qxd 1/1/02 7:18 AM Page 1



### టేబుల్ టెన్నిస్ వరల్డ్ ఛాంప్స్‌లో

## భారత్ పురుషులు, మహిళల టీమ్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఐటీటీఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్-2026, రౌండ్ ఆఫ్ 32లో పురుష, మహిళ జట్లు ఓడిపోవడంతో ఈ టోర్నీలో భారత ప్రయాణం నిరాశతో ముగిసింది. భారత పురుషుల జట్టు తమ కంటే చాలా తక్కువ ర్యాంకులో ఉన్న ఆస్ట్రియా చేతిలో 0-3 తేడాతో ఓటమి చవిచూడగా, మహిళల జట్టు పాన్‌అమెరికన్ రజత పతక విజేత అయిన అమెరికా చేతిలో 1-3 తేడాతో పరాజయం పాలైంది. వ్యక్తిగత ర్యాంకింగ్‌ల ఆధారంగా భారత పురుషుల జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగినప్పటికీ, మాజీ ప్రపంచ 18వ ర్యాంకర్, అనుభవజ్ఞుడైన రాబర్ట్ గార్డోస్ ఆస్ట్రియాకు సానుకూల ఆరంభాన్ని అందించాడు. 47 ఏళ్ల అతను 5గేమ్‌ల పోరులో వెనుకబడి ఉన్నప్పటికీ, అదనపు పాయింట్లలో 6-11, 11-7, 11-3, 8-11, 13-11 స్కోరుతో మనుష్ షాను ఓడించి టైలోని మొదటి మ్యాచ్‌ను గెలుచుకున్నాడు. దీని నుండి భారత్ కోలుకోలేకపోయింది. ఇక



మానవ్ థక్కర్, సత్యన్ జ్ఞానశేఖరన్ పోరాడలేకపోవడంతో తర్వాతి రెండు మ్యాచ్‌లను వరుస గేమ్‌లలో కోల్పోయింది. 18 ఏళ్ల సాలీ మోయ్‌లాండ్, యశస్విని ఘోర్పడేపై వరుస గేమ్‌లలో విజయం సాధించడంతో భారత మహిళల జట్టుకు కూడా నిరాశాజనకమైన ఆరంభం లభించింది. ఆ తర్వాత, రెండో సింగిల్స్‌లో జెస్సికా లాయ్‌పై 4 గేమ్‌ల తేడాతో విజయం సాధించి, భారత నంబర్ 1 క్రీడాకారిణి మణికా బాత్రా స్కోరును సమం చేసి, భారత ఆశలను సజీవంగా ఉంచింది. అయితే ఆ తర్వాత, అనుభవజ్ఞురాలైన లిల్లీ జాంగ్-టీనేజర్ సాలీ వరుసగా దియా చితాలే-మణికా బాత్రాలపై తదుపరి రెండు మ్యాచ్‌లను గెలిచి యుఎస్‌ఎ కు 3-1 విజయాన్ని అందించారు. దీంతో లండన్‌లో భారత్ ప్రయాణం ముగిసింది. గత రెండు ఎడిషన్లలో చేసినట్లుగా ఈ ఏడాది ఈ టోర్నమెంట్‌లో ఈ రెండు జట్లలో ఏదీ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోలేదు.

### మహిళల టీమ్ ర్యాంకింగ్స్‌లో..

## అగ్రస్థానంలో ఆస్ట్రేలియా

### మూడో స్థానంలో భారత్



**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20ఐ టీమ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో నిలిచింది. తద్వారా 2026 ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌కు ముందు ఓడించలేని జట్టుగా తనస్థానాన్ని మరోసారి ధృవీకరించుకుంది. ర్యాంకింగ్‌ల ప్రకారం, ఆస్ట్రేలియా 287 రేటింగ్ పాయింట్లతో నం.1స్థానంలో కొనసాగుతోంది. రెండో స్థానంలో ఉన్న ఇంగ్లాండ్ మహిళల క్రికెట్ జట్టుపై వారు ఇప్పుడు 12 పాయింట్ల ఆధిక్యాన్ని కలిగి ఉండగా, భారత్ 264 పాయింట్లతో మూడో స్థానంలో పటిష్టంగా నిలిచింది. ప్రస్తుత టీ20 ప్రపంచ కప్ ఛాంపియన్ న్యూజిలాండ్ 253 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉండగా, దక్షిణాఫ్రికా 243 పాయింట్లతో టాప్ ఐదు స్థానాలను పూర్తి చేసింది. ఇక మధ్య పట్టికలో పోటీ తీవ్రంగా కొనసాగుతోంది, వెస్ట్ ఇండీస్ (238), శ్రీలంక (237) కేవలం ఒక్క పాయింట్ తేడాతో వరుసగా 6, 7 స్థానాల్లో నిలిచాయి. పాకిస్తాన్ 216 పాయింట్లతో 8వ స్థానంలో కొనసాగుతుండగా, ఐర్లాండ్ (200), బంగ్లాదేశ్ (199) మరోసారి అతి స్వల్ప తేడాతో టాప్ 10లో నిలిచాయి. అంతర్జాతీయ క్రికెట్‌లో తన స్థిరమైన పురోగతిని కొనసాగిస్తూ, అమెరికా 98 రేటింగ్ సాధించి రెండు స్థానాలు ఎగబాకి 20వ స్థానానికి చేరడంతో, చెప్పుకోదగ్గ మార్పులు చోటుచేసుకున్న జట్లలో ఒకటిగా నిలిచింది. జర్మనీ కూడా 10 రేటింగ్ పాయింట్లు సాధించి, ఆరు స్థానాలు పైకి ఎగబాకి 29వ స్థానంలో టాప్ 30లోకి ప్రవేశించి గణనీయమైన పురోగతిని సాధించింది.

ఆట




### ప్లే ఆఫ్స్ రేసు

## రసవత్తరం

### ప్రత్యర్థులకు చెన్నై గట్టి సవాల్.. ఢిల్లీ ఆశలు గల్లంతేనా?

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2026 సీజన్ క్లైమాక్స్ దిశగా సాగుతుండటంతో ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా మారింది. ఒకప్పుడు వన్ సైడ్ గా సాగుతుందనుకున్న టాప్4 పోరు ఇప్పుడు అనూహ్య మలుపులు తిరుగుతోంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన కీలక పోరులో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) ఘనవిజయం సాధించడంతో పాయింట్ల పట్టికలో సమీకరణాలు మారిపోయాయి. మొదట్లో వరుస ఓటములతో సతమతమైన చెన్నై, ఇప్పుడు వరుస విజయాలతో ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతోంది. న్యూఢిల్లీలో జరిగిన ఈ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ అన్ని విభాగాల్లోనూ అదరగొట్టింది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో రన్ చేజ్ చేసి గెలవడం చెన్నై ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఈ విజయంతో చెన్నై సూపర్ కింగ్స్ ఖాతాలో 2 కీలక పాయింట్లు చేరాయి. ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడిన రుతురాజ్ టీమ్, 5 విజయాలు, 5 ఓటములతో మొత్తం 10 పాయింట్లు సాధించింది. అయితే, పాయింట్లు పెరిగినప్పటికీ పట్టికలో చెన్నై స్థానంలో మార్పు రాలేదు. ప్రస్తుతం సీఎస్కే 6వ స్థానంలోనే కొనసాగుతోంది. కానీ ఈ గెలుపు వల్ల నెట్ రన్ రేట్ (+0.151) గణనీయంగా మెరుగుపడింది. 12 పాయింట్లతో ఉన్న గుజరాత్ టైటాన్స్ ప్రస్తుతం చెన్నై కంటే ముందు వరుసలో ఉంది. ఇక ఈ మ్యాచ్‌లో గెలిచి ఉంటే ఢిల్లీ 10 పాయింట్లతో చెన్నైని వెనక్కి నెట్టి ఆరో స్థానానికి వెళ్లేది. కానీ ఓటమి వల్ల ఢిల్లీ 10 మ్యాచ్‌ల్లో 8 పాయింట్లతో 7వ స్థానంలోనే ఉండిపోయింది. ఢిల్లీ ప్లేఆఫ్స్ చేరాలంటే తమ మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ తప్పక గెలవాల్సి ఉంటుంది. అలా గెలిస్తే 16 పాయింట్లతో రేసులో నిలిచే అవకాశం ఉంటుంది. కానీ ప్రస్తుత ఫామ్ చూస్తుంటే ఢిల్లీకి అది అంత సులభం కాదు. ప్రస్తుత ఐపీఎల్ 2026 పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్ కూడా టాప్4 లో కొనసాగుతున్నాయి. ఇక పట్టికలో అందరికంటే అట్టడుగున లక్నో సూపర్ జెయింట్స్ ఉంది. కేవలం 4 పాయింట్లతో ఉన్న లక్నోకు ప్లేఆఫ్స్ ఆశలు దాదాపు మూసుకుపోయినట్లే. చెన్నై తన తదుపరి మ్యాచ్‌ల్లోనూ ఇదే జోరు కొనసాగిస్తే టాప్4 లోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది.

### మహిళల ఆసియా కప్‌లో

## భారత్ ఓటమి

### 0-3 తేడాతో జపాన్ గెలుపు

**న్యూఢిల్లీ:** ఏఎఫ్‌సి అండర్17 మహిళల ఆసియా కప్ 2026 గ్రూప్ బి రెండవ మ్యాచ్‌లో జపాన్ చేతిలో 0-3 తేడాతో భారత్ ఓటమి చవిచూసింది. దీంతో భారత్ మహిళల జట్టు క్వార్టర్ ఫైనల్ ఆశలు లెబనాన్‌తో జరిగే చివరి గ్రూప్ మ్యాచ్‌పై ఆధారపడి ఉంది. సుజౌలో జరిగిన ఈ మ్యాచ్‌లో జపాన్ బంతిపై ఆధిపత్యం చెలాయించినప్పటికీ, యంగ్ టైగ్రెసెస్ తొలి అర్ధభాగంలో



క్రమశిక్షణతో కూడిన ప్రదర్శనను కనబరిచి, పటిష్టమైన రక్షణ వ్యూహాన్ని కొనసాగించింది. భారత్ స్పష్టమైన గోల్ అవకాశాలను కట్టడి చేసి, విరామ సమయానికి స్కోరు సమం అయింది.. తొలి మ్యాచ్‌లో 13 గోల్స్ చేసిన జట్టుపై ఇది ఒక చెప్పుకోదగ్గ ప్రదర్శన. అయితే ద్వితీయార్థపు ఒత్తిడి నిర్ణయాత్మకంగా నిలిచింది. 59వ నిమిషంలో యూమి హయాషి ద్వారా జపాన్ తొలి గోల్ సాధించింది. ఆమె బంతిని గోల్‌లోకి పంపడంతో భారత్ ప్రతిఘటనకు తెరపడింది. ఈ గోల్‌తో ఆట గమనం పూర్తిగా జపాన్ వైపు మళ్లింది. వారు తమ దాడి తీవ్రతను పెంచి, భారత రక్షణ శ్రేణిలోని ఖాళీలను సద్వినియోగం చేసుకోవడం ప్రారంభించారు. ఆట ముగింపు దశలో యుజుహా ఇకెడా 76వ, 81వ నిమిషాల్లో మరో రెండు గోల్స్ చేసి జట్టుకు సంపూర్ణ విజయాన్ని అందించింది. ఈ ఎదురుదెబ్బతో భారత్ తమ ప్రయత్నాన్ని కొనసాగించినా కోలుకోలేకపోయింది. ఇక గ్రూప్ దశలో ఒక మ్యాచ్ మిగిలి ఉండగా, నాకౌట్ దశకు చేరుకునే అవకాశాలను సజీవంగా ఉంచుకోవాలంటే భారత్ ఇప్పుడు లెబనాన్‌పై తప్పక గెలవాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటోంది.

## ఆర్చరీ వరల్డ్ కప్‌లో పురుషులు, మహిళల జట్లు విఫలం

**న్యూఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్ 2వ దశ పోటీల్లో పతకం గెలవడంలో భారత్ పురుషుల, మహిళల కాంపౌండ్ జట్లు విఫలమయ్యాయి. అయితే వ్యక్తిగత విభాగంలో ఒకింత ఊరట లభించింది. భారత కాంపౌండ్ ఆర్చర్లందరూ 32 మందితో కూడిన రౌండ్‌కు అర్హత సాధించారు. భారత కాంపౌండ్ పురుషుల, మహిళల జట్లు బుధవారం షాంఘైలో జరిగిన ఈ పోటీల్లో నిరాశాజనకమైన ప్రదర్శనను ఎదుర్కొన్నాయి. కీలక పరిస్థితులలో తడబడి పోడియం స్థానాన్ని దక్కించుకోవడంలో విఫలమయ్యాయి. జ్యోతి సురేఖ వెన్నం, ప్రగతి, అదితి స్వామిల త్రయం క్వార్టర్ ఫైనల్స్‌లో టర్కీ చేతిలో 227-233 తేడాతో ఓడిపోయి నిష్క్రమించింది. రెండో ఎండ్ నుంచి పట్టు సాధించి, చివరి వరకు వదలకుండా 6 పాయింట్ల తేడాతో సునాయాస విజయాన్ని ఖాయం చేసుకున్న హజల్ బురున్, డెఫ్నే కాక్మాక్, ఎమినే రబియా ఓగుజ్‌ల నిలకడను భారత త్రయం అందుకోలేకపోయింది. అలాగే ఓజస్ డియోటాలే, సాహిల్ జాదవ్, కుశాల్ దలాల్‌లతో కూడిన పురుషుల జట్టు సెమీఫైనల్స్‌కు చేరి ఆశలు రేకెత్తించినప్పటికీ, అత్యంత కీలకమైన



సమయంలో ఒత్తిడికిగురై వరుసగా రెండు ఓటములతో ఒట్టిచేతులతో వెనుదిరిగింది. కాంస్య పతకం కోసం జరిగిన మ్యాచ్‌లో, స్కోర్లు 234-234తో సమం అయిన తర్వాత జరిగిన ఉత్కంఠభరితమైన షూట్ ఆఫ్‌లో భారత్ చైనాచేతిలో ఓడిపోయింది. షూట్‌ఆఫ్ కూడా ఇరు జట్లూ చెరో మూడు పాయింట్లతో సమంగా ముగిసినప్పటికీ, భారత్ కన్నా చైనా గురి కేంద్రానికి మరింత దగ్గరగా ఉండటంతో ఈ పోటీని కైవసం చేసుకున్నారు.

వాణిజ్యం



## విదేశీ ఇన్వెస్టర్లకంటే దేశీయ ఇన్వెస్టర్లే పెట్టుబడుల్లో టాప్!

**న్యూఢిల్లీ,మే 6:** విదేశీ పోర్టుపోలియో ఇన్వెస్టర్లకంటే దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లే స్టాక్ మార్కెట్లకు ఊతం ఇస్తున్నారు. ఎన్‌ఎస్‌ఇ 500 కంపెనీల్లో దేశీ ఇన్వెస్టర్ల వాటా 20.9శాతంగా ఉంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల వాటా 17.1శాతానికి క్షీణించింది. గ్లోబల్‌స్థాయిలో పెరిగిన అనిశ్చితితో విదేశీ ఇన్వెస్టర్లు తొలిత్రైమాసికంలో 15.8 బిలియ్ డాలర్లు విత్‌డ్రాచేసారు. ఒక్క మార్చిలోనే 14.2 బిలియన్ డాలర్లను విక్రయించారు. ఇక దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు 27.2 బిలియన్ డాలర్లు కుమ్మరించారు. ఎక్కువగా సిప్ నిధులే అగ్ర భాగంలో ఉన్నట్లు మోతీలాల్ ఓస్వాల్ నివేదికలో వివరించింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న భారత స్టాక్ మార్కెట్‌లో మొట్టమొ దటిసారిగా కీలక నిర్మాణాత్మక పరివర్తనం దిశగా వెళుతోంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు ఏళ్లతరబడి మార్కెట్లను శాసించారు. దిశానిర్దేశంచేసారు. మార్పులు,సవరణలు, విలువలను కూడా ప్రభావితంచేసారు. ఇపుడు ఆ ఎఫ్ఐఐల ప్రాభవం క్షీణిస్తోంది. మోతీ లాల్ ఓస్వాల్ తాజా డేటాను చూస్తే దేశీయ సంస్థాగత ఇవ్వెస్టర్లు మ్యూచువల్‌ఫండ్స్, బీమా కంపెనీలు, రిటైల్ నిధులు వంటివి భారత ఈక్విటీ మార్కెట్లకు కొత్త దిశానిర్దేశంచేస్తున్నాయనే చెప్పాలి. మరీ ఫిబ్రవరినుంచి చూస్తే ఎఫ్ఐఐలు ఇరాన్‌యుద్ధంతో వెనుకంజవేసారు. ఎఫ్ఐఐలు భౌగోళిక ఉద్రిక్తతలను కూడా పరిగణనలోనికి తీసుకుని పెట్టుబడులు పెడుతుంటారు. ఇదే తీరున పరిశీలిస్తే దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు వాటా 170 బేసిస్ పాయింట్లు పెరిగితే విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల యాజమాన్యం 180 బేసిస్ పాయింట్లు దిగజారింది. మొత్తం 24 రంగాల్లో దేశీయ ఇన్వెస్టర్లు పెట్టుబడులు కుమ్మరిస్తున్నారు. ప్రైవేటు బ్యాంకులు, టెక్నాలజీ, టెలికామ్, రియల్‌ఎస్టేట్, హెల్త్‌కేర్, ఇన్‌ఫ్రారంగాల్లో పెట్టుబడులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎఫ్ఐఐలు కేవలం 17 రంగాలకే ప్రాధాన్యం ఇచ్చారు. టెక్నాలజీ రంగంలో 7.3శాతం మాత్రమే ఉంది. బిఎఫ్ఎస్ఐ 32.1శాతం, ఆటోమొబైల్స్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాల్లోకూడా తగ్గింది. రక్షణాత్మకమైన లార్జ్‌క్యాప్ సంస్థలవైపు మలుతున్నారు. అయినా కూడా ఎఫ్ఐఐలు ఆమ వాటాలు మూడు కేటగిరీల్లోను తగ్గించారు. అదే డిఐఐలు తమ పెట్టుబడుల వాటా పెంచుకుంటున్నారు.




### ఇరాన్ వార్ సడలింపులతో

## లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, మే 6:** ఈక్విటీ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ప్రారంభంలోనే లాభాలతో సూచీలు ప్రారంభం కావడం విశేషం. ప్రాజెక్టు ఫ్రీని నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ప్రకటించడంతో ఒక్కసారిగా ముడిచమురుధరలు దిగివచ్చాయి. అలాగే అంతర్జాతీయ ధోరణులు కూడా సానుకూలం కావడంతో మార్కెట్లకు జోష్ లభించింది. బిఎస్ఇ సెన్సెక్స్ 940.73 పాయింట్లుపెరిగి 77,958.52 పాయింట్లవద్ద ముగిస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 298.15 పాయింట్లుపెరిగి 24,330.95 పాయింట్లవద్ద స్థిరపడింది. ఎస్‌బిఐ 3.38శాతం, హెచ్‌బిఎఫ్‌సి 3.11శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 2.24శాతం సూచీలకుబూస్ట్ ఇచ్చాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 1.67శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 1.77శాతం లాభపడ్డాయి. బిఎస్ఇలో 2862కంపెనీలు లాభాల్లో కొనసాగితే 1365 షేర్లు వెనుకంజవేసాయి. 172 షేర్లుమాత్రం స్థిరంగా కొనసాగాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్‌రూపాయి రూ.94.57వద్ద కదలాడింది. అంతకుముందు 95.18 వద్దముగిసిన సంగతి తెలిసిందే. పదేళ్ల బెంచ్‌మార్కు బాండ్ 1.71శాతం క్షీణించి కూపన్‌రేటు 6.896శాతంగా ఉంది. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ జూన్5 సెటిల్‌మెంట్లు 2.05శాతం క్షీణించి రూ.1,52,763కి చేరాయి. అలాగే అమెరికా పదేళ్ల బాండ్ల రాబడులు 1.67శాతం క్షీణించి 4.344శాతంగా కొనసాగాయి. కమోడిటీమార్కెట్లలో బ్రెంట్‌ముడిచమురు జులై సెటిల్‌మెంట్లు 9.27డాలర్లు క్షీణించి 100.60డాలర్లుగా కొనసాగింది. గ్లోబల్‌మార్కెట్లలో అమెరికా డౌజోన్స్ ఫ్యూచర్స్ 539 పాయింట్లుపెరిగింది. యూరోపియన్‌సూచీలుకూడా లాభాల్లోనే ముగిసాయి. ఆసియా సూచీలు కూడా పైపైకి కొనసాగాయి. వాల్‌స్ట్రీట్‌మార్కెట్‌ధోరణులను అంచనావేస్తూ ఆసియా మార్కెట్లు కొనసాగాయి. ఇక ఎస్అండ్‌పి 500 0.81శాతంపెరిగింది. నాస్‌డాక్ కాంపోజిట్‌కూడా 1.03శాతం పెరిగి ఆల్‌టైమ్‌గరిష్టానికి చేరింది. డౌజోన్స్ పారిశ్రామిక సగటు కూడా 356.35 పాయింట్లు పెరిగింది. ఇక దేశీయంగాచూస్తే స్పైస్‌జెట్ 4.96శాతం, కాఫోర్జ్ 9.62శాతం, అజంతా ఫార్మా 6.63శాతం, ఆయే ఫైనాన్స్ 9.34శాతం, వొడాఫోన్ ఐడియా 4.63శాతం, రేమండ్ రియల్టీ 20శాతంచొప్పున పెరిగాయి. కెపిఐ గ్రీన్ ఎనర్జీ 5.73శాతంపెరిగితే ఎల్అండ్‌టి 1.18శాతం క్షీణించింది. నికరలాభాలు క్షీణించడమేఇందుకు కీలకం. హీరోమోటోకార్ప్ 1.11శాతం, ఎస్ఆర్ఎఫ్ 7.59శాతంర్యాలీతీస్తే యునైటెడ్‌బ్రూవరీస్ 2.31శాతం క్షీణించింది.




## క్షీణించిన పేటీఎం లాభాలు!

**ముంబయి, మే 6:** డిజిటల్‌చెల్లింపుల సంస్థ పేటీఎమ్ మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్ నికరలాభం నాలుగో త్రైమాసికంలో 18.2శాతం క్షీణించింది. కంపెనీ నికరంగా రూ.184 కోట్ల నికరలాభం మాత్రమే ఆర్జించగలిగింది. అంతకుముందుత్రైమాసికంలో రూ.225 కోట్లు ఆర్జిస్తే ఈసారి గణనీయంగా తగ్గింది. రాబడులు మాత్రం 3.2శాతంపెరిగి 2264కోట్లుగా ఉన్నాయి. అదే మూడో త్రైమాసికంలో రూ.2194 కోట్లు మాత్రమే రాబట్టుకోగలిగింది. పన్నులచెల్లింపులు, వడ్డీ, తరుగుదల వంటివివాటికి ముందు లాభాలు 5.4శాతం దిగజారి రూ.132 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు త్రైమాసికంలో రూ.156 కోట్లనుంచి గణనీయంగా క్షీణించింది. ఇక మార్జిన్‌కూడా 7.1శాతంనుంచి త్రైమాసికం వారీగా 5.8శాతానికి దిగిపోయింది.

## రూ.166.3 కోట్లకు తగ్గిన మీషో నష్టాలు!

**ముంబయి, మే 6:** ప్రైవేటు డిజిటల్‌మార్కెటింగ్ సంస్థ మీషో నాలుగోత్రైమాసికంలో 166.3 కోట్లనష్టం చవిచూసింది. అయితే గత ఏడాది ఇదేకాలంలో ఎదురయిన రూ.1391 కోట్లతోపోలిస్తే గణనీయంగా తగ్గించుకోలిగింది. రాబడులు మాత్రం 47శాతంపెరిగి రూ.3531 కోట్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది నాలుగోత్రైమాసికంలో రూ.2400 కోట్లుమాత్రమే ఆర్జించగలిగింది. ఎబిడిటా చూస్తే రూ.255 కోట్లుగా ఉంది. ఈకామర్స్ కంపెనీ నికర వాణిజ్య విలువలు రూ.11,371 కోట్లుగా ఉంది.సాలీనా 43శాతం పెరిగినట్లు చెపుతోంది. 717 మిలియన్‌ల ఆర్డర్లు వచ్చాయని, కొత్త కస్టమర్లు కూడా భారీ




స్థాయిలోపెరుగుతున్నట్లు పెరిగింది. సాలీనా కస్టమర్లు 33శాతంపెరిగి 264 మిలియన్లకు చేరినట్లు తేలింది. ఆర్డర్లు కూడా 45శాతంపెరిగి 2.67 బిలియన్‌లకు చేరాయి. ఇక నికర వాణిజ్య విలువలు వార్షికపద్ధతిలోచూస్తే రూ.41,560 కోట్లుగా ఉంది. ఏటికేడాది 39శాతంపెరిగినట్లు తేలింది. ప్రతి కస్టమరు సాలీనా 10.1 లావాదేవీలునిర్వహిస్తున్నట్లు మీషో వెల్లడించింది. చైనా, ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికా మార్కెట్లనుంచి కూడా 80శాతం మార్కెట్ వాటాపెరిగిందని, స్మార్ట్‌ఫోన్ యూజర్లు ఆన్‌లైన్‌లోనే షాపింగ్‌చేస్తున్నట్లు సిఇఒ వ్యవస్థాపకులు విదిత్ ఆత్రే తెలిపారు. భారత్ వాటా 30శాతంగా ఉందని, ఎక్కువ ఆన్‌లైన్ షాపింగ్ ఇష్టపడకపోవడమే కారణమని అన్నారు. మీషో స్టాక్స్ 3.6శాతం దిగువన రూ.196.28 చొప్పున ట్రేడ్ అయ్యాయి.

### ఎన్‌ఎస్ఇలో ఇద్దరు ఇడిల నియామకానికి

## సెబీ గ్రీన్‌సిగ్నల్!

**ముంబయి, మే 6:** నేషనల్ స్టాక్‌ఎక్స్ఛేంజి ఎన్‌ఎస్ఇలో ఇద్దరు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల నియామకాలను సాక్ నియంత్రణ సంస్థ సెబీ ఆమోదించింది. వర్టికల్ వన్ కార్యకలాపాలకోసం వైరల్‌మోడీ నియామకాన్ని ఆమోదిస్తే వర్టికల్ 2 కేటగిరీలో సంజయ్‌షోరే నియామకాన్ని సెబీ ఆమోదించింది. ఇన్వెస్టర్ల ఫిర్యాదులు, రిస్క్ మేనేజ్‌మెంట్, ప్రభుత్వ నిబంధనల అమలు, నివేదికల పర్యవేక్షణ వంటివివీరు చూస్తారు. ఈ నియామకాలు జూన్‌లోపు చేయాల్సి ఉండటంతోస ఎబీ వీరి నియామకాలకు ఆమోదం తెలిపింది. వీరిలో వైరల్‌మోడీ ఎన్‌ఎస్ఇలో రెండు



దశాబ్దాలపాటు సేవలందిస్తూనే ఉన్నారు. చీఫ్ టెక్నాలజీ అధికారిగా పనిచేసారు. షోరే కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో డైరెక్టర్ జనరల్‌గా కొనసాగారు. వీరి పదవీకాలం ఐదేళ్లపాటు ఉంటుంది. వీరు నేరుగా ఎన్‌ఎస్ఇ ఎండికి రిపోర్టుచేస్తారు. వీరిని తొలగించాలని భావిస్తే ఎండికి వర్తించే నిబంధనలన్నీ వర్తిస్తాయని సెబీ వెల్లడించింది. వీరినియామకం వల్ల మార్కెట్‌మౌలికవసరుల సంస్థలను మరింత పటిష్టంచేస్తుంది. అలాగే ఎన్‌ఎస్ఇ బోర్డులో పిఆర్‌రమేష్‌ను పబ్లిక్ ఇంటరెస్ట్ డైరెక్టర్‌గా నియామకంచేసింది. రమేష్ డెల్లాయిట్ ఇండియాకు మాజీ ఛైర్మన్‌గా ఉన్నారు. ఆయన నియామకం మూడేళ్లపాటు కొనసాగుతుంది. గడచిన రెండునెలల్లో ఎన్‌ఎస్ఇ తన బోర్డును మరింత పటిష్టంచేసుకుంది. రాజీవ్ వాసుదేవను పబ్లిక్ ఇంట్రెస్ట్‌డైరెక్టర్‌గాను, దినేశ్‌పంత్ ఎస్ఐసి నామినీ డైరెక్టర్‌గాను నియమించింది. అంతకుముందు బిఎస్ఇ కూడా రెండు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల పదవులకోసంఎంపికచేసిన జాబితానుసెబీ ఆమోదం కోసం సిఫారసుచేసింది.



## 12.99 మి. ట.లకు ఉక్కు ఉత్పత్తి!

**ముంబయి, మే 6:** భారత్‌లోని ఉక్కుతయారీ రంగం గతనెలలో వృద్ధినమోదుచేసింది. ఉక్కు వినియోగం కూడా వార్షికపద్ధతిలో 8.1శాతం పెరిగి 12.99 మిలియన్ టన్నులకు చేరింది. దేశీయంగా ధరలు కొంతమేర రికవరీ అయ్యాయి. ఉక్కు మంత్రిత్వశాఖ జారీచేసిన వివరాలప్రకారం నిర్మాణరంగం, మౌలికవనరులు, తయారీ రంగం కార్యకలాపాలుపెరగడంతో ఉక్కు డిమాండ్ పెరిగింది. వీటికితోడు ముడి ఇనుము ఉత్పత్తి 14.09మిలియన్ టన్నులకు పెరిగింది. పూర్తి శుద్ధిచేసిన ఉక్కు ఉత్పత్తి కూడా 13.05మిలియన్ టన్నులుగా ఉంది. గత ఏడాదితోపోలిస్తే 3.4శాతం పెరిగింది. ఇక హాట్‌మెటల్ ఉత్పత్తి 5.4శాతంగా ఉంది. పిగ్ ఐరన్ ఉత్పత్తి మాత్రం 6శాతం క్షీణించి 69 లక్షల టన్నులకు మాత్రమే ఉంది. ఇక వాణిజ్యపరంగాచూస్తే భారత్ ఏప్రిల్‌లో ఉక్కు దిగుమతులపైనే ఆధారపడింది 30.8శాతంపెరిగి 0.68 మిలియన్‌టన్నులకు చేరింది. ఎగుమతులు 24.9శాతంపెరిగి 0.47మిలియన్‌టన్నులయితే దిగుమతులు వాటిని అధిగమించాయి. ఇక ఉక్కుధరలు కూడా కొంతమేర పెరిగాయి. పొడవాటి ఉక్కు ఉత్పత్తులు టిఎంటి రిబార్ ధరలు 2.6శాతంపెరిగాయి. వార్షికపద్ధతిలోచూస్తే 3శాతం పెరిగినట్లు తేలింది. ఇక హాట్‌రోల్ కాయిల్ ఉత్పత్తులధరలు కూడా 6.3శాతం, జిపిషీట్ ఉత్పత్తులధరలు 7.3శాతం పెరిగాయి. ముడి ఉక్కు ధోరణులు మాత్రం మిశ్రమంగా ఉన్నాయి. దేశీయంగా ముడి ఇనుము ధరలు 10-11శాతంపెరిగాయి. అంతర్జాతీయ కోకింగ్‌కోల్ ధరలు కూడా పెరిగాయి. ఉత్పత్తి వ్యయాలు ఒత్తిడి పెడుతున్నా ధరలు కొంతమేర ఊరటనిచ్చినట్లు తెలుస్తోంది. భారత్ ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం సాలీనా 220 మిలియన్‌టన్నులక చేరింది. 2030 నాటికి 300 మిలియన్ టన్నులకు చేరుతుందని అంచనావేస్తున్నారు. టాటా స్టీల్, సెయిల్, జెఎస్‌డబ్ల్యుస్టీల్, జెఎస్‌పిఎల్; ఎఎంఎన్ఎస్ విస్తరణ బాటలో ఉండటం, టాటాస్టీల్ రూ.3200 కోట్ల తుక్కు ఆధారిత ఉక్కు ప్లాంట్‌ను ఏర్పాటుచేస్తుండటం ఉత్పత్తి పెరగడానికి దోహదంచేస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.